25-1Pg1exHMNWJQE.qxd:25-1Pg1exHMNWJQE.qxd 01/01/01 10:35 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha


Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-1-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 357 పేజీలు: 12 వెల: 6.50

అమెరికాలో 500 మందిపైగా అక్రమ వలసదారుల అరెస్టు

అక్కడ..సంతల్లో అద్దెకు మహిళలు

9లో




రిపబ్లిక్‌డే వేడుకల కోసం పోలీసులు జరిపిన రిహార్సల్‌ను సిమ్లాలో అద్దంలో బంధించిన దృశ్యం. దేశంలోని అన్ని ప్రాంతాలలో శుక్రవారం ఇటువంటి రిహార్సల్స్ ముమ్మరంగా జరిగాయి. రేపటి గణతంత్ర దినోత్సవాలకు అన్ని రాష్ట్రాలలో రంగం సిద్ధమైంది.

## ఆరు పోర్టులకు అనుసంధానంగా
# 8 పారిశ్రామిక నగరాలు

### క్లస్టర్ల అభివృద్ధికి వీలుగా ప్రణాళికలు
### విశాఖ, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నంలో విస్తృత సౌకర్యాలు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోర్టులకు అనుసంధానంగా 8 పారిశ్రామిక నగరాలను నిర్మించే దిశలో ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.ఇందుకు సంబంధించి 'ఎక్స్'వేదికగా సీఎం చంద్రబాబు ఈ సమాచారాన్ని వెల్లడించారు.ఈ అంశంలో కార్యచరణ చేపట్టినట్లు వివరించారు.పారిశ్రామిక నగరాలను అభివృద్ధి చేయడం ద్వారా ఆర్థికంగా మంచి ఆదాయ వనరులు లభిస్తాయని భావిస్తున్నట్లు వివరించారు. విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం, మూలపేట పోర్టుల పరిధిలో క్లస్టర్లను అభివృద్ధి చేయాలని మారిటైం బోర్డు నిర్ణయించింది. ఆ పరిధిలో నగరాలను అభివృద్ధి జరుగుతుందన్నారు. పోర్టు కేంద్రంగా చేసుకుని 100 కిలోమీటర్ల పరిధిని ప్రాక్సిమల్ ఏరియాగా నిర్ణయించింది. పోర్టు నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో నగరాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. అందులో క్లస్టర్ల అభివృద్ధికి వీలుగా ప్రణాళికలు, మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నారు. ప్రాక్సిమల్ ఏరియాగా గుర్తించిన ప్రాంతాల్లో సర్వే నిర్వహించి ఎక్కడెక్కడ ఏ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలనే దాన్ని కన్సల్టెన్సీలు ప్రతిపాదిస్తాయి. ఆ పరిధిలో భూముల లభ్యత, ఇతర అంశాలపై నివేదికలు సమర్పిస్తాయి. విశాఖపోర్టు ప్రాక్సిమల్ ఏరియాలో క్లస్టర్ అభివృద్ధి ప్రణాళికను ఏపీఐఐసీ తయారు చేయనుంది. మిగిలినచోట్ల మారిటైం బోర్డు ద్వారా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**పి4 విధానంలో అభివృద్ధి :** ఓడరేవుల వెంట పారిశ్రామిక నగరాలను అభివృద్ధిచేయటం ద్వారా పట్టణీకరణ జరు >>2



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు జ్ఞాపికను అందచేస్తున్న సీఎం చంద్రబాబు

2లో

## పెండింగ్ నిధులివ్వండి..



## రహదార్లపై మంచు తెరలు

**విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లో జాతీయ రహదారులపై పలు ప్రాంతాలను పొగమంచు కమ్మేసింది. వేకువ జాము నుంచే మంచు కురవడంతో రహదారులపై మబ్బులు వాలినట్లు ఉండి,ముందు ఏ ముందో తెలియని పరిస్థితి,దీంతో మంచు తొలిగేంత వరకు పలు వాహనాలను చోదకులు రోడ్ల పక్క కాఫీ రెస్టారెంట్లు,డాబా హోటళ్ళ వద్ద నిలిపేస్తున్నారు.రోడ్డు పెట్రోలింగ్ పోలీసులు ఆ దిశలో వాహన చోదకులకు మార్గదర్శరం చేస్తున్నారు.విజయవాడ అం తర్జాతీయ విమానాశ్రయాన్ని పొగమంచు కమ్మేసింది. దీంతో రాకపోకలు ఆలస్యమవుతున్నాయి. రన్‌వే విజిబులిటీ లేక ఇండిగో విమానం గాల్లో చక్కర్లు కొట్టింది. దట్టమైన పొగమంచు కారణంగా శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుండి రెండు విమానాలు సుమారు రెండున్నర గంటలు ఆలస్యంగా విశాఖపట్నం ఎయిర్ >>2



శుక్రవారం నాగ్‌పూర్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు దృశ్యం

## ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు
### 8 మంది మృతి, మరో ఏడుగురికి గాయాలు

**ముంబయి, జనవరి 24:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఉన్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో శుక్రవారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు మృతిచెందగా మరో ఏడుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. మహారాష్ట్రలోని భండారా జిల్లాలో ఈ ఫ్యాక్టరీ ఉంది. సంఘటన తర్వాత కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ ఈ ప్రమాదం సమా చారం వెల్ల డించారు. పేలుడు శబ్దం సుమారు ఐదు కిలో మీటర్లవరకూ వినిపించిందని >>2



అదనపు న్యాయమూర్తులు జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ డా.యడవల్లి లక్ష్మణరావుతో శుక్రవారం ప్రమాణం చేయిస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్


## అదనపు న్యాయమూర్తులు పదవీ స్వీకారం
### ప్రమాణం చేయించిన హైకోర్టు సిజె జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో కొత్తగా నియమితులైన ఇద్దరు అదనపు న్యాయమూర్తులు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ డా.యడవల్లి లక్ష్మణరావుతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. అదనపు న్యాయమూర్తులుగా వీరిరువు శుక్రవారం బాధ్యతలు చేపట్టడంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. వీరిరువురిని పదోన్నతిపై హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని కోరుతూ కొద్దిరోజుల క్రితం సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం కేంద్రానికి సిపార్సు చేసిన విషయం తెలిసిందే. ఈ సిఫార్సు మేరకు వీరిరువురిని అదనపు న్యాయమూర్తులుగా నియమించేందుకు రాష్ట్రపతి >>2

# దావోస్ పర్యటన సక్సెస్
### భారి పెట్టుబడులకు ముందుకు వచ్చిన జాతీయ, అంతర్జాతీయ సంస్థలు
### బయోఫ్యూయల్‌లో రిలయన్స్ రూ.65వేల కోట్ల పెట్టుబడులు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి భారీగా పెట్టుబడులను ఆహ్వానించేందుకు తమ నాలుగు రోజులు తాము దావోస్‌లో సాగించిన పర్యటన విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ పర్యటనకు అత్యంత సంతృప్తినిచ్చిందని శుక్రవారం వేకువ జామున ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు అందుబాటులో ఉన్న మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సంస్థ నిర్వహించిన సదస్సులో సీఎం చంద్రబాబు,మానవ వనరుల మంత్రి నారా లోకేష్,కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన నాయుడు,రాష్ట్ర మంత్రి టీజీ భరత్, అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం కోసం నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా సాగిన సుస్థిరమైన వృద్ధిరేటు, ఆధునిక సాంకేతికత, పనిచేసే యువత భారత్‌కు బలమని సీఎం వ్యాఖ్యానించారు.వివిధ అంతర్జాతీయ.జాతీయ సంస్థలు రాష్ట్రంలో భారీగా పెట్టుబడుల పెట్టేందుకు ముందుకు వచ్చారన్నారు.ఈ సదస్సులో 2047 నాటికి అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుందన్నారు. పునరుత్పాదక విద్యుత్‌లో ఏపీ కీలకంగా మారుతుందన్నారు. దావోస్ నుంచి రాష్ట్రానికి తిరిగివచ్చేంత వరకూ సీఎం వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో భేటీ అవుతూనే ఉన్నారు. నాలుగోసారి సీఎం అయిన తరువాత చేపట్టిన తొలి విదేశీ పర్యటన అనుహ్యంగా సంతృప్తినిచ్చిందని, రానున్న రోజుల్లో ఈ చర్చలు మంచి ఫలితాలను ఇస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ నాలుగు రోజులు ఒకవైపు ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సీఈవోలుఅధిపతులతో, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొని ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను కార్పొరేట్ దిగ్గజాల్లో బలంగా నాటారు.

**ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో:** ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా ఏపీ బ్రాండ్ ఇమేజ్ ను పెంచటంలో సఫలమైనట్లు తెలినారు. రాష్ట్రంలోని వనరులతో పాటు నైపుణ్యం కలిగిన మానవవనరులు, పౌరసేవల్లో టెక్నాలజీ వినియోగం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తదితర అంశాలను సీఎం బృందం కార్పొరేట్ దిగ్గజాలముందుంచింది. ప్రపంచం దేశాల నుంచి దావోస్‌కు వచ్చిన పెట్టుబడిదారులను ఆకట్టుకోవడంలో చంద్రబాబు సంపూర్ణంగా సఫలమయ్యారు. వివిధ రంగాలకు చెందిన దాదాపు 15 ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. వాణిజ్యాభివృద్ధికి, పారిశ్రామికవేత్తల కోసం రాష్ట్రం కొత్తగా తీసుకువచ్చిన పాలసీలు, స్వర్ణాంధ్ర-2047 ప్రణాళికలు పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయసహకారాల గురించి వివరించారు. రాష్ట్రానికి వచ్చి అనుకూలతలను ప్రత్యక్షంగా పరిశీలించాలని వారిని ఆహ్వానించారు. దీంతో పలు ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఆసక్తి కనబరిచాయి. స్వయంగా రాష్ట్రంలో పర్యటించి పెట్టుబడుల అంశాలన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆయా సంస్థలు సంసిద్ధతను వ్యక్తం చేశాయి. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు తొలిరోజు పర్యటనలో జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత రాయబారి మృధుల్ కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై సీఎం చర్చించారు. దావోస్‌కు వెళ్లేముందే స్విట్జర్లాండ్ కంపెనీల సీఈవోలతో సీఎం వరుస భేటీలు నిర్వహించారు. స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్స్ట్ ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ సీఈవోలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల >>2



శుక్రవారం డ్రెస్ రిహార్సల్స్‌లో ప్రభుత్వ కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా, డిజిపి ద్వారకా తిరుమలరావు, డిఐజి బి. రాజకుమారి, ప్రోటోకాల్ డెరెక్టర్ మోహన్

## రిపబ్లిక్‌డే కు భారీ ఏర్పాట్లు
### విజయవాడ మున్సిపల్ స్టేడియంలో పతాకావిష్కరణ చేయనున్న గవర్నర్ నజీర్

**విజయవాడ, జనవరి 24 ప్రభాతవార్త:** ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి సర్వం సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం స్టేడియంలో నిర్వహించిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్‌ను ప్రభుత్వ కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా, డిజిపి ద్వారకా తిరు మలరావు, డిఐజి బి.రాజకుమారి, ప్రోటోకాల్ డెరెక్టర్ మోహన్, వివిధ శాఖలకు చెందిన రాష్ట్ర స్థాయి అధికారులు పోలీస్ ఉన్నతాధికారులు, నగర పోలీస్ కమిషనర్ బి.రాజశేఖర్ బాబు, జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సర్వం సిద్ధం చేసిన్నట్లు ఆయన తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఉదయం 8.51 నిమిషాలకు రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు, చేరుకుంటారని, ఉ.8.55 నిమిషాలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. >>2



## 2027 జులై 23 నుంచి గోదావరి పుష్కరాలు

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి24 ప్రభాతవార్త:** 2027 జులై 23 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాల నిర్వహణకు నిర్ణయించారు. ప్రతీ 12 ఏళ్లకు ఒకసారి జరిగే పుష్కరాల కోసం ప్రభుత్వం ఏర్పాట్లు మొదలు పెట్టింది. ఈసారి గోదావరి పుష్కరాల నిర్వహణలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ సారి పుష్కరాల కోసం 8కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా. 2015 లో ఇదే గోదావరి పుష్క రాల ప్రారంభం వేళ చోటు చేసుకున్న ఘటనలు దృష్టిలో ఉంచుకొని అందరూ ఒకే ఘాట్‌లో స్నానాలు చేసే అవసరం లేకుండా గోదావరి నదిలో ఎక్కడైనా స్నానాలు చేయొచ్చని ప్రచారం చేయనున్నారు. గోదావరి జిల్లాల్లో పుష్కర ఘాట్ల అభివృద్ధికి అధికార యంత్రాంగం రూ.904 కోట్లతో ప్రతిపాదలు సిద్ధం చేసింది. కేంద్రం ముందస్తుగానే గోదావరి పుష్కరాల కోసం ఇప్పటికే రూ. 100 కోట్ల నిధులు కేటాయించింది. తాజాగా రైల్వే శాఖ పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యాల కల్పన కోసం రాజమండ్రి రైల్వే స్టేషన్ కు రూ 271.43 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దేశంలో ప్రధాన ప్రాంతాల నుంచి రాజమండ్రికి ప్రత్యేకరైళ్లు నడుపుతామని, ముందస్తుగానే వాటి వివరాలు వెల్లడిస్తామంటున్న అధికార యంత్రాంగం తెలిపింది. అఖండ గోదావరి పుష్కరాలు2027 ముసాయిదా యాక్షన్ ప్లాన్ కూడా సిద్ధమైంది .ప్రస్తుతం ఉన్న 17 ఘాట్లకు రోజుకు >>2

## రాజకీయాల నుంచి తప్పుకొంటున్నా..
### ఎపి ఎంపి విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం
### రాజ్యసభకు నేడు రాజీనామా



**విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విజయసాయి రెడ్డి శుక్రవారం కీలక ప్రకటన చేశారు. ఆయన రాజకీ యాలనుంచి పూర్తిగా తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. అంతేకాకుండా తన రాజ్యసభ సభ్యత్వానికి ఈ నెల 25వ తేదీ న రాజీనామా చేస్తున్నట్టు కూడా ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విధులు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కుగా నిలిచిన విజయ సాయిరెడ్డి అకస్మాత్తుగా రాజకీయాల నుంచి తప్పుకోవడం ఆ పార్టీ నేతలకు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. తాను ఏ రాజకీయపార్టీలోను చేరడంలేదు. వేరే పదవులో, ప్రయోజనాలో లేక డబ్బులో ఆశించి రాజీనామా చేరడంలేదని వివ రించారు. ఇది తనవ్యక్తిగత నిర్ణయ మనిచెప్పారు. ఈ నిర్ణయం వెనుక >>2




## హెచ్‌ఆర్‌సి లీజు రెండేళ్లు పొడిగింపు

**విజయవాడ,జనవరి24ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయ లీజును మరో రెండేళ్లు పొడిగించారు. కర్నూలులోని బళ్లారి చౌరస్తా దగ్గర్లోని డిమార్టు పక్కన ఉన్న కమిషన్ కార్యాలయాన్ని అదే భవనంలో కొనసాగించాలని నిర్ణయించారు. ఈ మేరకు శుక్రవారం సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేసుకునే వరకూ అద్దెను కొనసాగించాలని, కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని అందులో పేర్కొన్నారు.ప్రస్తుతం ఉన్నభవనం 19,291 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. దీనికి అడుగుకు రూ.29.50పైసలు >>2

# 'ఆయుష్'లో అవకతవకలెన్నో!
### మందులు కొనుగోలు, నిధుల వినియోగం, బదలీలపై పలు ఆరోపణలు

**విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆయుష్‌శాఖలో అవకతవకలు ఎక్కువయ్యాయనే అభియోగాలు ఎక్కువ అవుతున్నాయి.గత ప్రభుత్వం జారీ చేసిన జీవోలు ఆసరాగా కొందరు అధికారులు అడ్డగోలు బదిలీలు చేస్తున్నారనే అభియోగాలు వెల్లువెతున్నాయి.మందులు కొనుగోళ్ళు.ఉద్యోగ నియమకాల్లో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయి. ఆయుష్ శాఖలో ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న పదోన్నతులు, అనుకూలమైన ప్రదేశాలకు బదిలీలకు సంబంధించి గత ప్రభుత్వం 16మార్చి2024 న తీసుకువచ్చిన జి.ఓ 53 పూర్తిగా ఆయుష్ ఇబ్బందికరంగానే మారిందనే విమర్శలు తలెత్తాయి.ఈ జి.ఓ కారణంగా ఎస్సీ,ఎస్టీ మైనారిటీలకు తీరని నష్టం వాటిల్లుతుందని ఆ కేటగిరి ఉద్యోగులు ఆరోపణలు చేసారు. ఆయుష్ శాఖలోని ఎస్సీ,ఎస్టీలకు చెందాల్సిన ఉన్నత పోస్టులను ఇతర పోస్టులకు మారుస్తూ గత ఆయుష్ కమిషనర్ 2024 ఏడాది ఫిబ్రవరిలో ఓ ప్రతిపాదన చేయగా ప్రభుత్వం కనీసం పరిశీలించలేదని వారు అభియోగించారు.ఇది ఎటువంటి పరిస్థితులకు దారి తీస్తుందనే ఆలోచన చేయకుండా అప్పటి ప్రభుత్వం జి.ఒ.ఎం.ఎస్ నెం.53 ను విడుదల చేశారని ఆయుష్ ఉద్యోగుల ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల సమయంలోగుట్టుచప్పుడు లేకుండా తీసుకువచ్చిన ఈ జి.ఓ వల్ల అప్పటిదాకా కొనసాగుతున్న విధానానికి భిన్నంగా హేతుబద్ధత లేని పరిస్థితులు ఏర్పడ్డాయి,

ఆయుష్‌లో కేడర్ స్ట్రెంత్ విషయానికి వస్తే ఆరు పోస్టుల విభజనలో 4 ప్రాంతీయ ఉపసంచాలకుల పోస్టుల్లో రెండు పోస్టులు ఆయుర్వేదం, ఒక పోస్టు యునాని, మరొకటి హోమియోకు కేటాయించారు. ఉదాహరణకు కర్నూలు జిల్లా బనగానిపల్లె ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి చీఫ్‌మెడికల్ ఆఫీసర్ పోస్టు జిల్లా అదనపు డైరెక్టర్ ( ఆయుర్వేదం)గా అప్‌గ్రేడ్ చేయబడింది. ఇన్‌స్పెక్టర్ పోస్ట్ 2005 మార్చి 14నజారీ చేసిన జి.ఓ 67 ప్రకారం బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్‌కు చెందినది,1956లో ఆయుష్ శాఖ ఏర్పడిన తరువాత ఇన్‌స్పెక్టర్ బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ పోస్టులను ఆయుర్వేద వైద్యులతో భర్తీ చేస్తున్నారు. రాష్ట్రంలో ఒక్క యునానీ మెడికల్ స్టోర్ కూడా లేదు.ఆయుర్వేదం విషయానికి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఫార్మసీలు, డిస్పెన్సరీలు,ఆసుపత్రులు వుండటంతో ఇన్‌స్పెక్టర్ పోస్టును ఆయుర్వేద వైద్యులతో భర్తీ చేశారు. రాష్ట్రవిభజన తరువాత జరిగిన ఉద్యోగ విభజనలో >>2

## రాష్ట్రం ఆరోగ్యం విచారకరం..
### నీతి ఆయోగ్ నివేదిక

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా వెనుకబడిందని, ఆరోగ్యం అత్యంత దయనీయంగా ఉందని నీతి ఆయోగ్ పేర్కొంది.ఈ మేరకు 2022-23 ఆర్థిక ఆరోగ్య డేటాను నీతిఆయోగ్ విడుదల చేసింది. 2022-23ఆర్థిక ఏడాదిలో 17వ స్థానంలో నిలిచినట్లు డేటాలో నీతి ఆయోగ్ పేర్కొంది. ఆ ఏడాది ఆర్థిక ఆరోగ్యంలో ఒడిశా అద్భుతంగా ఉందని, తర్వాత స్థానంలో ఛత్తీస్‌గఢ్ ఉండగా, 8వ స్థానంలో తెలంగాణ నిలిచిందని చెప్పింది. ఆంధ్రప్రదేశ్ కంటే పంజాబ్ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల ఆర్థిక, ఆరోగ్య స్థితి బావుందని నివేదికలో నీతి ఆయోగ్ పొందుపరి >>2

25-1pg2exHMNWJQEP.qxd:25-1pg2exHMNWJQEP.qxd 01/01/01 10:32 AM Page 1





శుక్రవారం ఢిల్లీ విమానాశ్రయంలో ఇండోనేసియా ఆరోగ్య మంత్రి బుడిజీ సాదికిన్‌తో సీఎం చంద్రబాబు

# పెండింగ్ నిధులివ్వండి..

## కేంద్ర ఆర్థికమంత్రి సీతారామన్‌ను కోరిన సీఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం భేటీ అయ్యారు. ఫిబ్రవరి 1న పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్ రానున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రితో భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. రాష్ట్రానికి సంబంధించిన పలు ఆర్థిక అంశాలపై కేంద్ర ఆర్థికమంత్రితో చంద్రబాబు చర్చించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సంబంధించి రూ. 11,500 కోట్ల ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో దానికి సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖ సహకరించడంపై ఆమెకు ధన్యవాదాలు తెలిపారు.. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి గతంలో సవరించిన అంచనాలకు సంబంధించి ఇంకా కొంత పెండింగ్‌లో ఉన్నాయని, కొన్ని అంచనాలను అయితే కేంద్రం ఆమో దించిందని వివరించారు. కేంద్ర జలశక్తి ఆమోదించిన తర్వాత కేంద్రం ఆమోదించాల్సి ఉందని తెలిపారు.సుమారు రూ. 45 వేల కోట్ల వరకు సవరించిన అంచనాలను కేంద్రం అంగీకరించాల్సి ఉందని ఈ విషయంలో సహకరించాలని నిర్మల సీతారామన్‌ను సీఎం చంద్రబాబు కోరారు. విడతల వారీగా కొన్ని నిధులను కేంద్రం విడుదల చేసిందని వివరించారు. డయాఫ్రంవాల్, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి నిధులు విడుదల చేసింది.ఇప్పుడే పూర్తి స్థాయిలో పోలవరం నిర్మాణం ప్రారం భమైన నేపథ్యంలో ఎక్కడెక్కడ నిధులు పెండింగ్‌లో ఉన్నది వాటికి సంబంధించిన అంశాలను చంద్రబాబు కేంద్రమంత్రితో ప్రస్తావించారు. ఏపీ రాజధాని అమరావతికి సంబంధించి గత బడ్జెట్‌లో రూ. 15 వేల కోట్లు కేంద్రం కేటాయించింది. ఆ నిధులు ఇంకా విడుదల కావాల్సి ఉంది. దానికి సంబంధించిన కొంత ప్రక్రియ జరిగింది. ఈ దిశలో రాష్ట్రానికి ఆర్థిక సహకారం అందించాలని నిర్మల సీతారామన్‌ను చంద్ర బాబు కోరినట్లు సమాచారం. స్టీల్‌ప్లాంట్‌కి ఆర్థిక ప్యాకేజీ ప్రకటించినందుకు నిర్మల సీతారామన్‌కు సీఎం చంద్ర బాబు ధన్యవాదాలు తెలిపారు. 2025-26 సాధా రణ బడ్జెట్ కేటా యింపుల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని విన్నవించినట్లు తెలుస్తోంది. నిర్మలాసీతా రామన్‌తో భేటీ అనంతరం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లారు. ఆయన్ను మర్యాదపూ ర్వకంగా కలిశారు.

అంతకుముందు ఢిల్లీ విమా నాశ్రయంలో ఇండోనేషియా వైద్య శాఖ మంత్రి బుడి సాదికిన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కలిశారు. దావోస్ పర్యటన ముగించుకుని అర్ధ రాత్రి దాటాక సీఎం ఢిల్లీ చేరుకున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో బుడిజీ సాదికిన్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. వారి ఇరువురు నడమ పలు అంశాలపై చర్చలు జరిగాయి.

# 8 పారిశ్రామిక నగరాలు

>> గుతుందని అధికారులు చెబుతున్నారు. పోర్టు కార్యకలాపాలు పెరిగే కొద్దీ భవిష్యత్ అవసరాలకు తగ్గట్లు ప్రాజెక్టులను విస్తరణ చేయడుకు వీలుగా ప్రణాళికలు ఉంటాయి. ఆ పరిధిలోని భూముల లభ్యత, ఇతర అంశాలపై కన్సల్టెన్సీ సంస్థలు నివేదికలు సమర్పిస్తాయి. వీటికి మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా క్లస్టర్లను నివాస ప్రాంతాలు, గోదాములు, ఆఫీస్ స్పేస్, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు అనుగుణంగా జోన్లుగా విభజించనున్నారు. వాటిని పీ4 (పీపుల్ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన మాస్టర్‌ప్లాన్ తయారు చేయించాలని ఏపీ మారిటైం బోర్డు నిర్ణయం చేయడం జరిగిందన్నారు. మొత్తం ఆరు పోర్టుల పరిధిలో 8 పారిశ్రామిక నగరాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించేందుకు కన్సల్టెన్సీల ఎంపిక కోసం టెండర్లు పిలవనుంది. పారిశ్రామిక నగరాల్లో గోదాములు, లాజిస్టిక్ సదుపాయాలను అభివృద్ధి చేయడం ద్వారా పెట్టుబ డులను ఆకర్షించే అవకాశం ఉందని చెబుతున్నారు.

# గోదావరి పుష్కరాలు

>> 75,11,616మంది వస్తారని అంచనా వేస్తు న్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఇరిగేషన్, టూరిజం, దేవాదాయ శాఖల అధికారులు సంయుక్తంగా పుష్కర ఏర్పాట్ల పైన సమీక్ష చేసారు. యాత్రికుల బస ఏర్పాట్లతోపాటు మరో నాలుగు కొత్త ఘాట్లు అవసరమని భావిస్తున్నారు. రాజమండ్రి పరిధిలో గోదావరి ఘాట్ల అభివృద్ధికి రూ.904 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించారు. కార్పొరేషన్ పరిధిలో రోడ్ల అభివృద్ధికి రూ. 456.5 కోట్లు, ఆర్అండ్‌బీ రోడ్లు, బ్రిడ్జిల అభి వృద్ధికి రూ.678.76 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. మొత్తంగా పుష్కర ఘాట్ల కోసం కావాల్సిన నిధుల పైన అధికార యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. నిధుల సమీకరణతో పాటుగా గోదావరి తీరప్రాంతంలో సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో గోదావరి పుష్కరాల పైన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి కార్యా చరణ ఖరారు చేయనున్నారు.

# దావోస్ పర్యటన సక్సెస్

>> అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. ఇన్నోవేషన్ హబ్‌లు ఇంక్యుబేటర్ల ఏర్పాటు, స్విస్ వెట్ తరహాలో రాష్ట్రంలో ప్లంబింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుకు, శిక్షణ కార్యక్రమాలకు స్విస్‌మెన్త్ కంపెనీ ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు. ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఎనర్జీ, టూలింగ్ రంగాల్లో అవకాశాలు ఉన్నాయని ఓర్లికాన్ అనే సంస్థకు తెలిపారు. జ్యూరిచ్ లోనే తరలివచ్చిన యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులతోనూ ముఖ్యమంత్రి ముచ్చటించారు. ఏపీ తెలంగాణా ముఖ్యమంత్రులు మర్యాదపూర్వకంగా కలుసుకుని రాష్ట్రాలకు వస్తున్న పెట్టుబడులపై చర్చించుకున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టండి

గ్లోబల్ కార్పొరేట్ కంపెనీలకు సీఎం చంద్రబాబు ఆహ్వానం

ఇక దావోస్ లో రెండోరోజు భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించిన గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఇటీవలే 21 బిలియన్ డాలర్ల విలువైన గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ఇటీవల ప్రధాని విశాఖపట్నంలో శంకుస్థాపన చేశారని ముఖ్యమంత్రి చెప్పారు. అదనంగా, బయో ఫ్యూయల్ రంగంలో రిలయన్స్ రూ.65,000ల కోట్ల పెట్టుబడులు ఏపీలో పెడుతున్నట్లు తెలిపారు. ప్రజలే విద్యుత్ ఉత్పత్తిదారులుగా చేసేలా రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ఏర్పాటును, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి నెట్ జీరో లక్ష్యంగా ఎలక్ట్రిక్ వెహికల్స్ ను ప్రోత్స హిస్తున్నామని పేర్కొన్నారు. డ్రోన్ సాంకేతికతను వ్యవసాయరంగ అభివృద్ధికి వినియోగిస్తున్నట్లు చంద్రబాబు వివరించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047పై సీఎం వివరించారు. భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలో ఏర్పాటు చేయబోయే గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఉపయోగ పడుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి కృషి చేస్తున్నట్టు వివరించారు. డెన్మార్క్ కు చెందిన మార్స్క్ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనపర్చింది. ఏపీలో విస్తారంగా ఉన్న పోర్టులను వినియోగించుకోవచ్చని సీఎం ఆ సంస్థ సీఈఓ విన్సెంట్ క్లర్క్ కు వివరించారు. అటు సిస్కోని కూడా డేటా సెంటర్లు, నెట్వర్క్ విడి భాగాల తయారీకి ముఖ్యమంత్రి ఆహ్వానించారు. దక్షిణ కొరియాలో అతిపెద్ద కెమికల్ కంపెనీ ఎల్జీ కెమ్‌తోనూ సీఎం చర్చలుజరిపారు. అనుబంధ సంస్థ ఎల్జీ కెమ్ ఎనర్జీ ఏపీలో నెలకొల్పాలని కోరారు. ఆంధ్రప్రదేశ్, దక్షిణ కొరియా మధ్య పెట్టుబడుల కోసం ఎల్జీ కెమ్ సీఈవోను అంబాసిడర్‌గా ఉండాలని అభ్యర్థించారు. పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సీఈవో జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. గ్రీన్ హైడ్రోజన్ తోపాటు హరిత ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా మార్చేం దుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈజ్ ఆఫ్ డూ యింగ్ బదులు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది తమ విధానమని వెల్లడించారు.



శుక్రవారం గన్నవరం విమానాశ్రయంలో చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

## గన్నవరం విమానాశ్రయంలో చంద్రబాబుకు ఘనస్వాగతం

**గన్నవరం, జనవరి 24, ప్రభాతవార్త:** దావోస్ పర్య టనను విజయవంతంగా ముగించుకుని రాష్ట్రానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గన్నవరం విమానాశ్రయంలో పలు వురు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. నాలుగురోజులపాటు దావోస్‌లో జరిగిన అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సులో పాల్గొన్న చంద్రబాబు పలు బహు ళజాతి సంస్థల ప్రతినిధులతో భేటి అయ్యి రాష్ట్రంలో పెట్టుబడులకు గల అనుకూల వాతా వరణాన్ని వారికి వివరించి రాష్ట్రానికి భారీ స్థాయి లో పెట్టుబడులు వచ్చేలా ఒప్పందాలు చేసుకుని శుక్రవారం ప్రత్యేక విమానంలో గన్నవరం చేరుకున్న చంద్రబాబుకు రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ తదితరులు పుష్పగుచ్చాలు అందించి ఘనస్వాగతం పలి కారు. అనంతరం ఆయన ప్రత్యేక హెలికాప్టర్‌లో ఉండవల్లి నివా సానికి తరలి వెళ్ళారు.

గన్నవరం నుండి చాపర్ లో ఉండవల్లి నివాసానికి చేరు కున్న చంద్ర బాబుకు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, ఎమ్మె ల్యేలు శ్రీరాం తాతయ్య, నక్కా ఆనందబాబు, గద్దె రామ్మో హన్, ఎంపి కేశినేని చిన్ని తదితరులు సిఎం కు స్వాగతం పలికారు.

### రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు

# పోలీసు కస్టడీకి తులసిబాబు

**విజయవాడ, జనవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రఘురామకృష్ణ రాజును సీఐడీ కస్టడీలో వేధించిన కేసులో ఆరో నిందితుడిగా ఉన్న తులసిబాబుకు కోర్టు 3 రోజుల పాటు కస్టడీకి అనుమతించింది. ఈ నెల 27 నుంచి 29 వరకు తులసిబాబుకు కస్టడీ విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం అతను గుంటూరుజిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు.

## వారం - వర్జ్యం

తేది : 25-01-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి రా.8.33
అనూరాధ ఉ.7.07
వర్జ్యం : మ.1.01-2.42
దు.ఉ.6.49-8.22
శుభసమయం: ఉ.8.15-9.00
మ.3.30-4.30
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** శుభకార్యాలలో పాల్గొంటారు. తక్కువ పెట్టుబడితో నూతన వ్యాపారాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం:** మీకు అండగా నిలబడతారు అని ఆశించిన ఓ వర్గంవారు సకాలంలో అందుబాటులో వుండరు.

**మిథునం:** మీలో మొండితనం, పట్టుదల అధికమవుతున్నట్లుగా భావిస్తారు. సోదరులనుండి శుభవార్తలు.

**కర్కాటకం:** కార్యాలయంలో ఉ న్నతాధికారుల మెప్పు లభిస్తుంది. కోర్టు కేసులలో అనుకూలమైన తీర్పు

**సింహం:** నూతనమైన బ్యాంక్ అకౌంట్లను ప్రారంభిస్తారు. ఓర్పు, సహనాల విలువ తెలిసి వస్తుంది.

**కన్య :** గృహ నిర్మాణము, భూమి, కొనుగోలు మొదలైన విషయాలు నెమ్మదిగా సానుకూల పడతాయి.

**తుల :** విదేశీయాన, కంప్యూటర్, విద్య మరియు తత్సంబంధమైన వాటికి వ్యూహాలు అనుకూలంగా ఉంటాయి.

**వృశ్చికం:** సహోదర, సహోదరీ వర్గీయులు కొన్ని కారణముల వలన దూరముగా ఉంటారు.

**ధనుస్సు:** సున్నిత వ్యవహారాలలో ఓర్పును చూపడం వలన లాభపడుతారు. ఉద్యోగాలలో బదిలీ.

**మకరం:** గృహ సంబంధమైన విషయాలు అనుకూలంగా, ప్రోత్సాహకరంగా ఉంటాయి.

**కుంభం:** ఇరుగు పొరుగు వారితో భేదాభిప్రాయాలు చెప్పుకోదగినవి కాకపోయినా కొంత అసౌకర్యాన్ని కలుగ జేస్తాయి.

**మీనం :** సాంకేతిక వైద్య రంగములలో వినూత్నమైన మీ ఆలోచనలు ప్రభుత్వ ఆమోదమును పొందుతాయి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పదవీ స్వీకారం

>> ద్రౌపదీముర్ము ఈ నెల 22 వ తేదీ బుధ వారం ఆమోద ముద్రవేయడం జరిగింది. హైకోర్టు మొదటి కోర్టుహాల్లో జరిగిన ఈ కార్యక్ర మంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, హైకోర్టు న్యా య వాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి.పొన్నారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండా లక్ష్మీనారాయణ, అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ (ఎఫ్ఎసి) శ్రీనివాస శివరాం, పలువులు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్‌డే కు భారీ ఏర్పాట్లు

>> విజయానంద్ ఉ. 8.56 నిమిషాలకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన నాయమూర్తి గౌరవ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్, ఉ.8.57 నిమిషాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్ర బాబు నాయుడు, ఉ. 8.58 నిమిషాలకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రాంగణానికి చేరుకుం టారని తెలిపారు. ఉదయం 9 గంటలకు గౌరవనీయ రాష్ట్ర గవర్నర్ జాతీయ జెండాను ఆవిష్కరింస్తారని తెలిపారు. అనంరతం పోలీస్ పెరేడ్‌ను పరిశీలించి తిరిగి వేదిక చేరుకుని పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి గణతంత్ర దినోత్సవ సందేశం ఇస్తారన్నారు. గణతంత్ర వేడుకలలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై రూపొందించిన అలంకృత శకటాలను పరిశీలించి ఉత్తమంగా ఎన్నికైన శకటాలకు, మార్చ్ పాస్ట్‌లో ఉత్తమ ప్రదర్శన కనపరిచిన కవాతు బృందాలకు జ్ఞాపికలను అందజేయ నున్నారని తెలిపారు. వేడుకలలో ఇండి యన్ ఆర్మీ కంటింజెంటు, కాకినాడ ఏపిఎస్‌పి 3వ బెటాలియన్, సెంట్రల్ రిజర్వు పోలీస్, తమిళ నాడు రాష్ట్ర పోలీస్ దళం, విశాఖపట్నం ఏపి ఎస్‌పి 16వ బెటాలియన్, ఏపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ బాలురు బాలికలు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ బాలురు బాలికలు, యూత్ రెడ్‌క్రాస్ బాలికలు బాలుర బృందాలు కవాతులో పాల్గొని కనువిందు చేయనున్నా రన్నారు. పోలీస్‌లు బ్రాస్‌బ్యాండ్, పైపు బ్యాండ్ ప్రదర్శనలో పాల్గొంటారని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, న్యాయమూర్తులు, వివిధ శాఖలకు చెందిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, స్వాతంత్ర సమర యోధులు, వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొననున్నారు.

# తప్పుకొంటున్నా..

>> ఎలాంటి ఒత్తిళ్లు లేవని విజయసాయిరెడ్డి స్పష్టంచేశారు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా తనను నమ్మి ఆదరించిన వైయస్ కుటుంబానికి రుణపడి ఉంటానన్నారు. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్‌కి, నన్ను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్లిన భారతమ్మకి సదా కృతజ్ఞుడినని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ, రాష్ట్రప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశా. కేంద్రానికి రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశానని చెప్పారు. దాదాపు తొమ్మిది సంవత్సరాలు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగురాష్ట్రాల్లో గుర్తింపునిచ్చిన ప్రధాని మోడీకి, హోం మంత్రి అమిత్ షాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.టిడిపితో రాజకీయంగా విభేదించినప్పటికీ చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగతంగా విభేదాలు లేవు. పవన్ కళ్యాణ్ తో చిరకాల స్నేహం ఉంది అని ఆయన చెప్పారు.

# అలకనంద ఆస్పత్రి సీజ్ ,యజమాని అరెస్టు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని అలకనంద హాస్పిటల్‌లో జరిగిన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ వ్యవహారంపై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం తన నివాసంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. డాక్టర్ల కమిటీ ఇచ్చిన ప్రిలిమినరీ రిపోర్ట్‌ను మంత్రి పరిశీలించారు. అలకనంద హాస్పిటల్‌లో ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలకు ఎటు వంటి అనుమతి లేదని, నిబంధనలకు విరుద్ధంగా సర్జరీలు జరిగాయని అధికారులు మంత్రికి వివరిం చారు. తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు ఈ అక్రమ వ్యవహారంతో సంబంధం ఉన్నట్టు అధికారుల విచారణలో వెల్లడయింది. అమాయకులు, అత్యంత నిరుపేదల ఆర్థిక దుస్థితిని ఆసరాగా తీసుకుని, వారిని మభ్యపెట్టి కిడ్నీల డొనేషన్‌కు ఒప్పిస్తున్నారన్నారు.

# రహదార్లపై మంచు తెరలు

>> పోర్టుకు వచ్చాయి. విజయవాడ నుండి మూడు గంటలు,చెన్నై ఉండి గంటన్నర ఆల స్యంగా విమానాలు చేరుకున్నట్లు విశాఖ విమా నాశ్రయం డైరెక్టర్ రాజారెడ్డి తెలిపారు. ఆయా విమానాలు తొమ్మిదిన్నర తర్వాత విమా నాశ్రయం చేరుకొని తిరిగి గమ్యస్థానాలకు బయల్దేరినట్లు చెప్పారు. హైదరాబాద్, విజయ వాడ, విశాఖపట్నం,తిరుపతి తదితర ప్రాం తాల్లో దట్టంగా మంచు కురుస్తోంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ పరిధిలోని ఎల్బీనగర్, వనస్థలి పురం, హయత్‌నగర్‌తో పాటు నగర శివారు లోని పెద్ద అంబర్‌పేట్,అబ్దుల్లాపూర్‌మెట్ పరిసరాల్లోపొగమంచు ప్రభావం ఎక్కువగా ఉంది. అతి సమీపంలోని వాహనాలు కూడ కనిపించని స్థితి నెలకొని ఉంది. విజయవాడ -హైదరాబాద్ హైవేపై హెడ్‌లైట్‌ల వెలుగులో వాహనాలు నెమ్మదిగా వెళ్తున్నాయి. కూడళ్ళలో జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులకు పోలీసులు సూచిస్తున్నారు.

# రాష్ట్రం ఆరోగ్యం విచారకరం..

>> చింది.నాణ్యతతో కూడిన ఖర్చులు, రెవెన్యూ సమీకరణ, ఆర్థిక హేతుబద్ధత, అప్పుల జాబి తా, అప్పులు తిరిగి చెల్లించగలిగే సామర్థ్యంవంటి అంశాలపై నీతి ఆయోగ్ కమిటీ అధ్యయనం చేసింది. నీతి ఆయోగ్ నివేదికను 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియా విడుదల చేశారు.

# భారీ పేలుడు

>> ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. భండారా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ ప్రమాదం జరిగిందని ఎనిమిది మంది చనిపోగా ఏడుగురికి గాయాలని ఇది ప్రాథమిక సమాచారం మాత్రమే అని మంత్రి ట్వీట్‌చేసారు. మృతులకు సంతాపసూచకంగా ఒక నిమిషం మౌనం పాటించాలని గడ్కరీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఫ్యాక్టరీలోని ఎల్టీపీ సెక్షన్‌లో ఉదయం 10.30 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని జిల్లా కలెక్టర్ సంజయ్ కోల్టే అన్నారు. అగ్నిమాపక సిబ్బంది, వైద్యసిబ్బంది ప్రమాదస్థలిలో ఉన్నారని మంటలు అదుపుచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈపేలుడుతో పైకప్పు కూలిపోయి దజనుకుపైగా కార్మికులు అందులో చిక్కుకుపోయారు. వీరిలో ముగ్గురిని వెలికి తీసారు. ఒకరు చనిపోయారు. ఇందుకోసం ఇక ఎక్స్‌కవేటర్‌ను వినియోగించి శిథిలాలను తొలగిస్తున్నారని సీనియర్ అధికారులు తెలిపారు. భారీ శబ్దంతో ఈ విస్ఫోటనం జరిగిందని,పేలుడుధ్వని ఐదు కిలోమీటర్లదూరం వరకూ వినిపించడంతోపాటు దట్టమైన పొగ ఆ ప్రాంతం మొత్తం కమ్మేసిందని అధికారులు చెపుతున్నారు.

ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ ఉన్న తాధికారులు ఇప్పటికే పేలుడు స్థలం వద్ద ఉన్నారని, నాగ్‌పూర్‌నుంచి సహాయక బృందాలు ఆప్రాంతానికి చేరుకున్నాయన్నారు. వైద్యబృందాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు సిఎం వెల్లడించారు.

# ‘ఆయుష్’లో అవకతవకలెన్నో!

>> ఇన్‌స్పెక్టర్‌బోర్డ్ ఆఫ్‌ఇండియన్ మెడిసిన్ పోస్టులను ఆయుర్వేద వైద్య విధానం కోసం రాష్ట్రానికి కేటా యించారు. ఇన్‌స్పెక్టర్ బోర్డ్‌ఆఫ్ ఇం డియన్ మెడిసిన్ తోపాటు తత్స మానమైనసూపరింటెండెంట్ /సి.ఎం.ఓ/ ఆర్.ఎం.ఓ పోస్టులు కేంద్రంసూచించిన మార్గనిర్దేశనంలో పేర్కొన బడ్డాయి.ఈ కేడర్ స్ట్రెంత్ 4గా మారుతుంది. ఇదిలా వుండగా రీజన్ డిప్యూటీ డైరెక్టర్ పోస్టులు నాలుగు ఆంధ్రప్రదేశ్‌కు 2 పోస్టులు తెలం గాణకు కేటాయించారు.ఆ నాలుగు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పోస్టులను ఆయుర్వేదం,యునానీ,హోమియో విభా గాలకు 2:1:1 నిష్పత్తిగా పంపిణీ చేశారు.దీంతో రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించేది. గత ప్రభుత్వం తీసుకువచ్చిన 53 జి.ఓ ప్రకారం పరిపాలనా విభాగం పూర్తిగా గందరగోళంగా మారింది. యునానిలో ఆసు పత్రీలేదు, ఫార్మసీలేదు అయినా 2023లో జరిగిన సాధారణ బదిలీలలో ఇన్‌స్పెక్టర్ బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ పోస్టు యునాని విభాగంతో భర్తీ చేశారు. దీంతో కేడర్ స్ట్రెంత్ నాలుగుకు పడిపోయింది, కేడర్‌స్రెంత్ 6 కంటే తక్కువ వుంటే పదోన్నతులలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించదు,దీని పర్యవసానంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఎస్సీ,ఎస్టీల కేడర్ తగ్గి వారు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు దూరం అయ్యారు. ఇది ఒక రకంగా రాజ్యాంగం ఎస్సీ.ఎస్టీలకు కేటా యించిన రిజర్వేషన్ల ప్రక్రియకు విఘాతం కలి గించడమే అవుతుంది.ఇన్ని సున్నితమైన అంశాలను పక్కనబెట్టి మొండిగా ఈ జి.ఓను అప్పటి ప్రభుత్వంలో అమలుచేసిన కీలక అధికారులే ఇప్పటికీ వైద్య ఆరోగ్య శాఖలో కీలకంగా వ్యవహ రిస్తున్నారు.జి.ఓ నెం53 మీద అనేక మంది అనేక రకాలుగా తమ అభ్యంతరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా అవి ప్రభుత్వ పెద్దలదాకా వెళ్ళ కుండా చేయడంలోనూ ఆ కీలక అధికారులు తమ చాకచక్యాన్ని ప్రదర్శిస్తున్నారని తెలుస్తోంది. కేవలం కొందరు వ్యక్తుల ప్రయోజనాలను కాపాడటానికి మాత్రమే ఈ జి.ఓ తీసుకువచ్చి కొన్ని పోస్టులను తొలగిం చారు. ఈ జి.ఓను కూడా ఎన్నికల నియమావళి అమలులో వున్నపుడు నోట్‌ఫైల్ ద్వారా కేబినెట్ ఆమోదం తీసుకుని అమలుచేయడం వెనుక ఎందరు పెద్దల హస్తం వుందోనని అనుమానాలు ఆయుష్ ఉద్యోగులు వ్యక్తం చేస్తున్నారు. జి,ఓ వెనుక ఎ.పి సెక్రటేరియల్ ఎంప్లాయిస్ అధ్యక్షుడుగా అప్పట్లో పనిచేసిన వెంకటరామిరెడ్డి కీలక పాత్ర పోషించారని కొందరు ఆయుష్ ఉద్యోగులు అభియోగిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నియమితులైన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇప్పటికీ ఆ శాఖ మీద పూర్తి పట్టు సాధించలేదు.ఆయన మాట కీలక అధికారులు పెద్దగా పట్టిం చుకుంటున్న దాఖలాలు లేవు.శాఖలో పెత్తనం అప్పుడూ ఇప్పుడూ ఒకరిద్దరు కీలక అధికారులదే. వీరు తమ శాఖలో ఎన్ని లొసుగులు వున్నా వాటిని తమ పలుకుబడితో కప్పేస్తుం టారని ఆ శాఖలో ఎవరిని అడిగినా చెబుతారు.సాక్షాత్తూ ముఖ్యమంత్రిని కూడా తప్పుదోవ పట్టించే శక్తి సామర్థ్యాలున్న కీలక అధికారుల విషయంలో ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవకపోతే ఉద్యోగుల్లో తీవ్ర నిరసనలు ఎదురవ్వక తప్పదు.

**మందుల కొనుగోలులో దారుణాలు**

ఇక గత ప్రభుత్వ హయాంలో ఆయుష్ విభాగంలో మం దుల కొనుగోలు అంశలో కూడా అనేక అక్రమాలు జరిగాయి. ఆయుష్ మందుల కొనుగోలు కోసం జగన్ ప్రభుత్వం గోవాకు చెందిన ఓ కంపెనీ నుంచి 20 కోట్లతో కొనుగోలు చేశారు.ఈ కంపెనీకి మన ప్రభుత్వం ఆర్డర్స్ ఇచ్చే నాటికే పలు రాష్ట్రాలు ఆ కంపెనీని బ్లాక్‌లిస్టులో పెట్టాయి.ఇక్కడ ఇంకో ముఖ్య మైన అంశం పరిశీలిస్తే ఆ కంపెనీ మందులు సరఫరా చేయక మునుపే మొత్తం నగదును చెల్లించేశారు.దీని వెనుక అప్పటి సి.ఎం.ఓలో ఓ కీలక అధికారితో పాటు,వైద్య ఆరోగ్యశాఖ, ఆయుష్ విభాగంలోని కీలక అధికారుల పాత్ర వుందని తెలిసింది.గత ప్రభుత్వ హయాంలో ఆయుష్ విభాగంలో కీలక అధికారిగా వున్న ఓ అధికారి కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా మూడునెలల పాటు కొనసాగారు.మందుల కొనుగోలు విషయంలో వచ్చిన ఆరోపణలపై కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశింగా 14 డిస్పెన్సరీలలో తనిఖీలు చేయగా అసలు చాలా చోట్ల మందులే కని పించలేదు. విశాఖ పట్టణం,ఏలూరు,ఒంగోలు,కడప ప్రాంతీయ విభాగాల పరిధిలో విచారణ మొదలు కాగానే కొందరు ఉన్నతాధికారుల ఒత్తిడితో ఆ విచారణ అర్ధంతరంగా ముగిసింది. అప్పటికే విచారణ బృందం శాంపుల్‌గా చేసిన తనిఖీలలో దాదాపు 2 కోట్ల రూపాయల విలువచేసేమందులు కనిపించలేదు. ఇక పూర్తి స్థాయిలో విచారణచేసి వుంటే మరింత అవినీతి బయటపడేది.

ఇక మరో అంశం విషయానికి వస్తే కేంద్ర ప్రభుత్వం ఆయుర్వేదం,యునాని వైద్యవిధానాలను గ్రామీణుల చెంతకు ఆశా వర్కర్ల ద్వారా తీసుకువచ్చేందుకు దాదాపు రూ.5 కోట్ల కేంద్రం నిధులు మంజూరు చేసింది.ఈ నిధులు వినియో గంపైన అభియోగాలున్నాయి.ఆయుష్ శాఖ ప్రక్షాళన చేయాలని ఆ శాఖ ఉద్యోగులు కోరుతున్నారు.

## రెండేళ్లు పొడిగింపు

>>చెల్లిస్తున్నారు. అంటే నెలకు రూ.5,69,084 అద్దె కట్టాల్సి వస్తుంది. రెండేళ్లపాటు ఇదే పద్ధతి అమల్లో ఉంటుందని, పెంపుదల ఉండదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## యువతి దారుణ హత్య: పెట్రోలు పోసి తగుల బెట్టిన దుండగులు

**మేడ్చల్, జనవరి 24. ప్రభాతవార్త:** ఓ యువతి దారుణ హత్యకు గురైన సంఘ టన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామ శివారులోని ఔటర్ రింగు రోడ్డు బ్రిడ్జి కింద ఓ యువతి (26)ని దుండగులు బండరాళ్లతో దారుణంగా కొట్టి చంపి ఆమె ఆనవాలు తెలియకుండా చేయాలని మృతదే హన్ని పెట్రోల్ పోసి కాల్చివేశారు.

# మౌని అమావ్యాసరోజు నో విఐపి జోన్!

## మహాకుంభ్‌లో అధికారుల ఆంక్షలు

**మహాకుంభ్‌నగర్(యుపి), జనవరి 24:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కుంభ్‌మేళాలో భక్తులు రోజురోజుకూ పెరుగుతున్నారు. దేశవిదేశాలనుంచి భక్తులు వెల్లువలా తరలివస్తున్నారు. గంగా, యమున, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమంలో పెద్ద ఎత్తున పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. కాగా ఈనెల 29న మౌని అమావాస్య కావడంతో అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లుచేస్తున్నారు. ఇందులోభాగంగామౌని అమావాస్య రోజున ఆ ప్రదేశంలో విఐపి జోన్ ఉండదని ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు ఉండవని ప్రభుత్వం వెల్లడించింది. ప్రయాగరాజ్‌లోకి వాహనాలను అనుమతించేదిలేదని స్పష్టంచేసింది. ప్రజలభద్రత దృష్ట్యా ఈచర్యలు అనివార్యంగా తీసుకోవాల్సి వస్తుందని తెలిపింది. ఆ ఒక్కరోజే సుమారు 8నుంచి పదికోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే అవకాశం ఉంది. 12 కిలోమీటర్ల పొడవైన ఘాట్‌ను ఏర్పాటుచేసామని అధికారులు తెలిపారు. ట్రాఫిక్, జనం రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక సిబ్బందిని మోహరించామన్నారు. 144 ఏళ్ల తర్వాత గ్రహాల అరుదైన కలయిక ఏర్పడనున్న సందర్భానికి ప్రత్యేకత ఉండటంతో భారీ రద్దీ నెలకొనబోతోందని అధికారులు పేర్కొంటున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అఖిలభారతీయ అఖాడాపరిషద్, అఖాడాలకు ప్రత్యేక సూచనచేసింది. ఆరోజు అమృత్‌స్నాన్‌కు తరలిరానున్న 13 లక్షల అఖాడాలు తమకు కేటాయించిన సమయంలోనే త్రివేణి సంగమంలో స్నానమాచరించేప్రక్రియను ముగించాలని కోరింది. దీనివల్ల ఇతర భక్తులకు అసౌకర్యం ఉండదని వివరించింది. జనవరి 29 మౌని అమావాస్య, ఫిబ్రవరి 3 వసంతపంచమి, ఫిబ్రవరి 12 మాఘపూర్ణిమ, ఫిబ్రవరి 26 మహాశివరాత్రి పర్వదినాల్లో భక్తులు అమృత స్నానాలు ఆచరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# మినీబ్రహ్మోత్సవానికి భారీ ఏర్పాట్లు



## భక్తులకు స్నేహపూర్వక సేవలు - ఒకేరోజు ఏడువాహనాలు ఊరేగింపు మూడంచెల భద్రత - అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు

**తిరుమల.జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** మరో పదిరోజుల్లో కలియుగ వైకుంఠం తిరుమల కొండపై ప్రారంభం కానున్న మినీబ్రహ్మోత్సవ మ్(సూర్య జయంతి - రథసప్తమి) వేడుకలకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్దమవుతోంది. ఒకరోజు బ్రహ్మోత్సవమ్‌లో ఆలయ మాఢవీధుల్లో ఏడువాహనాల వీక్షణకు లక్షలాదిమంది తరలివచ్చే భక్తులకు అన్ని విభాగాలు, శాఖలు సమన్వయంతో స్నేహపూర్వక సేవలందించేలా ప్రణాళికలు రూపొందించారు. ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం తిరుమలలో రథసప్తమివేడుకల ఏర్పాట్లు, మాఢవీధుల్లో గ్యాలరీలు, భక్తులను అనుమతించడం, నిష్క్రమణ ద్వారాలు అంశాలపై శుక్రవారం మధ్యాహ్నం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, జిల్లా సంయుక్తకలెక్టర్ శుభంబన్సల్, తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, అదనపు ఎస్పీ వెంకట్రావు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, విఎస్‌ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్రతో కలసి తనిఖీలు చేశారు. పరిశీలించిన విషయాలపై అన్నమయ్యభవనంలో సమీక్షించారు. గత పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల ఉచిత టోకెన్లజారీ సమయంలో తిరుపతిలో చోటు చేసుకున్న అపశ్రుతులు, విషాద ఘటనలను దృష్టిలో ఉంచుకుని రథసప్తమికి పటిష్టంగా ఏర్పాట్లు చేయడంతో బాటు భక్తుల నియంత్రణపై సమన్వయంతో సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఒకరోజు మినీబ్రహ్మోత్సవంగా ఏడుకొండల స్వామి ఏడువాహనాలపై మాఢవీధుల్లో ఊరేగనున్న నేపధ్యంలో, దేవుని చెంత విధులు నిర్వహించే భాగ్యం కలగడం అదృష్టం, అవకాశమని, ఆ సేవలను భగవంతుని సేవతో సమానంగా భక్తులకు అవసరమైన సేవలు మర్యాదపూర్వకంగా ,మంచిమాటతో అందించేలా అధికారులకు నిర్దేశం చేశారు. మాఢవీధుల్లో వాహనసేవల వీక్షణకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు రద్దుచేశామన్నారు. భక్తులకు గ్యాలరీల్లోకి చేరుకునేలా, నిష్క్రమణ, నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, టీ,కాఫీ పంపిణీ, మరుగుదోడ్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గ్యాలరీలను మరింత విశాలంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మాఘమాసం సప్తమితిధి ఘడియ ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం ఒకేరోజు శ్రీవేంకటేశ్వరస్వామి ఏడువాహనాలపై ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు. ఆ రోజు ఉదయం5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి సప్తవాహనాలపై ప్రత్యక్షమిస్తారు. రథసప్తమిన తొలివాహనంగా ఉదయం 5.30గంటలకు సూర్యప్రభవాహనంతో మొదలై చివరగా రాత్రి 7గంటలకు చంద్రప్రభవాహనసేవతో వాహనసేవలు ముగుస్తాయి. రథసప్తమి వేడుకలకు భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో రంగవల్లులు,గ్యాలరీలు ఏర్పాట్లు వంటి పనులు జోరుగా సాగుతున్నాయి. సూర్యజయంతి (రథసప్తమిన)రోజున తిరుమలలో ఏడువాహనసేవలు గంటల సమయం వ్యవధిలో జరుగుతాయి.ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవ నిర్వహిస్తారు.

# కడప రవాణా శాఖలో కీచక అధికారిపై మంత్రి వేటు!

**కడప జనవరి 24 ప్రభాతవార్త :** రవాణా శాఖలో మహిళా ఉద్యోగుల పట్ల లైంగిక వేధింపులు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడుతున్న ఉన్నతాధికారి తీరుపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. సదరు అధికారి దుష్ప్రవర్తనపై మీడియాలో వార్తలు రావడం దురదృష్టకరమని తెలుపుతూ ఈ సంఘటనను మంత్రి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై సదరు ఉన్నత అధికారిని తక్షణమే విధుల నుండి తొలగించి కేంద్ర కార్యాలయానికీ సరెండర్ చేశామన్నారు. బాధిత మహిళలకు అండగా నిలిచి భరోసా కల్పిస్తామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా ఎదురైతే వెంటనే నిర్భయంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలన్నారు. లైంగిక వేధింపులకు గురైన మహిళా ఉద్యోగితో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. కుటుంబ సభ్యలతో మాట్లాడి అండగా ఉంటామని మంత్రి ధైర్యం చెప్పారు. ఇప్పటికే నిందితుడిని పై చర్య ఆదేశాలు ఇచ్చామని, శిక్ష పడేలా చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దుష్ప్రవర్తనకు పాల్పడిన అధికారిపై చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని భరోసా కల్పించారు.

# తిరుమల సమాచారం

## ఆధ్యాత్మికకేంద్రంలో సేవాభావంతో విధులు

### - మాటల్లోకాదు.. చేతల్లో పనితీరు చూపిస్తాం
### - తిరుపతి జిల్లా నూతన ఎస్పీ హర్షవర్ధనరాజు



**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికకేంద్రం లో సేవాభావంతో పోలీసులు విధులునిర్వహించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా అధికారులు, సిబ్బంది కూడా పనిచేయాలని తిరుపతి జిల్లా నూతన ఎస్పీ వి.హర్షవర్ధనరాజు సూచించారు. తిరుపతి,తిరుమలకు వచ్చే యాత్రికులు, భక్తుల భద్రత, వారికి అవసరమైన సేవలందించేందుకు పోలీసుశాఖాపరంగా ఎప్పుడూ సిద్ధంగాఉంటామన్నారు. పోలీసులు భక్తిభావంతో భగవంతునికి సేవచేసినట్లు యాత్రికులకు సమాచారం అందించడం, అవసరమైన సహాయం చేయాలన్నారు. అప్పుడే తిరుపతి జిల్లాలో పోలీసుశాఖకు మంచి పేరుతీసుకురాగలమన్నారు. తిరుపతి జిల్లాలో మళ్ళీ పనిచేసే అవకాశం కలగడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించి, శక్తివంచనలేకుండా నా ప్రయత్నం నేను నెరవేరుస్తానన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీగా నియమితులైన వి.హర్షవర్ధన్‌రాజు శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఆలయ సాంప్రదాయాలను గౌరవిస్తూ వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ నుండి తొలుత ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద తిరుమల అడిషనల్ ఎస్పీ ఐ.రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్, 1టౌన్ సిఐ విజయకుమార్ స్వాగతం పలికారు. ఆలయంలోపల ఆనందనిలయుడ్ని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలనియంత్రణకు తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయన సాయంత్రం తిరుపతికి చేరుకుని నూతన ఎస్పీగా జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

# మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తాం

## - మంత్రి పి.నారాయణ



**విజయవాడ జనవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి:** జనవరి నెలాఖరులోపు టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి రాజధాని నిర్మాణాన్ని ఫిబ్రవరి రెండోవారంలో పనులు ప్రారంభిస్తామని ఏపీ పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. న్యాయపరమైన ఇబ్బందులతో పనుల ప్రారంభం ఆలస్యమైందని చెప్పారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన మంత్రి నేలపాడు సమీపంలోని అడ్మినిస్ట్రేటివ్ టవర్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో నారాయణ మాట్లాడారు. ఇప్పటి వరకు మొత్తం 40 పనులకు టెండర్లు పిలిచామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం అరాచక పాలనతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ప్రపంచంలో టాప్-5లో ఒకటిగా చేయాలనే లక్ష్యంతో ఐకానిక్ భవనాల డిజైన్లను నార్మన్ ఫోస్టర్ చేత చేయించాం. అధికారులు , ఉద్యోగులు, జడ్జీల కోసం 2019కు ముందే మొత్తం 4053 అపార్ట్‌మెంట్ల పనులు ప్రారంభించాం. మాపై కక్షతో గత ప్రభుత్వం నిర్మాణాలను ఆపేసింది. అసెంబ్లీని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్‌గా మార్చాలని డిజైన్లు రూపొందించాం. రాష్ట్ర స్థాయి అధికారులు, ఉద్యోగులు, జడ్జీల కోసం 2019కు ముందేమొత్తం 4053 అపార్ట్‌మెంట్ల పనులు ప్రారంభించాం. మాపై కక్షతో గతప్రభుత్వం నిర్మాణాలను ఆపేసింది.

# విజయవాడ ఎంపి కేశినేనికి మామిడి రైతుల కృతజ్ఞతలు

**విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త :** మామిడి రైతులకు అండగా నిలిచిన విజయవాడ యంపి కేశినేని శివనాథ్‌కు మామిడిరైతులు కృతజ్ఞతలు తెలిపారు. మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం రెడ్డిగుంట గ్రామానికి చెందిన మామిడిరైతులకు 50శాతం రాయితీపై మామిడికాయలకు మచ్చలు, పురుగులు రాకుండా కట్టె ఫ్రూట్ కవర్స్ అందించేందుకు కృషిచేసిన చిన్నికి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఉదయం విజయవాడలోని గురునానక్ కాలనీలోని ఎన్‌టిఆర్ భవన్‌కు వచ్చిన రెడ్డిగూడెం రైతు ఉత్పత్తి దారుల సంఘం డైరెక్టర్‌లు చే బ్రోలు శ్రీనివాసరావు, చేబ్రోలు రాజు ఆధ్వర్యంలో మామిడి రైతులు తాము పండించిన మామిడికాయలను యంపికి చూపించి ధన్యవాదాలు తెలిపారు. యం.ఐ.డి.హెచ్ పథకం ద్వారా 800 హెక్టార్‌లకు ఒక్కో హెక్టార్‌కు పదివేల కవర్‌ల చొప్పున 50శాతం రాయితీపై కవర్లు అందించారు. కవర్లు కట్టిన కాయలకు మార్కెట్‌ల మంచి ధర లభిస్తుందని ఈసందర్భంగా రైతులు తెలిపారు. మంగళగిరిలోని ఎయిమ్స్ పాలకమండలి సభ్యుడైన విజయావాడ యంపి కేశినేని చిన్నిని ఎయిమ్స్ డైరెక్టర్ మధుబానందకర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. గురునానక్ కాలనీలోని యంపి కార్యాలయంలో యంపిని కలిసి ఎయిమ్స్‌లో రోగులకు అందిస్తున్న వైద్యసేవలను వివరించారు. ఎయిమ్స్ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఇరువురూ చర్చించారు. ఈకార్యక్రమంలో ఎయిమ్స్ డిప్యూటి డైరెక్టర్ కల్నల్ శశికాంత్ తుమ్మా తదితరులు పాల్గొన్నారు.



కేశినేని చిన్నితో ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మాధబానందకం


# వైఎస్సార్సీ నేత గౌతంరెడ్డికి సుప్రీంలో ఊరట

## హత్యాయత్నం కేసులో ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ నేత గౌతంరెడ్డికు సుప్రీంలో ఊరట లభించింది. అతనిపై నమోదైన హత్యాయత్నం కేసులో గౌతంరెడ్డికి సుప్రీం ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఆయనకు పలు షరతులను కూడా విధించిన సుప్రీంకోర్టు. దర్యాప్తుకు పూర్తి స్థాయిలో సహకరించాలని, దర్యాప్తు అధికారి ఎప్పుడు పిలిస్తే అప్పుడు హాజరు కావాలని న్యాయస్థానం షరతు విధించింది. ఆధారాలను ధ్వంసం చేయడం, సాక్ష్యులను బెదిరించడం చేయకూడదని స్పష్టం చేసింది. ఇతర షరతులు అన్ని దర్యాప్తు అధికారి నిర్ణయిస్తారని సుప్రీం కోర్టు ఆదేశాల్లో పేర్కొంది. జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ మహదేవన్ ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఫోర్జరీ పత్రాలతో తన భూమిని ఆక్రమించడమే కాకుండా, తనను చంపేందుకు ప్రయత్నించారంటూ గౌతంరెడ్డిపై విజయవాడకు చెందిన గందూరి ఉమా మహే శ్వరశాస్త్రి ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా సత్యనారాయణపురం పోలీసులు కేసు నమోదు చేశారు. రూ.కోట్ల విలువైన స్థలం కొల్ల గొట్టేందుకు వైసీపీ నేత కిరాయి హత్యకు ప్రణాళిక వేసినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. దీంతో గౌతం రెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కాగా.. సత్యనారాయణపురం శివాలయం వీధికి చెందిన గందూరి ఉమామహేశ్వరశాస్త్రి తల్లి పేరిట లక్ష్మీనగర్‌లో 325 చదరపు అడుగుల స్థలం కొని, 2014లో రిజిస్టర్ చేశారు. తమ స్థలాన్ని గౌతమ్‌రెడ్డి ఫోర్జరీ పత్రాలతో కబ్జా చేశారని ఉమామహేశ్వరశాస్త్రి ఆరోపించారు. ఈ స్థలంపై వీరిద్దరి మధ్య ఏడేళ్లగా వివాదం నడుస్తోంది. గౌతమ్‌రెడ్డి విజయవాడ కార్పొరేషన్ అనుమతి తెచ్చి ఈ స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్, రెండు అంతస్తులు నిర్మించారు. 2017లో శాస్త్రి ఫిర్యాదు మేరకు సత్యనారాయణపురం ఠాణాలో గౌతమ్‌రెడ్డిపై కేసు పెట్టారు. గౌతమ్‌రెడ్డి వ్యవహారంపై శాస్త్రి యూట్యూబ్‌లో వీడియోలతో తన ఆవేదన పోస్టు చేశారు.

# శ్రీహరికోట నుంచి 100వ ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో

## స్వదేశీ నావిక్ ఉపగ్రహం ప్రయోగం



**శ్రీహరికోట, జనవరి 24:** భారత అంతరిక్ష కార్యక్రమంలో మరో కీలక ఘట్టంగా, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి 100వ ప్రయోగానికి సిద్ధమైంది. జనవరి 29న ఉదయం 6.23 గంటలకు గుండ్రంగా నిర్ణయించిన జీఎస్ఎల్వీనీ15 మిషన్ ద్వారా ఎన్‌విఎస్ 02 ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. ఇది భారత స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ నావిక్ అభివృద్ధికి దోహదపడుతుంది. జీఎస్ఎల్వీనీ15 మిషన్ జీఎస్ఎల్వీ యొక్క 17వ ప్రయాణం, స్వదేశీ క్రయోజెనిక్ దశను కలిగిన 11వ ప్రయోగం. ముఖ్యంగా, ఇది పూర్తి స్వదేశీ క్రయోజెనిక్ దశతో జరిగిన ఎనిమిదవ ఆపరేషనల్ ప్రయోగం, ఇది ఇస్రో సాంకేతిక నైపుణ్యాన్ని చాటిచెబుతోంది. శ్రీహరికోటలోని రెండో ప్రయోగ వేదిక నుంచి 3.4 మీటర్ల వెడల్పు కలిగిన లోహ ఫెయిరింగ్‌తో ఈ ప్రయోగం జరుగుతుంది. ఈ మిషన్ ప్రధాన లక్ష్యం ఎన్‌విఎస్02 ఉపగ్రహాన్ని భూమి సమకాలిన బదిలీ కక్ష్యలో ప్రవేశపెట్టడం. స్వదేశీ నావిగేషన్ నావిక్ నావిక్ భారతదేశ స్వదేశీ ప్రాంతీయ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. ఇది ఖచ్చితమైన స్థాన, వేగం, సమయం సేవలను అందించడానికి రూపొందించబడింది. ఇది భారతదేశం మరియు దాని పరిసర 1,500 కిలోమీటర్ల పరిధిని కవర్ చేస్తుంది. ఇది రెండు సేవలను అందిస్తుంది: స్టాండర్డ్ పొజిషనింగ్ సర్వీస్ 20 మీటర్లలోపు ఖచ్చితత్వంతో పనిచేస్తుంది. రెస్ట్రిక్టెడ్ సర్వీస ప్రత్యేక నావిగేషన్ సామర్థ్యాలను అందిస్తుంది. ఎన్వీఎస్ 02 నావిక్ రెండో తరం ఉపగ్రహం. ఇది ఐ2కె బస్ ప్లాట్‌ఫారమ్‌ను కలిగి ఉంది. దీని లిఫ్ట్ ఆఫ్ మాసు 2,250 కిలోగ్రాములు, 3 కిలోవాట్ల శక్తి నిర్వహణ సామర్థం, ఎల్1, ఎల్5,ఎస్ బ్యాండ్లలో నావిగేషన్ పేలోడ్లు,సీ బ్యాండ్‌లో రేంజింగ్ పేలోడ్లు ఉన్నాయి. ఇది 111.75 ని స్థానంలో ఐఆర్‌ఎన్ఎస్ఎస్1ఇని భర్తీ చేస్తుంది. ఎన్వీఎస్ 02 ఉపగ్రహాన్ని బెంగళూరులోని యూ.ఆర్. శాటిలైట్ సెంటర్ (యూఆర్ఎస్‌సి)లో రూపొందించి తయారుచేశారు.

దీన్ని అంతరిక్ష పరిస్థితులలో పనితీరును నిర్ధారించడానికి థర్మోవాక్, డైనమిక్ టెస్టింగ్ సహా కఠినమైన పరీక్షలు నిర్వహించారు. ఈ ఎన్వీఎస్ ఉపగ్రహం స్వదేశీ అణు గడియారాలను కలిగి ఉండటం ద్వారా సమయం ఖచ్చితత్వాన్ని మెరుగుపరుస్తుంది. ఇది 2023 మే 29న ప్రయోగించిన ఎన్వీఎస్01 ఉపగ్రహం ఆధారంగా మరింత అభివృద్ధి చేయబడింది. ఈ జీఎస్ఎల్వీనీ15 ప్రయోగం ఇస్రో యొక్క 100వ ప్రయోగ విజయాన్ని మాత్రమే కాకుండా, స్వదేశీ అంతరిక్ష సాంకేతికతల అభివృద్ధి పట్ల భారత కట్టుబాటును కూడా ప్రతిబింబిస్తుంది.

## రాజమండ్రి రైల్వేస్టేషన్ పునర్నిర్మాణానికి రూ.271.43కోట్లు మంజూరు

**గుంతకల్లు రైల్వే,జనవరి 24,ప్రభాతవార్త** రాష్ట్రంలోని చారిత్రాత్మక పట్టణమైన రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేసేందుకు పునర్నిర్మాణానికి రైల్వే బోర్డు రూ.271.43కోట్ల రూపాయలను మంజూరు చేసింది. దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలోని ప్రముఖ రైల్వే స్టేషన్ అయిన రాజమండ్రి రైల్వేస్టేషన్‌ను రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి ఒక మైలురాయి నిర్ణయంలో,రాజమండ్రి రైల్వేస్టేషన్ యొక్క సమగ్ర పునరాభివృద్ధికి రైల్వే మంత్రిత్వ శాఖ చర్యలు చేపట్టింది. స్టేషన్‌ను అత్యాధునిక సౌకర్యాలుగా మార్చడానికి, ప్రయాణికుల సౌకర్యాన్ని పెంచడానికి,తూర్పు గోదావరి జిల్లాలో భవిష్యత్తు అభివృద్ధికి అనుగుణంగా ఏర్పాటు చేయబడింది. రీ డెవలప్‌మెంట్ ప్రాంతం అంతటా ఉన్న కీలకమైన రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడానికి దక్షిణ మధ్య రైల్వే యొక్క విస్తృత నిబద్ధతలో భాగం,ఆధునిక నిర్మాణ డిజైన్లను ఏకీకృతం చేయడం,ప్రాంతం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడంపై దృష్టి సారించడంతో అప్‌గ్రేడ్ చేయబడిన రాజమండ్రి రైల్వేస్టేషన్ పురోగతి,ప్రాంతీయ అభివృద్ధికి చిహ్నంగా ఉంటుంది. ఈ ప్రాజెక్ట ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించడానికి ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి తోడ్పడటానికి నిబద్ధతను చాటి చెబుతుంది.

## మధురపూడి ఎయిర్‌పోర్ట్‌లో కుప్పకూలిన ఐరెన్ షెడ్డు

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 24( ప్రభాతవార్త):** మధురపూడి ఎయిర్పోర్ట్ లో అదనపు టెర్మినల్ కోసం షెడ్డు నిర్మిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఐరన్ షెడ్డు ఒక్కసారిగా కుప్ప కూలింది. ఈ ప్రమాద సమయంలో 25 మంది కార్మికులు సంఘటన స్థలంలో ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. వీరిలో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో ఎయిర్పోర్టు సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికితరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యుడు తెలిపారని సమాచారం. ప్రమాద సంఘటనను కవరేజ్ కి వెళ్ళిన మీడియాను ఎయిర్పోర్ట్ సిబ్బందిఅడ్డుకున్నారు.


**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం, #3-6-666, బర్వాలే ఛాంబర్స్, వీధి నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029. తెలంగాణ రాష్ట్రం, ఫోన్ నెం.040-29701389, మొబైల్: 8885002445
NFL नवरत्न कंपनी

**టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (ఇ-టెండర్)**
**హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్‌ల నియామకం కొరకు**
అతిప్రధానమైన ఒక CPSU, M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL), తెలంగాణ రాష్ట్రం యొక్క రేక్ పాయింట్ పందిలపల్లి (PNDP) వద్ద NFL ఫర్టిలైజర్స్ కొరకు రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్‌ను 2 సంవత్సరాల యొక్క కాలానికి, నియామకానికి ఉద్దేశిస్తోంది. టెండర్ వివరాలను వెబ్‌సైట్ www.nationalfertilizers.com మరియు URL: https://gem.gov.in/ నుండి వీక్షించవచ్చును. మరియు డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును. టెండర్ కొరకు దరఖాస్తు చేయుదానికి చివరి తేది: 15.02.2025. ఇ-టెండర్లు మాత్రమే అంగీకరించబడతాయి. టెండర్‌కు సవరణ/చేర్పు ఏవైనా పై వెబ్‌సైట్‌పై మాత్రమే ప్రదర్శింపబడతాయి.
జోనల్ మేనేజర్



**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** NIWAS HOUSING FINANCE
(పూర్వపు) ఇండోస్టార్ హోమ్స్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం-కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ అంధేరి ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన
NHFPL ఈ క్రింది రుణగ్రహీతలకు [illegible] గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్/RBI యొక్క [illegible] NHFPL సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద [illegible] డిమాండ్ నోటీస్ తేది నుండి 60 రోజులలోగా [illegible]

| క్ర. సం. | స్థానం/ రుణ ఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/ సహ రుణగ్రహీతలు/ హామీదారు | డిమాండ్ నోటీస్ పంపిన తేది | డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం |
|---|---|---|---|---|
| 1. | గుంటూరు - అరండల్‌పేట్ LNGUNLAP-09210019075 | రాఘవ జక్కులూరి (ఋణగ్రహీత) అనూష జక్కులూరి (సహ-ఋణగ్రహీత) | 16-జనవరి-2025 | రూ.472971.75 /- (రూపాయలు నాలుగు లక్షల డెబ్బై రెండు వేల తొమ్మిది వందల డెబ్బై ఒక్కటి మరియు పైసలు డెబ్బై అయిదు మాత్రమే) |
| | ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా, నర్సారావుపేట RD, [illegible] సబ్-రిజిస్ట్రార్, [illegible] మండలం, [illegible] సర్వే డి.నం.: 302-బి, ఇం.నం: 8-30/5, అసెస్‌మెంట్ నంబర్: 2322 విస్తీర్ణం: 133-77 చ.గజాలు RCC [illegible] | | | |
| 2. | చీరాల LNCHR0HL-09210019433 | ప్రశాంత్ బోడి (ఋణగ్రహీత) శివయ్య బోడి (సహ-ఋణగ్రహీత) సుశీల బోడి (సహ-ఋణగ్రహీత) | 16-జనవరి-2025 | రూ.837392/- (రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై ఏడు వేల మూడు వందల తొంభై రెండు మాత్రమే) |
| | ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా, బాపట్ల ఉప-జిల్లా, బాపట్ల మునిసిపాలిటీ, పాతవార్డ్ నం.27, కొత్తవార్డ్ నం.29, [illegible] ఇం.నం. 515/6, విస్తీర్ణం యొక్క 121 చ.గజాల స్థలం [illegible] ఇం.నం. 15-7-5/1తో, అసెస్‌మెంట్ నం. 1019003760. [illegible] 121 చ.గజాలు లేదా 101.64 చ.మీటర్ల [illegible] | | | |
| 3. | గుంటూరు - అరండల్‌పేట్ LNGUN0HL-06220025090 | కోటేశ్వర రావు చెలబోయిన (ఋణగ్రహీత) శ్రావణి చెలబోయిన (సహ-ఋణగ్రహీత) | 16-జనవరి-2025 | రూ.1180339/- (రూపాయలు పదకొండు లక్షల ఎనభై వేల మూడు వందల ముప్పై తొమ్మిది మాత్రమే) |
| | ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా, నర్సారావుపేట ఉప జిల్లా, [illegible] ఇం.నం. 611-సి 145.2 చ.గజాలు యొక్క స్థల విస్తీర్ణం, 1150 చ.అడుగుల RCC ఇల్లు [illegible] 145.2 గజాలు లేదా 121.40 చ.మీటర్ల యొక్క స్థలం 1150 చ.అడుగులతో RCC ఇల్లు [illegible] | | | |
| 4. | గుంటూరు - అరండల్‌పేట్ LNGUN0HL-10230036834 | హరి శంకర్ మురుగు (ఋణగ్రహీత) జ్యోతి మురుగు (సహ-ఋణగ్రహీత) | 16-జనవరి-2025 | రూ.872443/- (రూపాయలు ఎనిమిది లక్షల డెబ్బై రెండు వేల నాలుగు వందల నలభై మూడు మాత్రమే) |
| | ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా, తెనాలి ఉప-జిల్లా, తెనాలి మునిసిపల్ పట్టణం, సర్వే వార్డ్ నం.1, బ్లాక్ నం.16, [illegible] TS.నం. 570/2లో, [illegible] TS.నం. 571లో [illegible] TS.నం. 572/1లో [illegible] TS.నం. 572/2లో [illegible] TS.నం.573/3లో [illegible] ఇం.నం.13-17-13లో 100 చ.గజాల స్థలం [illegible] 43 అడుగులు. | | | |

ప్రదేశం:- గుంటూరు, ఆంధ్రప్రదేశ్
తేదీ : 25.01.2025
సం/- అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున



**pnb Housing Finance Limited**
నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్ www.pnbhousing.com
శాఖా కార్యాలయం : ప్లాట్ నం.: 39-3, 2వ అంతస్తు, M.G రోడ్, కళాంజలి షోరూం దగ్గర, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్
తేదీ నాటికి సవరించిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PNBHFL" గా ఇటు పై రిఫరు చేయబడును) డిమాండ్ నోటీసును జారీ చేసినారు. [illegible] చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లను మీరు గమనించగలరు. [illegible] సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద తదుపరి మీరు నిషేధించబడినారు.

| రుణ అకౌంట్ నంబరు(లు) | రుణగ్రహీత మరియు సహరుణగ్రహీత (లు) పేరు/చిరునామా | హామీదారు పేరు/ చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి(లు) | డిమాండ్ నోటీసు తేదీ | డిమాండ్‌నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తం |
|---|---|---|---|---|---|
| HOU/VJWD/0319/660349 B.O.: విజయవాడ | శ్రీ కాట్రగడ్డ సుధాకర్ S/o. కాట్రగడ్డ రమణారావు, ఫ్లాట్ నం.303, శ్రీ బాలాజీ రెసిడెన్సీ, రాజేంద్రనగర్ మండలం, తులిప్‌గార్డెన్స్, పుప్పాలగూడ, హైదరాబాద్, తెలంగాణ-500089, శ్రీమతి టి.లోకేశ్వరి, W/o. కాట్రగడ్డ సుధాకర్, ఫ్లాట్ నం.303, శ్రీ బాలాజీ రెసిడెన్సీ, రాజేంద్రనగర్ మండలం, తులిప్‌గార్డెన్స్, పుప్పాలగూడ, హైదరాబాద్, తెలంగాణ-500089, M/s. 9669 ప్రొడక్షన్ హౌస్ ప్రై.లిమిటెడ్, భాగస్వామ్య సంస్థ, కాట్రగడ్డ సుధాకర్ యాజమాన్యంలో, ఫ్లాట్ నం.303, శ్రీ బాలాజీ రెసిడెన్సీ, రాజేంద్రనగర్ మండలం, తులిప్‌గార్డెన్స్, పుప్పాలగూడ, హైదరాబాద్, తెలంగాణ-500089, అందరూ అందుబాటులో వద్ద: ఇం.నం.136/ఎ, ఫ్లాట్ నం.505, 4వ అంతస్తు, వసంత రెసిడెన్సీ, మంగళగిరి మునిసిపాలిటీ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522503. | NA | గుంటూరు, సబ్-రిజిస్ట్రీ, Do, మునిసిపాలిటీ Do, మంగళగిరి గ్రామం ఇం.నం.136/ఎ [illegible] 126 [illegible] 505నం. [illegible] 3,630 చ.గజాలు (3,035-1 చ.మీటర్లు) [illegible] 53-89 చ.గజాలు (45-06 చ.మీటర్లు) [illegible] 60 అడుగుల వెడల్పు రోడ్, [illegible] | 09-జనవరి-2025 | రుణబకాయి మొత్తం రూ. 38,72, 426.79 [illegible] 09-01-2025 నాటికి |
| NHL/VJWD/1119/758899 B.O.: విజయవాడ | శ్రీ మస్తం శ్రీనివాసరావు S/o. నాగేశ్వరరావు మస్తం, [illegible] ఫ్లాట్ నం.1ఎ, శ్యామలానగర్, 2వ సందు, [illegible] గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522006. [illegible] ఇం.నం.12 25 33 కొత్తపేట మెయిన్ రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002, శ్రీమతి మస్తం శ్రీదేవి, W/o మస్తం శ్రీనివాసరావు, [illegible] శ్రీ మస్తం రవి కుమార్ S/o నాగేశ్వరరావు మస్తం, ఇం.నం.4 14 215/2, [illegible] ఆంధ్రప్రదేశ్-522007, [illegible] ఇం.నం. 12 25 33, కొత్తపేట, మెయిన్ రోడ్, గుంటూరు ఆంధ్రప్రదేశ్-522002. శ్రీమతి మస్తం జ్యోతి W/o మస్తం రవి కుమార్, ఇం.నం 4 14 215/2, [illegible] ఆంధ్రప్రదేశ్-522007. M/s [illegible] ప్రైవేట్ లిమిటెడ్ [illegible] ఇం.నం.12 25 33, కొత్తపేట, మెయిన్ రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. అందరూ అందుబాటులో వద్ద: ఇం.నం. 12-11-103, 1వ సందు, రామిరెడ్డి తోట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522001. | NA | గుంటూరు, జిల్లా, సబ్-రిజిస్ట్రార్ గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, 1 మరియు 3వ సందులు, రామిరెడ్డితోట TS నం. 34, పాతవార్డ్ నెం.5, బ్లాక్ నం.2,-16, 6, 5, 4, 3బి, నం. ఫ్లాట్, పాత Asst నం. 50616/సి, 51364/ఎ/58 కొత్త Asst నం. 102105 9241, 102105 8114, ఇం.నం. 12-11-103, 104, 12-11-3 [illegible] RCC బిల్డింగ్‌తో [illegible] 288 చ.గజాలు( 240-79 చ.మీటర్లు) యొక్క విస్తీర్ణం. [illegible] 20 అడుగుల వెడల్పు మునిసిపల్ రోడ్, [illegible] | 09-జనవరి-2025 | రుణబకాయి మొత్తం రూ. 1,70,65,249.89 [illegible] 09-01-2025 నాటికి |

ప్రదేశము : విజయవాడ, తేది: 24-01-2025
సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

వార్త

వయసు పెరుగుతున్న కొద్దీ జీవితంలో కొత్త స్నేహాలకు అవకాశం ఉండదు. ఎందుకంటే వయసు పెరుగుతున్న కొద్దీ మనిషిని ఒంటరితనం కమ్ముకుంటుంది.

-రోఛ్ ఫోకాల్ట్

# పెట్టుబడులు వెల్లువాయె!

అంతర్జాతీయ సంస్థల నుంచి వెల్లువలా వస్తున్న పెట్టుబడులు తెలుగు రాష్ట్రాల ప్రగతికి శుభ సూచకం. దావోస్‌లో మూడు రోజుల పాటు జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ పారిశ్రామిక దిగ్గజాలతో భేటీ అయి వారిని ఆకట్టుకోవడంలో కృతకృతులయ్యారు. గతానికి ఇప్పటికీ తేడా ఏమిటంటే రెండు రాష్ట్రాలలో పారిశ్రామిక ప్రగతికి ఉన్న అనుకూల అంశాలను ఏకరువు పెట్టడంలో ప్రభుత్వ బృందాలు కూడా ఒక అడుగు ముందుకేశాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు విభజిత రాష్ట్రంలోఆంధ్ర ప్రదేశ్ వనరులు, వసతుల ప్రాధాన్యతలను తనదైన శైలిలో వివరించారు. అనూహ్యంగా పెట్టుబడుల సమీకరణలో మనసుపెట్టి సింగపూర్, దావోస్ పర్యటనలను విజయవంతంగా పూర్తి చేసుకొని వచ్చిన రేవంత్ రెడ్డి కూడా తెలంగాణ రైజింగ్ విజన్‌ను వారికి స్పష్టంచేశారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణ వంటి అభివృద్ధి కాముక నిర్ణయాలే దావోస్ పెట్టుబడుల ఆకర్షణకు దోహదపడ్డాయి. ఒకప్పుడు కోస్తాతీరం, హైదరాబాద్, విశాఖ పట్టణం పోర్టు వంటి అంశాల ప్రాతిపదికన బిజినెస్ ప్రమోషన్ చేస్తే ఇప్పుడు ప్రాంత హంగులు మారి, కొత్త రంగులద్దుకోవడంతో అంతే స్థాయిలో ప్రమోషన్ చేయాల్సి వచ్చిందనే చెప్పాలి. తెలంగాణ రైజింగ్ విజన్‌తో కొన్ని రోజులక్రితం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీపాదరావుల బృందం సింగపూర్‌లో పెట్టుబడుల సమీకరణకు వెళ్లి మంచి మంచి ప్రతిపాదనలతో అదే స్ఫూర్తితో దావోస్‌కు వెళ్లారు. ఎవరెవరు ఏ రాష్ట్రానికి సంబంధించి ఎన్నెన్ని ప్రతిపాదనలు చేసి ఆకట్టుకున్నా పలువురు పారిశ్రామిక దిగ్గజ కంపెనీలు మన ప్రాంతానికి రావడానికి ఆసక్తి చూపడమే తొలిఅడుగు. దావోస్‌లో పెట్టుబడుల ప్రతిపాదనలు ఆయా రాష్ట్రాలనుస్వర్గధామం చేయగలవు. అందుకే తెలుగు రాష్ట్రాల బృందాలు ఎంతో పటిష్టమైన సూచనలు, సలహాలు, ఆకర్షించే అంశాలతో తరలివెళ్లాయి. ప్రపంచ ఆర్థికసదస్సులో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులిద్దరూ ఎపి బ్రాండ్ ఇమేజి విజన్ 2047 లక్ష్యం ఒకరిదైతే, తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్ యోచనతో మరొకరు ముందుకు సాగారు. వారు కలవని కంపెనీ అధినేతలేరు. కలవని పారిశ్రామిక దిగ్గజాలు లేరు. ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే తాజాగా కోస్తాతీరం పొడవు పెరగడం సానుకూలాంశం. గతంలో 976 కి.మీ ఉండేది. ఇప్పుడది 1024కి పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజా వినియోగ వస్తువుల తయారీలో అందెవేసిన సంస్థ హిందూస్థాన్ యూనిలీవర్ సంస్థకి ఉత్పత్తులు ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ, హోమ్‌కేర్ తయారీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోవచ్చే వ్యవసాయోత్పత్తులను వినియోగించుకోవచ్చునని ఆంధ్రా సిఎం చంద్రబాబుప్రమోట్ చేశారు. ఎపిలో రూ.330కోట్లతో ఏర్పాటు చేయాలనుకున్నపామాయిల్ ఫ్యాక్టరీని ఆంధ్రప్రదేశ్ అనువైనదిగా భావిస్తోంది. తెలంగాణలో కూడా ఈ ప్రతిపాదన ఉంది. అయితే విశాఖ పట్టణంలో బ్యూటీ పోర్ట్‌ఫోలియోకి సంబంధించిన టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు అనుకూలమని నిర్దేశించారు. వివిధదేశాలకు చెందిన 15మంది ప్రపంచఅత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై తమ రాష్ట్రాలలో పరిశ్రమలుస్థాపిస్తే ఒనగూరే సదుపాయాలు, ప్రయోజనాలు, గురించి వివరిస్తూనే వారి దృష్టిని మనవైపు మళ్లించగలిగారు. ఎవరి ప్రయత్నం వారిది. మార్క్స్ నుంచి మైక్రోసాఫ్ట్ దాకా ప్రపంచ శ్రేణి సంస్థల పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నాలు చేశారు. ఈసారి దావోస్ సమావేశాల్లో భారత్ నుంచి ఎన్నిరాష్ట్రాలు ఏయే ప్రతిపాదనలతో వచ్చినా భారత్ అజెండా ఒకటేనని స్పష్టంచేశారు. ప్రపంచానికే భారతదేశం టెక్నాలజీ అందిస్తోందని, సాంకేతికతను ముందుగా అందిపుచ్చుకున్న దేశంగా భారత్ వెలుగొందుతోందని ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబునాయుడు వేదిక సమావేశాల్లో వివరించారు. దావోస్ నుంచి పెట్టుబడులు రాబట్టేందుకు దేశంలోని అన్నిరాష్ట్రాలు పోటీపడుతున్నా టీమ్ ఇండియా స్ఫూర్తి తమలో ఉందని ఈసారి నిర్ద్వంద్వంగా తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ సాధించిన ప్రగతిని, కృషిని పారిశ్రామికవేత్తలకు చాటి చెప్పడం విశేషం. పెట్టుబడుల సమీకరణలో తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మనుపెన్నడూ లేని విధంగా 1లక్షా 78వేల 950 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు దిగ్గజపారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. గత యేడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి 40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆనాటితో పోలిస్తే ఈసారి నాలుగు రెట్లమేరకు ప్రతిపాదనలు వచ్చాయి. హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న కంపెనీలు విప్రో, ఇన్ఫోసిస్, అమెజాన్ వంటి సంస్థలు తమ విస్తరణ చేపడితే ఎన్నోవేల మందికి ఉద్యోగకల్పన జరుగుతుంది. దావోస్ఒప్పందాలన్నీ ఫలవంతమై యూనిట్ల స్థాపనజరిగితే ఒక్క హైదరాబాద్‌లోనే 49,500ఉద్యోగాలు వస్తాయి. ఎన్ని సంస్థలువచ్చినా స్వీకరించేందుకు, వారికి భూ కేటాయింపులు చేసేందుకు ఆయా రాష్ట్రప్రభుత్వాలు సిద్ధంగానే ఉన్నాయి. ఆర్టిఫిషియల్ డేటాసెంటర్‌ల హబ్‌గానూ, సాఫ్ట్‌వేర్ ఐటి కంపెనీల విస్తరణ ప్రణాళికలకు అనుగుణంగా నిర్ణయం తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రథమ ప్రయారిటీనిస్తోంది. ఇవన్నీవస్తే కనుక ఏమాత్రం అవస్థలు లేకుండా తక్షణమే నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. ఆయా రాష్ట్రాలలో వనరులు, వసతులు రీత్యా రెండు రాష్ట్రాలు తమ ఎంపికలకు ప్రాధాన్యమిస్తున్నాయి. పెట్టుబడుల సంఖ్య కన్నా సమృద్ధతే ముఖ్యంగా ముందుకు సాగితే లభించేవన్నీ సత్ఫలితాలే.

> పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమిసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.



నానీ పాల్కీవాలా

> మనస్సును ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి. అవే జీవితాన్ని సుఖమయం చేస్తాయి.



విల్‌కిన్స్

## ప్రజావాక్కు



### సామాన్యులకు అందని సినీ వినోదం

ఒకప్పుడు పండుగ వస్తే కుటుంబ సమేతంగా అందరూ కలిసి సినిమాలకి వేళ్ళేవారు కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. రాష్ట్ర ప్రభుత్వతప్పిదాలు కారణంగా ప్రస్తుతం సామాన్యుడికి ఇప్పుడా సినీ వినోదం లభించడం లేదు. కుటుంబ సమేతంగా ఒక సినిమాకి వెళ్ళాలి అంటే దాదాపు 1800 నుండి 2000రూపాయల వరకూ ఖర్చుఅవుతుంది. ప్రతీ సినిమా టికెట్ ధర రూ.250 పైనే వుంటుంది. అందుకే సినీవినోదం అనేఆలోచనకు సామాన్యులు పూర్తిగా దూరమైపోయారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని సినీ థియేటర్ లీజు యాజమాన్యాలు అవకాశం వచ్చింది దోచేయ్ అన్న చందంగా తయారయ్యారు. టికెట్లను అధికరేట్లకు అమ్ముకోవచ్చని ప్రభుత్వం ఇచ్చిన చిన్న అవకాశాన్ని వారు పెద్ద అవకాశంగా చేసుకుంటున్నారు. టికెట్లను అధిక రేట్లకు విక్రయించే థియేటర్ల పై చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### సెల్ఫ్ డిక్లరేషన్ మంచిదే

స్కూల్, కాలేజీ అడ్మిషన్ కోసం దరఖాస్తు ఏదైనా ఉద్యోగం పొందాలంటే దానికోసం దరఖాస్తులతోనే తీసుకోవాలంటే దరఖాస్తు ఇలా ప్రతీ దానికి దరఖాస్తు తీసుకుంటున్నారు. అలాగే రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక కోసం తెలంగాణ ప్రభుత్వం దరఖాస్తులు తీసుకుంటోంది. ఈ దరఖాస్తుల్లో రైతులకి సంబంధించిన వివరాలు ఉంటాయి. కాబట్టి అటు ప్రభుత్వం రైతులు మోసపోయే అవకాశం ఉండదు. పేద రైతులు లబ్ధిపొందుతారు. గతబి.ఆర్.ఎస్‌ప్రభుత్వ హయాంలో నియమ నిబంధనలు లేకపోవడంతో అనర్హులు, ఎవరు పడితేవారు ఈపథకాన్నిఅందుకుని ప్రయోజనం పొందారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### మరో డీ.ఎస్సీపై భారీ ఆశలు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అనేక ఉద్యమాల ఫలితంగా2017లో 8792పోస్టులకు డీ.ఎస్సీ( టిఆర్టి) నోటిఫికేషన్ జారీ అయింది. మళ్ళీ 6 సంవత్సరాల తర్వాత అభ్యర్థుల పోరాటాల ఒత్తిడి ద్వారానే మరో నోటిఫికేషన్ 5089 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు 15 వేల ఖాళీలు అప్పట్లో ఉన్నప్పటికీ కేవలం 5వేల పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. కొన్ని జిల్లాల్లో అభ్యర్థులు జాయిన్ కాకుండా కొన్ని పోస్టులు మిగిలినాయి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### కల్లు దుకాణాలు బంద్ చేయాలి

చంద్రబాబు హయాంలో బ్రాంది, విస్కీ అమ్మకాలు జోరుగా సాగాయి. వాటితోపాటుకల్లుకూడా ఎక్కడపడితే అక్కడదొరికేది. ఇది చాలా చౌక కావడంతో పేదలు, నిరుపేదలు దాన్ని బాగా లాగేసేవారు. రోగాలబారినపడ్డారు. ఎంతోమంది అర్థాంతరంగ చనిపోయారు. తనహయాంలో ఇలాంటివి జరగకూడదనే ఆలోచనతో వై.యస్ రాజశేఖర్‌రెడ్డికల్లు దుకాణాలను మూయించేసారు. కల్తీ కల్లు అమ్మకాలను నిరోధించారు. అయితే 2014లో కె.సి.ఆర్ ముఖ్యమంత్రి అయిన వెంటనే కల్లు దుకాణాలను తెరిపించారు. దీంతోకథ మొదటికొచ్చింది. రోగాలు, మరణాలు మళ్లీ మొదలయ్యాయి. ఈ పరిస్థితికి కె.సి.ఆరే కారణం.

-మిథునం, హైదరాబాద్

### గురుకుల అభివృద్ధి కమిటీలు అవసరం

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకులాల విద్య, వైద్యం, మౌలిక వసతులు ఉత్తీర్ణత శాతం వంటి అంశాలలో అభివృద్ధి సాధించడానికిగాను వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నుండి జూన్ 13నుండి ప్రతిజిల్లాలో అభివృద్ధి కమిటీలు నియమించాలి. ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకులాలలో అభివృద్ధి కమిటీలను టీచర్స్ లెక్చరర్స్ నుండి కొంతమందిని ఎంపిక చేసి గురుకుల అభివృద్ధి కమిటీలుగా నియమించాలి. ప్రతివారం ప్రతి నెల మూడు నెలలకు ఒకసారి, ఆరు నెలలకు ఒకసారి, ప్రతి గురుకులం సందర్శించే విధంగా సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించే విధంగా అభివృద్ధి కమిటీలు పనిచేస్తాయి. అభివృద్ధి కమిటీలలో ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులు మహిళలు సామాజిక వర్గాలనుండి ప్రతికమిటీలో ప్రాధాన్యత కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### అహంకారం కూడదు

రాజకీయ నాయకులు పదవుల్లో ఉన్నన్నాళ్లు అహంకారంతో విర్రవీగుతారు. అహంకారంలో కళ్లు మూసుకుపోయి తప్పులు చేస్తారు. వాటిపై విచారణలు, దర్యాప్తులు మొదలుకాగానే తాము ఏ తప్పు చేయలేదని ప్రత్యర్థులు తమపై కుట్రలు పన్నులూ రాజకీయ కక్ష తీర్చుకుంటున్నారని అహంకారంగా సమాధానం ఇస్తారు. అణువణువునా అహంకారం పదవులు పోయినా వారిలో ఉన్న అహంకారం మాత్రం ఎక్కడికి పోదు. అందుకే కొత్త చట్టాలు కూడావారిపై జాలి, దయచూపడం లేదు. వారి అహంకారానికి తగ్గ తీర్పులు ఇస్తున్నాయి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రైతు బతుకుతో రాజకీయాలొద్దు

**రాజకీయాలకు అతీతంగా ఆశ్రిత పక్షపాతం లేకుండా కోరడా ఝుళిపించగలిగితేనే వీటికి అడ్డుకట్టవేయగలుగుతారు. అంతేకానీ తమది రైతుల ప్రభుత్వం, తాము అన్నదాతల పక్షమంటూ, ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ వాచావాత్సల్యంతో కాలం గడిపితే రైతులకు న్యాయం జరగదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. అటకెక్కించిన విత్తన చట్టాన్ని బయటకు తీయాలి. రైతుల ప్రయోజనాలు కాపాడే విధంగా ఆ చట్టాన్ని రూపొందించాలి. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. ఇతరత్ర ఎంత అభివృద్ధి చేసినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరి అనే విషయాన్ని విస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన పంటలు ఆ రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏ కోణంలో చూసినా దేశానికి క్షేమం కాదు. వారికున్న ఒక్క ఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.**

దామెర్ల సాయిబాబ

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాటడం లేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతున్నది. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు రైతుల సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నా అన్నదాతల జీవన విధానంలో ఆశించిన మార్పులు రావడం లేదు. ఎవరెన్ని మాట్లాడినా, ఎంత చేశామని చెప్పుకున్నా దేశంలోని రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నాడు. తోటి మనుషులు చేస్తున్న దగాతోపాటు ప్రకృతి ఎందుకో ఏమో కానీ రైతులపై పగబట్టి పంతం పూని దెబ్బమీద దెబ్బ కొడుతున్నది. అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతాంగం అల్లాడిపోతున్నది. కొన్ని రాష్ట్రాలు అతివృష్టితో, వరదల బీభత్సాలతో విలవిల్లాడుతుంటే మరి కొన్ని చుక్కనీటి కోసం అర్రులు చాస్తున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు అతివృష్టి, కుంభవృష్టిలతో వరుణ దేవుడు విరుచుకుపడుతుంటే మరికొన్ని ప్రాంతాలు సాగునీటి సంగతి దేవుడెరుగు తాగునీటికి కూడా కటకటలాడాల్సిన దురదృష్టపు పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. ఈసారి కూడా దేశవ్యాప్తంగా దాదాపు నాలుగైదు వందల జిల్లాల్లో కరవు ఛాయలు కన్పిస్తున్నట్లు చెప్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు కావాల్సింది మాటలు, వాగ్దానాలు కాదు. ఏ రైతు ఎవరి దయాదాక్షిణ్యాల మీద బతకాలని కోరుకోవడం లేదు. కోరుకోరు కూడా. వారికి న్యాయబద్ధంగా రావాల్సింది వారికి సకాలంలో అందిస్తే చాలు. వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇప్పిస్తే చాలు. నాసిరకం, నకిలీల ఎరువులు, విత్తనాలతో దగా చేయకుండా ఉంటేచాలు. కానీ ఆ బాధ్యతలను నిర్వహించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతుండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఆ వైఫల్యాలే అన్నదాతల ఆత్మహత్యలకు వ్యవసాయరంగం కుదేలు కావడానికికారణం అవుతున్నాయి. ఈ విషయాలన్నీ విస్మరించి ఏదో చేస్తామని ప్రకటించడం ఎంతవరకు న్యాయమో ఆలోచించాలి. దేశంలో రాయితీల పేరుతోనో, సబ్సిడీల పేరుతోనో కోట్లాది రూపాయలు రైతుల కోసం ఖర్చుపెడుతున్నారు. ఎన్ని పథకాలు ప్రకటించినా, సబ్సిడీలు ఇస్తున్నా, పెట్టుబడిసహాయం అందిస్తున్నా వ్యవసాయరంగం కోలుకోలేకపోతున్నది. తెలంగాణలో సైతం రోజూ రైతులు, అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ఈ ఆత్మహత్యలపై అధ్యయనం చేసేందుకు మాజీ వ్యవసాయశాఖా మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక కమిటీని వేశారు. అన్నదాతల ఆత్మహత్యలకు కారణాలు, కారకుల గురించి పరిశోధించి, పరిశీలించి అధ్యయనం చేయాల్సిన అవసరం లేదు. వారు ఎందుకు బలవన్మరణాలకు పాల్పడుతున్నారో అందరికి తెలిసిందే. మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు. ఎరువులు, గిట్టుబాటు ధర. అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు. మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత కీలకమైనవి. నాణ్యమైనవిత్తనాలు, సరసమైన ధరలకు సకాలంలో రైతులకు అందించాలి. ఆ కోణంలో ప్రయత్నం చేస్తున్నట్లు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చెబుతూనే ఉన్నారు. కానీ వాస్తవ పరి

## ఒక్క మాట

స్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. నాసిరకం, నకిలీ విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి. వాస్తవానికి నకిలీ, నాసిరకం విత్తనాల సమస్య రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి మొత్తం పెట్టుబడి పెట్టి శ్రమంతా చేసిన తర్వాత కోతకు వచ్చే సమయంలో అవి నాసిరకానివో, లేక నకిలీవో అని తేలితే రైతులు కుప్పకూలిపోతున్నారు. మళ్లీ పెట్టుబడికి అప్పుతెచ్చే మార్గంలేక మరో తోవలేక ఆత్మాభిమానం చంపుకొనిఅప్పుల వారి ముందు తలవంచుకొనలేక అన్నదాతలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఒకరుకాదు, ఇద్దరుకాదు దేశవ్యాప్తంగా వేలాదిమంది నేల తల్లిని నమ్ముకున్న హాలికులు అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. ఇదేదో ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత మొదలు కాలేదు. గత రెండు, మూడు దశాబ్దాలుగా జరుగుతూ వస్తున్నదే తప్ప తగ్గడం లేదు. మొన్న పొగాకు రైతులు, నిన్న పత్తిరైతులు, మిర్చి రైతులు పండ్లతోటల రైతులు ఇలా ఒక్కరేమిటి అన్ని పంటలు పండించేరైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో ఉన్నారు. వ్యవసాయరంగాన్ని ఇంత సంక్షోభంలోకి నెడుతున్న ప్రధాన కారణాల్లో ఒక్కటైన ఈ నకిలీ, నాసిరకం విత్తనాలను నిర్మూలించేందుకు గత రెండు మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నా, కేసులు పెడుతున్నా అవి ఆగడంలేదు. చట్టంలోనే లోపంఉంది. విత్తన చట్టం అన్నదాతలకంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందనే ఆరోపణలను కొట్టివేయలేం. వాస్తవంగా ఆయారాష్ట్రాల వ్యవసాయ శాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనాలు సేకరించి పరీక్షిస్తే తప్ప ఈవిత్తనాల నకిలీ అక్రమ వ్యాపారం గురించి బయటపడే అవకాశం లేదు. ఇందుకు అవసరం మేరకు ప్రయోగశాలలు లేకపోవడం, అవినీతి చోటు చేసుకోవడంతో క్షేత్రస్థాయిలో సమస్యలు పీడిస్తున్నాయి. చైనాతోసహా ఎన్నో దేశాలు నకిలీ, నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారకమందులు సరఫరా చేసేవారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నాయి. ఇకపోతే అన్నింటి కంటే ముఖ్యమైంది, మూలమైంది గిట్టుబాటు ధర. వ్యవసాయరంగంలో పెట్టుబడికి అవసరమైన ఎరువులు, క్రిమి సంహారక మందుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. కేంద్ర పెద్దలు పెంచిన డీజిల్‌ధర వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. గతంలో గంటకు ట్రాక్టర్ దుక్కులు దున్నేందుకు ఆరువందలుఉండగా ఇప్పుడు ప్రస్తుతం అది పద్నాలుగు వందలకుచేరింది. కూలీలరేట్లు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏ మేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగాన్ని మాత్రం కోలుకోలేకుండా చేస్తున్నది. దీంతో ఎంతో కష్టపడి వ్యయప్రయాసలకులోనై సాగుచేసినా, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు అమ్మినా ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు. సాగు చేస్తేనే నష్టం వస్తుందనే ఆలోచనలతో అసలు వ్యవసాయానికే మంగళం పాడుతున్న రైతులు ఎందరో ఉన్నారు. ఈ వాస్తవాలు నేతలకు తెలియంది కాదు. అయినా ఏమీ చేయలేని పరిస్థితి అంతెందుకు విత్తన చట్టాన్ని మరింత పటిష్టం చేస్తామని ప్రకటనలు ఇచ్చిన పెద్దలే ఆచట్టం పార్లమెంటులో ఆమోదం పొందకుండా మోకాలొడ్డుతున్నారంటే ఏమనుకోవాలి? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెపుతున్న మాటలకు అధికారంలోకి వచ్చిన తరువాతస్వరం మారిపోతున్నది. ఇలాఅన్నదాతల జీవితాలతో ఆటలాడు కోవడం ఏనాటి నుండో ప్రారంభమైంది. ఇలా రైతు బతుకులతో రాజకీయాలు ఆడడంఏమాత్రం సమంజసం కాదు. ఏదిఏమైనా రాజకీయాలకు అతీతంగా ఆశ్రిత పక్షపాతం లేకుండా కోరడా ఝుళిపించగలిగితేనే వీటికి అడ్డుకట్టవేయగలుగుతారు. అంతేకానీ తమది రైతుల ప్రభుత్వం, తాము అన్నదాతల పక్షమంటూ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ వాచావాత్సల్యంతో కాలంగడిపితే రైతులకు న్యాయం జరగదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. అటకెక్కించిన విత్తనచట్టాన్ని బయటకు తీయాలి. రైతుల ప్రయోజనాలు కాపాడేవిధంగా ఆ చట్టాన్ని రూపొందించాలి. ఇతరత్రా ఎంత అభివృద్ధి చేసినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరనే విషయాన్ని విస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకుకావాల్సిన పంటలు ఆ రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏకోణంలోచూసినా దేశానికి క్షేమం కాదు. వారికున్న ఒక్క ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. •

# పర్యాటక పరిశ్రమకు అపూర్వ ఆదరణ!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచ దేశాల్లో 5వ అతి పెద్ద పర్యాటక మార్కెట్ కలిగిన దేశంగా భారత్ నిలుస్తూ 2027 నాటికి 3వ అతి పెద్ద పరిశ్రమగా పర్యాటకాన్ని నిలపడానికి జోరుగా పథక రచనలు అమలు జరుగుతుండడం హర్షదాయకం. భారత పర్యాటక రంగంలో సాంస్కృతిక, సాహస, పర్యావరణ లేదా ఎకో, వైద్య, వంట, క్రీడ, గ్రామీణ, ఆధ్యాత్మిక, వ్యాపార పర్యాటక విభాగాలు దేశ వైవిధ్యత, వారసత్వ సంపద, సమాజ అందాలను పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. దేశ ఆర్థికాభివృద్ధి, పర్యాటక కేంద్రాల అభివృద్ధి, స్థానిక ఆర్థికపరిపుష్టి, ఉద్యోగ కల్పన, జిడిపీలో వృద్ధి, ప్రాంతీయ అభివృద్ధి, సాంస్కృతుల సంరక్షణ, విదేశీ మారక ద్రవ్యం, సాంస్కృతిక వినిమయం, మౌలిక వనరుల కల్పన లాంటి ప్రయోజనాలతో పర్యాటకం దేశ అభ్యున్నతికి తనవంతు బాధ్యతను నిర్వహిస్తున్నది. 2024 ట్రావెల్‌టూరిజం అభివృద్ధి సూచిక ప్రకారం 119 దేశాల జాబితాలో భారత్‌కు 39వ స్థానం కల్పించబడింది. ఇదే జాబితాలో 2021లో భారతదేశ స్థానం 54గా నమోదు అయ్యింది. పర్యాటక పరిశ్రమ ప్రాధాన్యాన్ని గుర్తించి ఆ రంగాన్ని దిన దినం సమగ్రాభివృద్ధి చేయడం, దేశ ఆర్థికానికి ఊపిరులూదడం, సంస్కృతి వారసత్వ సంపదలను కాపాడడం, దేశ విదేశీ పర్యాటకులను ప్రోత్సహించడం లాంటి అంశాలను అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా 25 జనవరి రోజున జాతీయ పర్యాటక దినోత్సవం నిర్వహిస్తారు. స్వతంత్ర భారతంలో ఇంక్రెడిబుల్ ఇండియా లేదా అపురూప భారతం అనే నినాదంతో పర్యాటక రంగానికి పెద్ద పీట వేయాలని భావించి1948లో జాతీయ పర్యాటక దినంప్రారంభించారు. జాతీయ పర్యాటక దినం2025 ఇతివృత్తంగా సమ్మిళిత అభివృద్ధిలో పర్యాటకం అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. పర్యాటక పరిశ్రమ విస్తరణతో ఆయా ప్రాంతాల అన్నివర్గాల ప్రజలు లాభపడడంతో సమ్మిళిత అభివృద్ధి సుసాధ్యం అవుతున్నది. 2019లో భారతంలో పర్యాటక ద్రవ్య వినియోగం 127బిలియన్ డాలర్లు ఉండగా, 2023లో 174 బిలియన్ డాలర్లకు పెరిగింది. పర్యాటక పరిశ్రమతో దేశ ఆర్థికాభివృద్ధి ఎంతగానో జరుగుతున్నది. దేశ పర్యాటక పరిశ్రమ గత ఏడాది 21 ట్రిలియన్ల జిడిపీకి జమకాగా, 43 మిలియన్ల ఉద్యోగాలు కల్పించబడి, 2023-24లో 2.3 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం లభించడం విశేషంగా చెప్పుకోవాలి. భారత పర్యాటకంలో 65శాతం వరకు తమిళనాడు, యూపీ, మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ అనే ఐదు రాష్ట్రాలు మాత్రమే నమోదు చేసుకుంటున్నాయి. కుంభమేళా లాంటివి కూడా విశేషంగా దేశ విదేశ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ప్రయాగ్ రాజ్‌లో నిర్వహిస్తున్న 45 రోజులమహా కుంభమేళాకు దాదాపు 40 కోట్ల భక్తులు హాజరవుతారని అంచనా వేశారు. ఆర్థికాభివృద్ధితో పాటు ఉద్యోగ కల్పన, స్థానిక ప్రదేశాల అభివృద్ధి, మౌలిక వసతుల పెంపు, లాంటివి పర్యాటక పరిశ్రమతో సుసాధ్యం కావడం వల్ల ఆ రంగాన్ని మరింత విస్తరించడానికి ప్రభుత్వాలతో పాటు సాధారణ పౌర సమాజం కూడా తమ వంతు కర్తవ్యాలను నిర్వహించాలి. •

# ప్రజాస్వామ్యానికి పునాది ఓటుహక్కు

సుంకవల్లి సత్తిరాజు

భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలక భూమిక వహిస్తున్నాయి. ఓటరు ప్రజాస్వామ్యానికి ఊపిరి. 'ఓటు హక్కు' ప్రజాస్వామ్యంలో ప్రజలకు దక్కిన వరం. ఈ వరాన్ని సద్వినియోగపరుచుకుని తమ జీవితాలను తీర్చుదిద్దుకోవడంలోనే ఓటరు విజ్ఞత ఆధారపడి ఉంది. బాధ్యత మరచి, ఓటరు డబ్బుకు అమ్ముడుపోతే, ప్రజాజీవితాలు తల్లక్రిందులవుతాయి. ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది. ప్రభుత్వాలను, ప్రజా ప్రతినిధులను ప్రశ్నించే హక్కు కోల్పోతే ప్రజాసమస్యలు ఎలా పరిష్కారమవుతాయి. ప్రజాస్వామ్యవ్యవస్థ మాత్రమే భారత్‌కు అన్నివిధాలా శ్రేయస్కరం. ప్రజాస్వామ్యానికి ఎన్నికలకు అవినాభావ సంబంధం ఉన్న దృష్ట్యా, ఎన్నికలు సజావుగా జరిగితేనేప్రజాస్వామ్యం మనగలుగుతుంది. ఎన్నికలు సక్రమంగా జరగకపోతే, ప్రజలకు ప్రజాస్వామ్యం దూరమవుతుంది. ప్రజా ప్రతినిధులపై ప్రజలకు పట్టుకోల్పోతుంది. నియంతృత్వం ప్రబలుతుంది. కేవలం 5 సంవత్సరాల కాలపరిమితికి ఎన్నికైన ప్రభుత్వాలు కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడడం గత కొన్ని దశాబ్దాలుగా చూస్తున్నాం. ప్రజలను కూడా బెదిరించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ ధోరణి ప్రజాస్వామ్యానికిఅత్యంత ప్రమాదకరం. కేంద్రం, రాష్ట్రాల మధ్య రాజకీయ విబేధాలతో వర్తమాన రాజకీయాలు రావణకాష్టంగా రగులుతున్నాయి. ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలుగుతున్నది. ఎన్నికల్లోఎవరు గెలిచినా, ఎవరు ఓడినా క్రీడాస్ఫూర్తి ప్రదర్శించాలి. కక్షసాధింపు చర్యలను అన్ని రాజకీయ పార్టీలు వదలిపెట్టాలి. దేశ శ్రేయస్సు, రాష్ట్రాల భవిష్యత్తు, ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకుని, రాజకీయ నాయకులు విశాల దృక్పథంతో మెలగాలి. ఓటరును ప్రలోభపెట్టి, ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నించడం ప్రజల దీర్ఘకాల ప్రయోజనాలకు ప్రమాదకరం. వర్తమాన రాజకీయాల్లో డబ్బు, మద్యం లేకపోతే ఎన్నికల్లో గెలిచే పరిస్థితులు లేవన్నమాట వాస్తవం. రాజకీయాలు అవినీతి మయమైపోతున్నాయి. రాజకీయాలను అక్రమ సంపాదనకు దగ్గర మార్గంగా ఎంపిక చేసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. డబ్బు పంచకుండా నిజమైన మేధావులు, దార్శనికులు, నిజాయితీపరులు, సేవా దృక్పథం గల వ్యక్తులు ఎన్నికల్లో పాల్గొని గెలిచే అవకాశాలుకలగాలి. ఇందుకు ఎన్నికల యంత్రాంగం పటిష్టంగా రూపుదిద్దుకోవాలి. రాజకీయాలకు అతీతంగా పూర్తిస్థాయి స్వతంత్ర వ్యవస్థగా ఎన్నికల సంఘం రూపాంతరం చెందాలి. ఎన్నికల వ్యవస్థలోను, ఎన్నికల అధికారుల విషయంలోను, ఎన్నికల నిర్వహణ విషయంలోను ప్రభుత్వాల ప్రమేయం ఉండకూడదు. నీతి, నిజాయితీ, సచ్ఛీలత, పారదర్శకత కల వారిని ఎన్నికల సంఘంలో నియమించాలి. ఎన్నికల ప్రధానాధికారి, ఇతర సభ్యుల నియామకంలో వినూత్న మార్పులు జరగాల్సిన అవసరం ఉంది. ఎన్నికల సంఘం నిష్పాక్షికతనుబట్టే ఎన్నికల సక్రమ నిర్వహణ ఆధారపడి ఉంటుంది. ఓటర్లు విజ్ఞత ప్రదర్శించకుండా కేవలం ఉచిత పథకాలకు ఆకర్షితులై, అభివృద్ధికి దూరమవుతున్నారు. ప్రజలు తమకు కావలసిన మౌలిక అవసరాలను పొందలేకపోతున్నారు. విద్య వైద్యం, పరిశుభ్రమైన త్రాగునీరు ప్రజలకు ఉచితంగా అందించాలి. రోడ్లను నిర్లక్ష్యం చేయకూడదు. ఓటరు ప్రథమ ప్రాధాన్యత అభివృద్ధి కావాలి. ఉపాధి అవకాశాలు పెరగాలి. సంక్షే




మ పథకాలు పరిమితంగా ఉండాలి. అవి కూడా నిజమైన అర్హులకే లభించాలి. ఉచిత పథకాలకు బదులు నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలకు అందుబాటులోకి రావాలి. ప్రజలకు తక్కువ ధరకే విద్యుత్ లభించాలి. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించకపోతే భవిష్యత్తులో ఆహార భద్రత ప్రశ్నార్థకమవుతుంది. ఓట్లు వేసే ముందు ప్రజలు అన్ని విషయాలపై కూలంకషమైన అవగాహనకు రావాలి. సంక్షేమ పథకాల పేరుతో చేసే అప్పులు, వాటిపై చెల్లించే వడ్డీలు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు భరించరు. ప్రభుత్వాలు చేసే అప్పుల భారం ప్రజల నెత్తిపైనే పడుతుంది. ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు, ఆయా పార్టీల అభ్యర్థులు ఓటర్లకు ఖర్చు పెట్టే డబ్బంతా అంతిమంగా ప్రజలేభరించాలి. ఈ విషయాన్ని ఓటర్లు గమనించాలి. డబ్బుకు అమ్ముడుపోకుండా ఓటు విలువ గుర్తించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి. ప్రజాస్వామ్యం స్వేచ్ఛకు ప్రతిరూపం. ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధం. ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రభువులు కారు. కేవలం ప్రజా సేవకులే అన్నభావం గుర్తుంచుకోవాలి. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. రాజకీయ వైరుధ్యాలు ప్రజాజీవనానికి ప్రతిబంధకం కారాదు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ప్రజాభిప్రాయానికి ప్రతిబింబం. ప్రజల అభిప్రాయాలుఆయా ప్రభుత్వాల పరిపాలనా విధానాలను బట్టి తారుమారు కావడం సహజం. ఈ సత్యాన్ని అన్ని రాజకీయ పక్షాలు గమనించాలి. ప్రజలు కూడా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి. 143 కోట్ల జనాభాతో భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంగా అవతరించింది. భిన్న మతాలతో, విభిన్న కులాలతో, సంస్కృతులతో ప్రత్యేకతను సంతరించుకున్న భారతావనికి నియంతృత్వం, అధ్యక్షతరహా పాలనా సరికాదని ఆనాడే మన పెద్దలు భావించారు. ప్రజాస్వామ్య పద్ధతే శ్రేయస్కరమని, ప్రజాస్వామ్య వ్యవస్థలోనే అన్నివర్గాల ప్రజలకూ సమన్యాయం జరుగుతుందని భావించారు. ప్రజాభీష్టం ప్రకారమే పాలన జరగాలని, ప్రజలెన్నుకున్న ప్రతినిధుల ద్వారానే పాలన జరగాలనేది ప్రజాస్వామ్య మూలసిద్ధాంతం. భారత దేశ ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఎలాంటి వివక్షత లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. యువత ఆలోచనలు, పెద్దల అనుభవాలు ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఓటుహక్కు అందుకు మార్గం సుగమం చేస్తుంది. ప్రజాస్వామ్యం పదికాలాలు వర్ధిల్లడానికి ఓటు హక్కు ఒక మహత్తర అవకాశం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలుప్రధానమైనవి. అలాంటి ఎన్నికలను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సజావుగా నిర్వహించడానికి ఓటర్ల హక్కులను కాపాడడానికి ఒక స్వతంత్ర చట్టబద్ధమైన ఎన్నికల సంఘం 1950వ సంవత్సరం, జనవరి 25 వ తేదీన ఏర్పడింది. ఎన్నికల సంఘం ఏర్పడిన జనవరి 25 వ తేదీని జాతీయ ఓటరు దినోత్సవం"గా 2011 వ సంవత్సరం నుండి అధికారికంగా నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు విజ్ఞతమీదే దేశ, రాష్ట్రాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ఓటుహక్కు ప్రజల జీవితాలను ప్రభావితంచేస్తుంది. భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటుహక్కును దుర్వినియోగం చేసుకోరాదు. అయితే నేటి మన ప్రజాస్వామ్య వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలు ప్రజాస్వామ్యంపై ప్రజలకున్న నమ్మకాన్ని వమ్ముచేస్తున్నాయి. ఎన్నికల్లో ధనం, మద్యం ప్రజాస్వామ్యాన్ని శాసించడం దురదృష్టకరం. ఎన్నికలలో గెలవడానికి రాజకీయ పక్షాలన్నీ అడ్డదార్లు త్రొక్కుతున్నాయి. ప్రజాస్వామ్యస్ఫూర్తిని పరిహాసప్రాయం చేస్తున్నాయి. యథాశక్తి ఓటరు కూడా ధనప్రభావానికి లోనౌతున్నాడు. డబ్బుకు అమ్ముడు పోయిన వ్యక్తులు ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కును కోల్పోయినట్టే. ఓటు విలువ గుర్తిస్తేనే ప్రజా ప్రయోజనాలు కాపాడబడతాయి. విద్యావంతులు, పట్టణ ప్రాంత ప్రజలు ఎన్నికల్లో ఓట్లు వేయడానికి నిరాసక్తత చూపిస్తూ, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడం హాస్యాస్పదం. ఈ విధానం మారాలి. •

# 12కోట్ల 39లక్షల విలువైన నకిలీ సిగరెట్లు, గంజాయి, గార్లిక్‌ను దగ్ధం చేసిన కస్టమ్స్ అధికారులు

**యడ్లపాడు, జనవరి 24, ప్రభాతవార్త :** అక్రమ రవాణాలో వేర్వేరు కేసుల్లో పట్టుబడి, పన్ను చెల్లించని విదేశీ, స్వదేశీ నకిలీ సిగరెట్లు, గంజాయి, చైనీస్ గార్లిక్ లను కస్టమ్స్ మరియు సెంట్రల్ జిఎస్‌టి అధికారులు అన్నీ అనుమతులతో ధ్వసం చేసాశారు. శుక్రవారం పల్నాడు జిల్లా యడ్లపాడు మండలంలో గల జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ లోని ఇన్సినరేటర్ లో వీటిని కాల్చి బూడిద చేసారు. కేంద్ర ప్రభుత్వ అదేశాల మేరకు ఔషధ నిర్మూలన పక్షోత్సవంలో భాగంగా వీటిని దగ్ధం చేయడం జరిగిందన్నారు. కస్టమ్స్, సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి అందించిన వివరాల ప్రకారం దగ్ధం చేసిన వాటిలో ఫ్యారిస్ బ్రాండ్ పేరుతో గల సిగరెట్లు 65లక్షల స్టిక్‌లు ఉన్నాయని, వాటి విలువ 6కోట్ల 50లక్షలు ఉంటుందన్నారు. అలాగే పన్ను చెల్లించని స్వదేశీ సిగరెట్లు 57లక్షల స్టిక్‌లు ఉన్నాయని, వీటి విలువ 2కోట్ల 73లక్షలు ఉంటుందన్నారు. నిషేధిత 2420కేజీల గంజాయి కూడా పూర్తిగా కల్చి వేయడం జరిగిందని, దీని విలువ 2కోట్ల 96లక్షలు ఉంటుందన్నారు. వీటితో పాటు 20లక్షల విలువ గల ఫంగస్ తో కూడిన 10టన్నుల చైనీస్ గార్లిక్ ను కూడా నాశనం చేశామన్నారు. దగ్ధం చేసిన సిగరెట్లు, గంజాయి, గార్లిక్ లు పూర్తిగా నాశిరకంతో కూడుకున్న నకిలీ ఉత్పత్తులని, ఇవి ప్రజారోగ్యానికి హానికరమని కమిషనర్ నరసింహారెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. వీటిని నిల్వ చేయడం, అమ్మడం చట్టరిత్యా నేరమన్నారు. నింబధనలు ఉల్లంఘించిన వారిపై శిక్షలు, జరిమానాలు ఉంటాయన్నారు. పొగాకు ఉత్పత్తుల చట్టం కింద నమోదైన చట్టబద్ధమైన చిత్రాలు, హెచ్చరికలు, గడువు తేదీ, తయారిదారు వివరాలు, బ్యాచ్



నెంబర్లను ప్రజలు గమనించాలన్నారు. నకిలీ సిగరెట ఉత్పత్తులను వ్యాపారులు, ప్రజలు ప్రోత్సహించవద్దని కమిషనర్ కోరారు. స్మగ్గింగ్ వ్యతిరేక కార్యకలాపాలు, ప్రజారోగ్యన్ని కాపాడటంలో మరియు అక్రమ వ్యాపారాన్ని అరికట్టడంలో తమ అధికారులు అప్రమత్తత, అంకితభావంతో పనిచేస్తున్నారని కమిషనర్ తెలిపారు.

## డిప్యూటి సియం పవన్‌కళ్యాణ్‌ను కలిసిన ఎమ్మెల్యే అరవిందబాబు

**నరసరావుపేట, జనవరి 25 ప్రభాతవార్త :** రాష్ట్ర డిప్యూటి సియం పవన్‌కళ్యాణ్‌ను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుమర్యాదపూర్వకంగా కలిసారు. ఆయన కార్యాలయంలో కలిసి త్రికోటేశ్వరస్వామి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందించారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరాలు తెలిపారు. డిప్యూటి సియం పవన్‌కళ్యాణ్ శాఖ నుండి పూర్తి సహాయం ఆశిస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండకు సంబంధించి కొత్తపాలెం నుండి నూతన రోడ్డు నిర్మించేందుకు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అదే విధంగా ఆ రహదారి



రూ.4కోట్లతో నిర్మాణ పనులు ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సంబంధించి మౌళిక వసతులు లింక్ రోడ్లకు అవసరమైన నిధులను పవన్‌కళ్యాణ్ నుండి కోరాటం జరిగిందన్నారు. దీంతోపాటు కోటప్పకొండ తిరునాళ్లకు అవసరమైన ప్రభుత్వ నిధులు వారి దృష్టికి తీసుకుని వెళ్లామన్నారు. తాము కోరిన కార్యక్రమాలపై డిప్యూటి సియం సానుకూలంగా స్పందించారని వారికి కృతఘృతలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు.

## ఎస్‌ఆర్‌ఎం ఇచ్చిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేను

### -ఓలింపిక్స్ రజిత పతక విజేత,అర్జున అవార్డు గ్రహీత దీప్తి జివాంజి

**మంగళగిరి,జనవరి 24,ప్రభాతవార్త :** తాను డిగ్రీ చదువుతున్న ఏపి ఎస్ఆర్‌ఎం యూనివర్సిటీ అందిస్తున్న సహకారాన్ని ఎప్పటికీ మరువలేనని ఓలింపిక్స్ రజిత పతక విజేత,అర్జున అవార్డు గ్రహీత దీప్తి జివాంజి అన్నారు.కిందట ఏడాది తాను నీరుకొండ ఎస్ఆర్‌ఎం యూనివర్సిటీలో డిగ్రీ అడ్మిషన్ పొందానని,అప్పటి నుండి యూనివర్సిటీ తనకు అన్నింటా తోడ్పాటు అందించడమే కాకుండా తన ఉన్నతికి ఎంతగానో



దోహదపడిందన్నారు.శుక్రవారం ఉదయం ఆమెను ఎస్ఆర్‌ఎం యూనివర్సిటీ యాజమాన్యం సత్కరించి రూ.40లక్షల నగదు పారితోషికాన్ని అందించింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సత్కార సభలో దీప్తి మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడా రంగానికి ఎంతోసహకారం అందిస్తున్నాయని,పేద కుటుంబంలో పుట్టి ఆర్థిక ఇబ్బందులతో ఇక్కట్లు పడుతున్న తనకు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందిస్తున్న ఏపి ఎస్ఆర్‌ఎం వర్సిటీ విద్యాపరంగానూ,ఆర్థికంగాను సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా వర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్,విసి మనోజ్‌కుమార్ అరోరా,డైరెక్టర్ అనూప్ సింగ్ సూర్యవంశీలతో పాటు తనను గైడ్ చేసిన శ్రీపతి,సుస్మితలకు ధన్యవాదాలు తెలిపారు.యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా మాట్లాడుతూ,తమ వర్సిటి విద్యార్థిని ఒలింపిక్స్‌లో పతకాన్ని భారత్ అందించి అర్జున అవార్డును అందుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు.వివిధ క్రీడాంశాల్లో రాణించే జాతీయ,అంతర్జాతీయ క్రీడాకారులు,అథ్లెట్లకు యూనివర్సిటీ పరంగా సహకారం ఉంటుందన్నారు.స్పోర్ట్స్ డైరెక్టర్ అనూప్ సింగ్ సూర్యవంశీ మాట్లాడుతూ 2024-25 సంవత్సరం కింద స్పోర్ట్స్ కోటాలో అడ్మిషన్లు పొందిన 13మంది విద్యార్థులకు ఈ ఏడాది రూ.70లక్షల నగదు అవార్డులను అందిస్తున్నామన్నారు.పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ తరపున పాల్గొన్న మరో విద్యార్థిని దండి జ్యోతికశ్రీకి రూ.20లక్షల నగదు పారితోషికాన్ని అందిస్తున్నామని అదేవిధంగా జాతీయ స్థాయి పరుగు పోటీల్లో రాణిస్తున్న కుంజా రజితకు రూ.2లక్షలు, రంగోలి స్వాతికి రూ.1లక్ష ,ఎం.శిరీషకు రూ.2.5లక్షలు,బ్యాడ్మింటన్ రాణిస్తున్న సుమైర్ షేక్ కు రూ.1.15లక్షలతో పాటు మిగతా వారందరికీ కలిపి మొత్తం రూ.70లక్షల నగదు పారితోషికాలను రిపబ్లిక్ డే వేడుకల్లో అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా దీప్తి జివాంజి విజయ ప్రస్థానాన్ని తెలియజేస్తూ రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. అనంతరం యూనివర్సిటీలో త్వరలో జరిగే ఉద్గం జాతీయ క్రీడా పోటీల పోస్టర్ను దీప్తి జివాంజి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఐటి మద్రాస్ ప్రొపెసర్ డాక్టర్ శివప్రసాద్, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్,డీన్లు డాక్టర్ టామి,డాక్టర్ వినాయక్, డాక్టర్ భరద్వాజ్,సిఎఫ్ఏవో సుమ,డాక్టర్ విష్ణుపథ్,డైరెక్టర్లు పంకజ్ బల్వేరియా,సిద్దార్థ త్రిపాఠీ,అనిల్ నిగమ్,రేవతి బాలక్రిషన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నమూనాగా వినుకొండ పట్టణాన్ని తీర్చిదిద్దుతాం

### -ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,జనవరి24,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వినుకొండ పట్టణాన్ని అభివృద్ధికి నమూనాగా తీర్చిదిద్దుతామని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం పట్టణ మున్సిపల్ శాఖాధికారులతో సమీక్ష, సమావేశం జీ.వీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ సాధారణ పరిపాలన శాఖ నుంచి రూ.1కోటి 54లక్షలు నిధులు, శాశ్విత తాగునీటి పథకం పునరుద్ధరణకు రూ. 150 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. అంకితభావతంతో అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేసి అభివృద్ధికి దోహదపడాలని చెప్పారు. సీసీ రోడ్లు,



డ్రైన్లు, రహదారుల విస్తరణ, పార్కులు, విద్యుత్ సౌకర్యం, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, ప్రధాన కూడళ్ళ వద్ద సీసీ కెమెరాల ఏరాప్టు తదితర అభివృద్ధి పనులకు నిధులు సక్రమంగా ఖర్చు చేయాలని ఆదేశించారు. అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## విద్యార్థి మృతదేహానికి పోస్టుమార్టం

### -మృతిపై అనుమానాలు ఉన్నాయని తల్లిదండ్రులు ఫిర్యాదుపై కేసు నమోదు

మంగళగిరి,జనవరి 24,ప్రభాతవార్త : కురగల్లు అమృత యూనివర్సిటీలో గురువారం తమిళనాడులోని కన్యాకుమారికి చెందిన కేకె నవదేవ్ అనే విద్యార్థి హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన విధితమే.ఈ కేసులో విద్యార్థి మృతదేహాన్ని శుక్రవారం వారి తల్లిదండ్రులకు అప్పగించారు.ఎయిమ్స్ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం భౌతికకాయాన్ని అప్పగించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు పోలీసులకు రాతపూర్వక ఫిర్యాదు చేశారు.మాకుమార్డు



ఆత్మహత్య చేసుకునే అంత పిరికివాడు కాదని,మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ పోలీసులకు తెలిపినట్లు సమాచారం.సమగ్ర విచారణ జరపాలని ఈ సందర్భంగా కోరారు.దీనిపై ఎస్సై సిహెచ్ వెంకట్ మాట్లాడుతూ కేసులో అన్ని విధాల విచారణ చేపట్టి సూసైట్ నోట్‌ను పరిశీలిస్తున్నామని సమగ్ర విచారణ చేపడతామని పేర్కొన్నారు.

# గుంటూరు వార్త

## 24గంటల్లో అర్జీ పరిశీలన

**గుంటూరు తూర్పు, కార్పోరేషన్ జనవరి 24,ప్రభాతవార్త:** వికలాంగులకు పెట్రోల్ మంజూరుకై దరఖాస్తు చేసుకున్న వారికి 24గంటల్లోనే ధృవీకరణ పత్రాలను అందజేసినట్లు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థలో వికలాంగులైన లబ్ధిదారులకు సర్టిఫికెట్‌ను అందజేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్ అగ్రహానికి చెందిన టి.బాలకృష్ణ స్వయం ఉపాధిచేసుకొంటూ జీవనం సాగిస్తున్నాడు. వికలాంగుల కోటాలో ప్రభుత్వం మంజూరు చేసిన మూడు చక్రాల వాహనానికి పెట్రోల్ మంజూరు కోసం ధృవీకరణ పత్రం కోసం గురువారం దరఖాస్తు చేసుకొన్నారు. సదరు అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి 24గంటల్లోనే అర్జీ దారునికి సర్టిఫికెట్ ఇచ్చామన్నారు. అర్జీ పరిష్కారంలో స్పందించిన ఉపాసెల్ పిఓ రామారావు సేవలను ప్రత్యేకంగా అభినందించారు.



# పల్నాడు జిల్లాలో 39వేల ఇళ్లు మంజూరు చేసాం : మంత్రి పార్థసారథి

**నరసరావుపేట, జనవరి 25 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో మొత్తం 39వేల ఇళ్లు మంజూరు చేసామని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జి.పార్థసారథి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఆయన పర్యటించారు. ఉప్పలపాడు వద్ద ఉన్న జగనన్న కాలనీలో పర్యటించి వారు లబ్దిదారులతో మాట్లాడారు. అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి





మాట్లాడుతూ జిల్లాలో 39వేల ఇళ్లు మంజూరు చేయటంతో పాటు ఇప్పటికే 31వేల ఇళ్లు నిర్మాణాలు ప్రారంభించటం జరిగిందన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద వానికి ఇళ్లు నిర్మించి ఇవ్వటం జరుగుతుందన్నారు. డిసెంబర్ 31నాటికి జిల్లాలో లక్ష్యం మేరకు ఇళ్లు పూర్తి చేయటం జరుగుతుందన్నారు. గతవైకాపా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు నిధులు దారి మళ్లించిందని విమర్శించారు. కేంద్రం ఇచ్చిన నిధులు సైతం ఇవ్వలేదన్నారు. అదే విధంగా దావోస్ పర్యటనకు వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌లు వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకుని రావటం సంతోషంగా ఉందన్నారు. లక్షలాది మంది నిరుద్యోగాలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెట్టుబడులతో ముఖ్యమంత్రి సాధించారని తెలిపారు. గత ప్రభుత్వం ఎన్నో ప్రాజెక్టులను కక్ష్యపూరితంగా మధ్యలో ఆపిందని ఆరోపించారు. పోలవరంతో సహా వాటిని పూర్తి చేసే కార్యక్రమం కూట మి ప్రభుత్వ చేస్తుందని మంత్రి జి పార్థసారథి వివరించారు.

**ఎన్టీఆర్ కాలనీలలో పూర్తి స్థాయి మౌళికవసతులు ...**

ఎన్టీఆర్ కాలనీలుగా జగనన్న కాలనీలకు పేరు మార్పు చేయటం జరిగిందన్నారు. కాలనీలలో మరి కొద్ది నెలలో నివాసితులకు అవసరమైన త్రాగునీరు, రోడ్డు, డ్రైనేజి, విద్యుత్ సౌకర్యం కల్పించటం జరుగుతుందన్నారు. మంత్రి పార్థసారథి రూ.10కోట్ల నిధులు అభివృద్ధికి కేటాయిం చటం సంతోషంగా ఉందన్నారు. గడిచిన 5సంవత్సరాలలో నిలిచిపోయిన గృహనిర్మాణలు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గత టిడిపి హాయంలో నిర్మించిన శివసంజీవ కాలనీ, చంద్రబాబు కాలనీ, బిసి కాలనీ వంటివి ఎంతో అభివృద్ది చెందటం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నివాసితులు తమ సమస్యలను మంత్రి , ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు, ఆర్డివో మధులత, పార్టీ నాయకులు నల్లపాటి రాము, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, వివిధ శాఖలధికారులు పాల్గొన్నారు.

## స్వర్గీయ పరిటాల రవీంద్ర ఆశయసాధనకు కృషి చేయాలి : మంత్రి అనగాని

**రేపల్లె(నిజాంపట్నం), జనవరి 24, ప్రభాతవార్త:** పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు నేనున్నానంటూ అండగా ఉండి ఎంతో సేవ చేసిన స్వర్గీయ పరిటాల రవీంద్ర ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర



రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్‌ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం పరిటాల రవీంద్ర 20వ వర్థంతి సందరభంగా స్థానిక పరిటాల యువసేన కార్యాలయ ఆవరణలో పరిటాల యువసేన అధ్యక్షుడు ధరణికుమార్ ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు పరిటాల రవీంద్ర స్ఫూర్తిదాయకుడన్నారు. రాష్ట్రంలో గొప్పనాయకునిగా ఎదిగాడన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా పరిటాల రవీంద్ర చేసిన సేవలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ ముందుకువచ్చి అండగా ఉండేవాడని ఆయన గుర్తు చేశారు. రక్తదానం మరొకరికి ప్రాణదానమన్నారు. సమయానికి రక్తం అందక ఎంతోమంది గతంలో మరణించారని, రక్తం అవసరం గుర్తించి రక్తదానం చేయటం అభినందనీయమన్నారు. కరోనా సమయంలో, తుఫాలనుల, వరదల సమయంలో పరిటాల రవీంద్ర యువసేన చేసిన సేవలు మరవలేనివన్నారు. రక్తదాతలను పరామర్శించారు. అనంతరం సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపశ్చిమడెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు, గూడపాటి శ్రీనివాసరావు, దండమూడి ధరణికుమార్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### -నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు తూర్పు, కార్పోరేషన్ జనవరి 24,ప్రభాతవార్త:** నగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పని సరిగా పాటించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు



ఆదేశించారు. నగరంలోని ఏటి అగ్రహారం,అంకిరెడ్డిపాలెం, నల్లపాడు, సైనికపురి కాలనీ తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఆయన పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. నగర ప్రజలకు మెరుగైన వసతుల కల్పనకు నగరపాలక సంస్థ విశేషంగా కృషి చేస్తుందన్నారు. డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కాంట్రాక్టర్లు చేసే పనులపై ఇంజనీరింగ్ సిబ్బంది, అధికారులు పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు. కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లింపునకు ముందే నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి మాత్రమే బిల్లులను చెల్లిస్తామన్నారు. నాణ్యత లోపిస్తే సంబంధిత కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెడతామన్నారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయకుండా చూడడమే తమ ముందున్న కర్తవ్యమన్నారు. నగర పౌరులు కూడా నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన పన్నులను చెల్లించి సహకరించాలన్నారు. తొలుత ఏటి అగ్రహారం మస్టర్ పాయింట్‌ను పరిశీలించి కార్మికుల, కార్యదర్శుల హాజరు పట్టీలను తనిఖీ చేశారు. డివిజన్ పరిధిలో నూరుశాతం ఇంటింటి చెత్త సేకరణ, జీరో బ్లాక్ స్పాట్స్, తడిపొడి వ్యర్థాల విభజన జరిగేలా చూడాలన్నారు. కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లు సమన్వయంతో పనిచేసి ఫలితాలను సాధించాలన్నారు. కమిషనర్ వెంట డిఈఈ సతీష్‌కుమార్, ఎఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై దాడికి ప్రయత్నించడం హేయమైన చర్య

**గుంటూరు తూర్పు, కార్పోరేషన్ జనవరి 24,ప్రభాతవార్త:** గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్‌పై దాడికి ప్రయత్నించడం హేయమైన చర్య అని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. గత కొద్ది సంవత్సరాలుగా టిడిపిలో ఉంటూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి కార్యక్రమాలపై రాజీలేని పోరాటం చేసి నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ భరోసా ఇచ్చిన వ్యక్తి నసీర్ అహమ్మద్ అని చెప్పారు. అతి తక్కువ కాలంలోనే పేరు ప్రతిష్టలు సంపాదించిన నసీర్ అహమ్మద్‌కి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గుర్తించి ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. ఇలాంటి వ్యక్తిపై దాడికి ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. నసీర్ అహ ్మద్‌పై ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఇది సరైన విధానం కాదన్నారు. అధికార యంత్రాంగం కూడా నసీర్ అహమ్మద్‌పై దాడికి ప్రయత్నించడాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. దోషులను గుర్తించి,పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. ప్రకటన తెలిపినవారిలో మాజీ కార్పోరేటర్ షేక్ బాషిద్, నాయకులు నూరుద్దీన్, ఇర్షద్ తదితరులున్నారు.

## ఉపాధిహామీ పనుల్లో అవకతవకలు

### -తనిఖీలు చేసిన ఉన్నత స్థాయి అధికారులు

కొల్లిపర,జనవరి 24 ప్రభాతవార్త: ఉపాధిహామీ పనులకు సంబంధించిన మెటీరియల్ కొనుగోలులో అవకతవకలు జరిగాయని ఆరోపణలు



వచ్చాయి.దుగ్గిరాల మండలంలోని తుమ్మపూడి గ్రామానికి చెందిన కూరపాటి చైతన్యకుమారి లోకాయుత్‌లో జిల్లా కలెక్టర్‌కు పిర్యాదులతో స్పందించిన జిల్లా పరిషత్ అధికారులు ఏవో సామ్యూల్‌పాల్,ఎకౌంటెంట్ నాగమల్లీశ్వరరావు శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర,మున్నంగి,తూములూరుకు చేరుకుని 2018-19, 2020-22 కు సంభందించిన రికార్డులు తనిఖీ చేసారు.నాలుగు సంవత్సరాల్లో సుమారు 47 లక్షల రూపాయలు వ్యయం జరిగిందని రికార్డులు పరిశీలించి నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందించనున్నట్లు ఏవో సామ్యూల్‌పాల్ తెలియజేసారు.అప్పట్లో విధులు నిర్వహించిన ఎంపీడీవో విజయాలక్ష్మణ్,ఏపివోలు శివనాగమల్లీశ్వరరావు, విజయకుమార్,నాగరాజు విచారణకు హాజరై రికార్డులను జిల్లా పరిషత్ అధికారులకు అందజేసినట్లు సమాచారం.


పంజాబ్ నేషనల్ బ్యాంక్ విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

CIRCLE SASTRA CENTRE
డి.నెం.9-35, కాపూరి టవర్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. E Mail: cs8332@pnb.co.in

**స్వాధీనత ప్రకటన** (చర / స్థిరాస్తుల కొరకు) (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, విజయవాడ (833200)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12) కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): 1. మెస్సర్స్ శ్రీ బాలాజీ గ్రానైట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీమతి గద్దె భాగ్యలక్ష్మి,** సర్వే నెం.30/8, వేమవరం గ్రామం, బల్లికురవ, ప్రకాశం జిల్లా, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్ - 523301. **2. శ్రీమతి గద్దె భాగ్యలక్ష్మి (ప్రొప్రయిటర్),** భర్త : శ్రీ గద్దె శివ రామకృష్ణ, డి.నెం. 5-604, కృష్ణారెడ్డి డొంక, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522616. **3. శ్రీ గద్దె శివ రామకృష్ణ (హామీదారు),** తండ్రి : వెంకటేశ్వర్లు, డి.నెం.5-604, కృష్ణారెడ్డి డొంక, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522616. **(అకౌంట్ నెం.019500IB00010124)** వారు **తేది.30-10-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.36,77,195.56 పై** (అక్షరాల ముప్పై ఆరు లక్షల డెబ్బై ఏడు వేల నూట తొంభై ఐదు రూపాయల యాభై ఆరు పైసలు మాత్రమే) + **తేది.31.10.2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.05-11-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.23-01-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు బందుమూలముగా తెలియజేయడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది. 30-10-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.36,77,195.56 పై** (అక్షరాల ముప్పై ఆరు లక్షల డెబ్బై ఏడు వేల నూట తొంభై ఐదు రూపాయల యాభై ఆరు పైసలు మాత్రమే) + **తేది.31.10.2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్రాంచ్ ఆఫీసు: స్టేషన్ రోడ్డు, గుంటూరు (019500)** వారి ఛార్జీకి లోబడి వుండునని బందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/ తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

సెక్యూరిటీల వివరములు

**ప్రైమరీ సెక్యూరిటీ : (హైపోథికేషన్‌లో ఉన్న చరాస్తులు):** బ్యాంక్ ఫైనాన్స్ ద్వారా నిర్మించిన/ఇన్‌స్టాల్ చేసిన మెషినరీలు, భవనములతో గల నిర్మాణాలు మరియు సమాన తనఖాలో గల సదరు భూమి నందు నిర్మించిన ప్రతిపాదిత యూనిట్ యావత్తు ఆస్తి.

**కొల్లేటరల్ సెక్యూరిటీ : (తనఖాలోని స్థిరాస్తులు): ఆస్తి నెం.1: శ్రీ గద్దె శివరామ కృష్ణ గారి పేరున గల ఆస్తి (డాక్యుమెంట్ నెం.5264/2018, తేది.06.08.2018 ప్రకారం):** ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, మార్టూరు సబ్ డిస్ట్రిక్ట్, బల్లికురవ మండలం, వేమవరం గ్రామ పంచాయితీ ఏరియా, వేమవరం గ్రామం, వేమవరం గ్రామ డి.నెం.30-8తో గల యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** అమ్మకందారుల నుండి గద్దె శివరామ కృష్ణ గారు కొనుగోలు చేసిన ఆస్తి, **దక్షిణం :** సర్కార్ డొంక, **పడమర :** గోరంట్ల వెంకటేశ్వర్లు గారి భూమి, **ఉత్తరం :** గోరంట్ల పేరయ్య గారి భూమి.

**పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.50 సెంట్లు భూమి, కన్వర్షన్ తరువాత ప్రస్తుతమున్న విస్తీర్ణం 2450 చ॥గు॥ల స్థలం.**

**ఆస్తి నెం.2: శ్రీ గద్దె శివరామ కృష్ణ గారి పేరున గల ఆస్తి (డాక్యుమెంట్ నెం.5265/2018, తేది.06.08.2018 ప్రకారం):** ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, మార్టూరు సబ్ డిస్ట్రిక్ట్, బల్లికురవ మండలం, వేమవరం గ్రామ పంచాయితీ ఏరియా, వేమవరం గ్రామం, వేమవరం గ్రామ డి.నెం.30-8తో గల యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** బన్నాబోయిన జోత్స్న గారి భూమి, **దక్షిణం :** సర్కార్ డొంక, **పడమర :** అమ్మకందారుల నుండి గద్దె శివ రామకృష్ణ గారు కొనుగోలు చేసిన ఆస్తి, **ఉత్తరం :** గోరంట్ల పేరయ్య గారి భూమి.

**పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.44 సెంట్లు భూమి, కన్వర్షన్ తరువాత ప్రస్తుతమున్న విస్తీర్ణం 2129.6 చ॥గు॥ల స్థలం.**

**ఆస్తి నెం.3: శ్రీమతి గద్దె భాగ్యలక్ష్మి గారి పేరున గల ఆస్తి (డాక్యుమెంట్ నెం.7948/2018, తేది.19.11.2018 ప్రకారం):** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, 1వ బ్లాక్, కృష్ణా రెడ్డి నగర్ & ఎన్.టి.ఆర్. కాలనీ, పురుషోత్తమపట్నం గ్రామం, డి.నెం.114, సమీప డోర్ నెం.1-902, చిలకలూరిపేట మున్సిపాలిటీ ఆమోదిత ప్లాన్ ఎల్.పి.నెం.55/96/జి1 ప్రకారం ప్లాట్ నెం.6తో 267.77 చ॥గు॥లు విస్తీర్ణం గల యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.22 లోని స్థలం - 13.10 మీ॥లు, **దక్షిణం :** 33' వెడల్పు రోడ్డు - 18.20 మీ॥లు, **పడమర :** 40' వెడల్పు రోడ్డు - 13.10 మీ॥లు, **ఉత్తరం :** కొనుగోలుదారునికి అమ్మకందారులు అమ్మిన ప్లాట్ నెం.7 స్థలం - 16.00 మీ॥లు.

**పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 267.77 చ॥గు॥లు లేదా 223.85 చ॥మీ॥ల ఖాళీ స్థలం (చిలకలూరిపేట మున్సిపాలిటీ ద్వారా ఆమోదం పొందిన ఎల్.పి.నెం.55/96/జి1 ప్రకారం గల ప్లాట్ నెం.6)**

**ఆస్తి నెం.4: శ్రీ గద్దె శివరామ కృష్ణ , తండ్రి: వెంకటేశ్వర్లు గారి పేరున గల ఆస్తి (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1288/1996, తేది.06.05.1996 ప్రకారం):** గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మండలం, కృష్ణా రెడ్డి డొంక, డైక్ మెన్ నగర్, అసెస్మెంట్ నెం.1020017426, పాత అసెస్మెంట్ నెం.4360, రెవెన్యూ వార్డు నెం.4, బ్లాక్ నెం.5, డోర్ నెం.5-604, పురుషోత్తమపట్నం డి.నెం.102/6 వద్ద 208.50 చ॥గు॥ల విస్తీర్ణం గల భూమి అందు క్రింది అంతస్తు మరియు మొదటి అంతస్తులతో కూడిన ఆర్‌సిసి రూఫ్ భవనం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** గణేశుని పెద్దబ్బాయి గారి భూమి, **దక్షిణం :** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** గద్దె శ్రీనివాసరావు గారి స్థలం, **ఉత్తరం :** అనుమోలు అంజి రెడ్డి & ఆకి వీరభద్రుడు & ఇతరులకు చెందిన భూమి.

**ఆస్తి నెం.5: శ్రీ గద్దె శివరామ కృష్ణ , తండ్రి: వెంకటేశ్వర్లు గారి పేరున గల ఆస్తి (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2227/2011, తేది.11.03.2011 ప్రకారం):** నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, 1వ బ్లాక్, పురుషోత్తమపట్నం గ్రామ డి.నెం.462/ఎ లోని ఎ.9.38 సెంట్ల మొత్తంలో ఎ.0.15 సెంట్లు లేదా ఎ.0.06 హెక్టార్లు విస్తీర్ణం గల శేరి మెట్ట భూమి యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** ఆకి సుబ్బారావు గారి భూమి, **దక్షిణం :** నరసరావుపేట రోడ్డు మార్జిన్, **పడమర :** దేవలమడుగు రథి మరియు ఇతరులకు చెందిన భూమి, **ఉత్తరం :** కత్తి రామ కోటయ్య గారికి చెందిన భూమి.

**పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.15 సెంట్ల శేరి మెట్ట భూమి.**

**ఆస్తి నెం.6: శ్రీ గద్దె శివరామ కృష్ణ , తండ్రి: వెంకటేశ్వర్లు గారి పేరున గల ఆస్తి (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1251/2012, తేది.25.02.2012 ప్రకారం):** నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, 1వ బ్లాక్, పురుషోత్తమపట్నం గ్రామ డి.నెం.469/3, 506/10 లోని ఎ.0.31 సెంట్లు లేదా ఎ.0.125 హెక్టార్లు లేదా 1500.40 చ॥గు॥ల విస్తీర్ణం గల శేరి మెట్ట భూమి యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** మల్లెల శ్రీదేవి గారి భూమి, **దక్షిణం :** గ్రంధి కోటేశ్వరరావు గారి భూమి, **పడమర :** ఆమరేశం విజయసారధి గారి భూమి, **ఉత్తరం :** దేవిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి మరియు ఇతరులకు చెందిన భూమి.

**పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం ఎ.0.31 సెంట్ల శేరి మెట్ట భూమి.**

**ఆస్తి నెం.7: శ్రీమతి గద్దె భాగ్యలక్ష్మి, భర్త : శివ రామకృష్ణ గారి పేరున గల ఆస్తి (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2180/2011, తేది.11.03.2011 ప్రకారం):** నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా పరిధిలో, బ్లాక్ నెం.1, సమీప డోర్ నెం.1-90 మరియు పురుషోత్తమపట్నం గ్రామ డి.నెం.506/24 లోని 484 చ॥గు॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** గోపిదేశి సామ్రాజ్యం గారి స్థలం, **దక్షిణం :** గద్దె శివ రామకృష్ణ గారికి చెందిన స్థలం, **పడమర :** చుండు లలితా దేవి గారికి చెందిన స్థలం, **ఉత్తరం :** గుడి రోడ్డు.

**పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 484 చ॥గు॥ల ఖాళీ భూమి.**

**ఆస్తి నెం.8: శ్రీమతి గద్దె భాగ్యలక్ష్మి, భర్త : శివ రామకృష్ణ గారి పేరున గల ఆస్తి (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3103/2014, తేది.19.06.2014 ప్రకారం):** నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామ పంచాయితీ ఏరియా, గణపవరం గ్రామ డి.నెం.491, వార్డు నెం.9, బ్లాక్ నెం.9, అసెస్మెంట్ నెం.3028, డోర్ నెం.9-1-2, 9-1-1తో 145 చ॥గు॥ల స్థల విస్తీర్ణంలో ఏసిసి జింక్ షీట్ ఇంటితో గల యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** గుత్తి పూర్ణచంద్రరావు గారి స్థలం, **దక్షిణం :** గద్దె శివరామకృష్ణ గారి ఇల్లు, **పడమర :** పంచాయితీ బజారు, **ఉత్తరం :** పంచాయితీ బజారు.

**పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 145 చ॥గు॥లు లేదా 121.8 చ॥మీ॥ల స్థలంలో ఏసిసి జింక్ షీట్ ఇల్లు అన్నీ యాక్ససరీస్‌తో కలదు.**

**ఆస్తి నెం.9: శ్రీ గద్దె శివ రామకృష్ణ గారి పేరున గల ఆస్తి (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2179/2011, తేది.11.03.2011 ప్రకారం):** నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా పరిధిలో, బ్లాక్ నెం.1, వార్డు నెం.1, పురుషోత్తమపట్నం గ్రామ డి.నెం.506/24 లోని 677.6 చ॥గు॥లు లేదా 569.18 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** గోపిదేశి సామ్రాజ్యం గారి భూమి, **దక్షిణం :** బంటూరి మహాలక్ష్మమ్మ గారు ఇతరులకు అమ్మిన భూమి, **పడమర :** చుండు లలితా దేవి గారికి చెందిన భూమి, **ఉత్తరం :** గద్దె భాగ్యలక్ష్మి గారికి చెందిన భూమి.

**పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 677.6 చ॥గు॥లు లేదా 569.18 చ॥మీ॥ల ఖాళీ స్థలం మాత్రమే.**

**ఆస్తి నెం.10: శ్రీ గద్దె శివ రామకృష్ణ గారి పేరున గల ఆస్తి (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.6536/2013, తేది.21.12.2013 ప్రకారం):** నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామ పంచాయితీ, గణపవరం గ్రామ డి.నెం.491, పాత డోర్ నెం.9-12-1, కొత్త డోర్ నెం. 9-1-2తో 242 చ॥గు॥లు లేదా 203.28 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో జింక్ షీట్ షెడ్‌తో గల యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** గుత్తి పూర్ణచంద్రరావు గారి భూమి, **దక్షిణం :** కె. మల్లికార్జునరావు గారి భూమి, **పడమర :** పంచాయితీ బజారు, **ఉత్తరం :** పెదపల్లి రాజకుమార్ & ఇతరులకు చెందిన భూమి.

**పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 242 చ॥గు॥ల స్థలం మరియు అందు గల నిర్మాణాలు.**

**పైన తెలిపిన ఆస్తి నెం.5 మరియు ఆస్తి నెం.6 ఆస్తులు వ్యవసాయ భూములు కాబట్టి, SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 31 ప్రకారం SARFAESI చట్టం వర్తించదు.**

పైన తెలిపిన ఆస్తి నెం.4 నుండి ఆస్తి నెం.10 వరకు ఉన్న ఆస్తులు మొదట మెస్సర్స్ సాయి పూర్ణాకాష్ కాటన్ ట్రేడర్స్‌లో తనఖా పెట్టబడ్డాయి మరియు తరువాత మెస్సర్స్ శ్రీ బాలాజీ గ్రానైట్స్‌కు మంజూరు చేయబడిన సౌకర్యాలను పొందేందుకు పొడిగించబడ్డాయి.

తేది : 23-01-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : పురుషోత్తమపట్నం, గణపవరం, వేమవరం పంజాబ్ నేషనల్ బ్యాంక్

# గ్రామీణంలో సాహిత్య అకాడమి, వేదిక పరిషత్తుల సమ్మేళనం

## -హాజరు కానున్న ప్రముఖులు,ప్రముఖ అధ్యాపకులు,విద్యార్థులు -26న జాతీయ సదస్సుకు సర్వం సిద్ధం

**యడ్లపాడు, జనవరి 24, ప్రభాతవార్త :** జాతీయ స్థాయి తరహాలో ఓ గ్రామీణ ప్రాంతంలో సాహితీ రంగ ప్రముఖులు, తెలుగు నాటకరంగ ఉద్దండులు, మేధావులు, సాహిత్య పురస్కార గ్రహీతలు వంటి వారు ఈ నెల 26వ తేదీన యడ్లపాడు గ్రామంలో జాతీయస్థాయి తెలుగు నాటక రంగం-స్త్రీ వాదంపై తమ కలాలతో, గళాలతో జనచైతన్యం చేసేందుకు రంగం సిద్ధం అవుతుంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల వేదిక(తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళనం)అధ్యక్షుడు ముత్తవరపు సురేష్‌బాబు అధ్యక్షతన రూపుదిద్దుకుంటుంది. 26వ తేదీ ఉదయం 10గంటలకు స్థానిక వేదిక కార్యాలయంలో కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఉదయం 11.30 ప్రారంభ సభ తదుపరి 11.45నుండి మధ్యాహ్నం ఒంటి గంటవరకు మొదటి సదస్సు, అనంతరం మధ్యాహ్నం 2గంటల నుండి 4గంటలకు రెండవ సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సులకు విచ్చేసే ప్రముఖుల వివరాలు ఈవిధంగా ఉన్నాయి.

**కథ, నవల రచయిత్రి ఓల్గా :** ఆధునిక తెలుగు సాహిత్యంలో స్త్రీవాదానికి బలమైన పునాదులు వేసిన రచయిత్రులలో ఓల్గా ప్రముఖులు. స్వేచ్ఛ, తోడు వంటి నవలలతో పాటు స్త్రీ వాదాన్ని ప్రతిబింబించే వందలాది కథలను రచించారు. ఆధునిక సాహిత్య వికాసానికి చేసిన కృషికి గుర్తింపుగా పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఓల్గాకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.

**నల్లూరి రుక్మిణి :** ఎన్నో సామాజిక ఉద్యమాలలో పాల్గొన్న రుక్మిణి మేరుపు, నెగడు, జ్ఞానం, అంచెలెరిగిన వంటి నవలలతో పాటు వందలాది వ్యాసాలను రచించారు. స్త్రీవాద నేపథ్యంలో సాహిత్య కృషిచేస్తున్నారు. వృత్తి రీత్యా న్యాయ వాది.

**డాక్టర్ నిభానుపూడి సుబ్బరాజు :** రంగస్థల నటిగా వందలాదివిద్యానాటకాలను ప్రదర్శించారు. సురభి నాటక రంగంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. తెలుగు నాటకరంగంపై వందలాది వ్యాసాలను రచించారు. తెలుగు పద్యనాటకంపై అనేక జాతీయ సదస్సుల్లో పత్ర సమర్పణ చేశారు. ప్రస్తుతం తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తున్నారు.

**డాక్టర్ జె కనదుర్గ :** తెలుగు అధ్యాపకురాలిగా, ప్రిన్సిపాల్‌గా సుదీర్ఘ కాలం వ్యవహరించారు. సింహాసన ద్వాత్రింశక తెలుగు కథాకావ్యాలలో మహిళల జీవన చిత్రణ వంటి అంశాలపై పరిశోధనా చేశారు. అనేక గ్రంథాలను వ్యాస సంకలనాలను రచించారు. స్త్రీవాదంపై సాధికారికత గల ఎన్నో గ్రంథాలను రచించారు.

**పి ఏ దేవి :** 20కి పైగా రంగస్థల ఆధునిక వీధి నాటికలను రచించడమే కాకుండా దర్శకత్వం వహించారు. సామాజిక విశ్లేషకురాలిగా గుర్తింపును పొందారు. అనేక జాతీయ, అంతర్జాతీయ నాటకోత్సవాలు, సదస్సుల్లో పాల్గొని ప్రసంగించారు.

**అంబటి మురళీకృష్ణ :** తెలుగు, సాహిత్యం, నాటక విశ్లేషకులుగా గుర్తింపును సాధించారు. బాబ్జి వివేక్ సంస్థ ద్వారా వందలాది సాహిత్య సభలను నిర్వహించారు. అనేక గ్రంథాలను ముద్రించటం జరిగింది. అనేక నాటక పరిషత్తులకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు.

**కందిమళ్ళ సాంబశివరావు :** నాటక రచయిత, పరిశోధకునిగా గుర్తింపు పొందినారు. 17నాటకాలు, నాటికలను రచించటం జరిగింది. తెలుగు నాటక రంగం నూతన ధోరణలు, ప్రయోగాలు, గుంటూరు జిల్లా నాటక రంగ చరిత్ర వంటి అంశాలపై పరిశోధన నిర్వహించారు. నాటక రంగాపై 10 గ్రంథాల వరకు రచించటం జరిగింది.

**వల్లూరు శివప్రసాద్ :** హంసధ్వని, వానప్రస్థం, మట్టి మనిషి, ఏకాకి నేక, చప్పుడు వంటి 30కి పైగా నాటకాలు, నాటికలను రచించి పరిషత్తుల్లో 200పైగా ఉత్తమ రచయిత్రి పురస్కారాలను పొందారు. 100కు పైగా నాటకాలు, నాటికలను ఏడు సంకలనాలుగా ముద్రించి నాటక సాహిత్యానికి మహోపకారం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘ ప్రధాన కార్యదర్శిగా సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యులుగా వ్యవహరిస్తున్నారు.

**పిన్నమనేని మృత్యుంజయరావు :** అనగనగా, రాతిలో తేమ, అస్తికలు, కర్ణపతనం, గురితప్పిన వేట, అసత్యం వంటి నాటికలతో పాటు అన వంటి నవలలను రచించారు. వీరు ఎన్నో కథలను, వర్తమాన నాటక రంగంలో రచయితగా గుర్తింపు పొందారు.

**సిహెచ్ సుశీలమ్మ :** తెలుగు అధ్యాపకురాలిగా, ప్రిన్సిపాల్‌గా సుదీర్ఘకాలం పనిచేసిన డాక్టర్ సుశీలమ్మ ముళ్ళపూడి వెంకట రమణ రచనలపై పరిశోధన చేసి పిహెచ్‌డి పొందారు.





**ముత్తవరపు సురేష్‌బాబు :** నాటక రంగాలలో సుమారు 30 సేవలందించుటయు, వివిధ రకాల విభిన్న పాత్రలలో తన నటనా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కళలు, సేవారంగం మరియు ఆధునిక వ్యవసాయ విధానాలలో డాక్టరేట్ పొందారు. అనేక సేవాకార్య ప్రముఖులు, ధార్మిక కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు, నాటక రంగ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించటమే కాకుండా స్వగ్రామం లో నేటికి నాటక రంగాన్ని నిర్వహించుతూ తనదైన శైలిలో ముందుకు పోతున్నారు. నేడు మహానగరాలలోనే నిర్వహించే కేంద్ర సాహిత్య అకాడమీ సదస్సులను గ్రామీణ ప్రాంత వాసులకు తెలియజేయాలన్న లక్ష్యంతో తన భుజస్కంధాలపై భారాన్ని మోస్తూ నిష్ణాతులైన వివిధ రంగాల వారిని అహ్వానిస్తూ భారీ సదస్సు నిర్వహణకు తోడ్పడు తున్నారు ముత్తవరపు సురేష్‌బాబు. వీరికి స్థానికుల సహాయ సహకారాలు అందిస్తున్నారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం



**వినుకొండ, జనవరి24, ప్రభాతవార్త:** జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నందు నియోజకవర్గంలోని మండల తహశీల్దార్లు, మండల సర్వేయర్లుతో, వ్యవసాయాధి కారులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. రైతుల నుండి ధాన్యం సేకరణపై చర్చించారు. పట్టణంలోని పలు రైస్‌మిల్లులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో మాధవిలత, ఐదు మండలాల తహశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకటరావమ్మకు అభినందనలు



**వినుకొండ, జనవరి24, ప్రభాతవార్త:** స్థానిక పురపాలక సంఘంలో టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటరావమ్మ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్ ఆమెను అభినందించారు. పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.

## ఎంఈవో కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం



**నూజెండ్ల, జనవరి24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నూజెండ్లలోని ఎంఈవో కార్యాలయంలో మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. పాఠశాలల అభివృద్ధి ప్రణాళిక, ఆవాస విద్యా ప్రణాళికలపై శిక్షణ అందించారు. కార్యక్రమానికి పల్నాడు జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ వరదా సుబ్బారావు హాజరయ్యారు. ప్రతి పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యను యుడైజ్ ప్రకారం సరి చూసుకోవాలని సూచించారు. సమావేశంలో ఏఎల్ఎస్సీ శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి రవిచంద్ర వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూజెండ్ల మండల సర్వసభ్య సమావేశం




**నూజెండ్ల, జనవరి24, ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపిపి మేడం జయరామిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపిడివో ఉమాదేవి తెలియజేశారు. సమావేశంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 26న శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



**వినుకొండ, జనవరి24, ప్రభాతవార్త:** ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు స్థాపించిన శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం ఈ నెల 26 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్థానిక జూనియర్ కాలేజి క్రీడా మైదానం నందు ఏర్పాటు చేయడం జరిగిందని ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ జీ.వీ రమణారావు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ప్రాంగణంలోని ఏర్పాట్లు పరిశీలించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. 26 ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరంలో గుంటూరు శంకరకంటి వైద్య బృందంచే కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



**ఈపూరు, జనవరి24, ప్రభాతవార్త:** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వనికుంట గ్రామంలో ఉచిత పశు వైద్యశిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న పశువైద్యాధికారి వి.గోపాల్‌నాయక్ పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ శిబిరాల నందు చూడి పరీక్షలు ఎదరాని పవువులకు చికిత్స, గొర్రెలకు మేకలకు, దూడలకు ఎద్దులకు, గేదెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందని రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

## ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు ఎంతో అవసరం



నిజాంపట్నం, జనవరి 24, ప్రభాతవార్తః దేశంలో నివశిస్తున్న ప్రతి ఒక్కరికీ ఆధార్‌కార్డు తప్పక ఉండాలని ఎంపిడిఓ నాగలక్ష్మీ అన్నారు. శుక్రవారం మండలంలోని నిజాంపట్నం, అడవులదీవిలలో ఏర్పాటు చేసిన జిఎస్‌డబ్ల్యుఎస్ ఆధార్ మొబైల్ క్యాంప్‌లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఆధార్ తప్పనిసరి అన్నారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయించుకుని ఆధార్‌కార్డు పొందాలని ఆమె సూచించారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి



**నిజాంపట్నం, జనవరి 24, ప్రభాతవార్తః** మండలంలోని పట్టపువారిపాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న డి శేషగిరిరావు(55) శుక్రవారం ఉదయం గుండెపోటుతో రేపల్లెలోని ఆయన స్వగృహంలో మరణించారని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని కొమరవోలు, నిజాంపట్నంలలోని మండల పరిషత్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేశారని ఆయన తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారని తెలిపారు. శేషరిగిరావు మృతదేహానికి యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా, మండల ప్రతినిధులు పూలమాలలువేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి యుటిఎఫ్ తరపున సంతాపం, సానుభూతి తెలియజేశారు.

## ఉచిత పశువైద్యశిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**నిజాంపట్నం, జనవరి 24, ప్రభాతవార్తః** పాడి పశుపోషకుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్యశిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని కూచినపూడి పశువైద్యశాల డాక్టర్ హేమప్రియ అన్నారు. శుక్రవారం మండలంలోని గరువుపాలెంలో పశుసంవర్ధక శాఖ ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్యశిభిరంలో ఆమె వైద్యసేవలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పడ్డ దూడల నిర్వహణలో రైతులందరూ శాస్త్రీయ పద్దతులు పాటించాలన్నారు. చలికాలంలో గేదెలు ఎక్కువగా ఎదకు వస్తాయని, ఈ సమయంలో కట్టిస్తే త్వరగా చూడి నిలబడుతుందని తెలిపారు. పెయ్యదూడల వీర్యం ప్రతి వైద్యశాలలో అందుబాటులో ఉందన్నారు.

## విసిల నియామక నిబంధనలు మార్చటం నిరంకుశ చర్య

గుంటూరు కల్చరల్, జనవరి 24, ప్రభాతవార్త : వైస్ చాన్సలర్ల నియామకంపై గవర్నర్లకు పూర్తి అధికారం కల్పిస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ జారీ చేసిన డ్రాఫ్టునోటిఫికేషన్ రాష్ట్రాల హక్కులకు పాతరవేయడానికే అని అవగాహన సంస్థ ఖండిస్తుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా ఊహించడానికి కూడ సాధ్యం కాని మార్పులను కేంద్రప్రభుత్వం తలపెట్టిందని వాటిల్లో ముఖ్యమైంది వైస్ చాన్సలర్ల నియామక నిబంధనలకు పూర్తిగా మార్చుడానికి ప్రతిపాదించడం ఒకటని అవగాహన సంస్థ తెలియజేస్తుంది. కేరళ, తమిళనాడు రాష్ట్రాలతోపాటు మిగతా రాష్ట్రాలు కూడా ఈ ముసాయిదా ను వ్యతిరేకించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తిచేస్తుంది.

## క్విజ్ పోటీలలో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సాదించిన విద్యార్థినులు



**యడ్లపాడు, జనవరి 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండవీడు గ్రామంలో ఉన్న పిఎమ్ శ్రీ ఎంపియూపిఎస్ పాఠశాల విద్యార్దులు క్విజ్ పోటీలలో ప్రథమ స్దానం సాదించటం జరిగిందని పాఠశాల హెచ్ శ్రీనివాసరావు తెలిపారు. అయన వివరిస్తూ అంధ్రప్రదేశ్ రాష్ట్ర స్దాయిలో రాష్ట్ర ప్రభుత్వము 24వ తేది శుక్రవారం విజయవాడలోని పోరంకి మురళీ రిసార్ట్స్ నందు క్విజ్ పోటీలను నిర్వహించటం జరిగిందని ఇందులో కె జ్యోత్స, ఎల్ స్వాతి 8వ తరగతి, ఎమ్ఎస్‌వి అలీ చరణ్ 7వ తరగతి అభ్యసించు వీరు పొల్గొనగా రాష్ట్ర స్దాయిలో ప్రథమ స్దానంలో నిల్చారని, తదుపరి జాతీయ స్దాయిలో ఢిల్లీలో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విజేతలైన విద్యార్దులను గ్రామ సర్పంచ్ యూనిస్, ఎస్ఎమ్‌సీ సభ్యులు, ఎంఇవో ఎమ్‌వి నాగరత్నం, అరుణకుమారీలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలపటం జరిగింది.

## పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమం




**యడ్లపాడు, జనవరి 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని యడ్లపాడు, తిమ్మాపురం గ్రామాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నరేంద్ర సువర్ణకుమారి ఫౌండేషన్ అధ్వర్యంలో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా బాలికలకు లింగ సమానత్వం కోసం వాదిస్తూ భారత దేశంలో బాలికలు ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లను దృష్టిలో ఉంచుతుందని, జాతీయ బాలికా దినోత్సవం యొక్క లక్ష్యాలు, చరిత్ర మరియు ప్రాముఖ్యం గురించి తెలుసు కోవడానికి చదవాల్సిన అవసరం ఉందని, లింగ వివక్షత, విద్య మరియు అరోగ్యం వంటి సమస్యలపై దృష్టి సారించి బాలికల హక్కులను జరుపుకోవడానికి మరియు ప్రోత్సహించడానికి భారత దేశంలో ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటామని సంస్ద నిర్వాహకురాలు నరేంద్ర స్వర్ణకుమారి పేర్కొన్నారు. కార్యక్రమంలో అయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్దినులు పాల్గొన్నారు.

## కామర్స్ విభాగంలో జాతీయ సదస్సు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 24, ప్రభాతవార్త : వర్సిటీలోని కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో యుజిసి సహకారంతో రెండురోజుల జాతీయసదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్ ఆచార్య ఆర్.శివరామ్ ప్రసాద్ తెలిపారు. "అడ్వాన్సెస్ ఇన్ బిజినెస్ ఎనలిటిక్స్ అండ్ ఇంటెలిజెన్స్" అనే అంశంపై ఫిబ్రవరి 14,15 తేదీల్లో ఈ సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు సదస్సు బ్రోచర్‌ను శుక్రవారం విసి ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి, రిజిస్ట్రార్‌ఆచార్య జి.సింహాచలం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్ తదితరలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివరామ్ ప్రసాద్ మాట్లాడుతూ సదస్సు నిర్వహణకు పరిశోధన పత్రాలను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, విదేశీయులు, తమ పరిశోధనా పత్రాలను ఫిబ్రవరి 10వ తేదీలోగా పంపాలని సూచించారు. ఈ సందర్భంలో దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి. వెంకటేశ్వర్లు, విభాగం అధ్యాప కులు డాక్టర్ కనకదుర్గ, డాక్టర్ విష్ణు, డాక్టర్ చంద్ర భాను, డాక్టర్ రఫీ, విభాగం ఉద్యోగులు థెరిస్సా బాబు, పాల్గొన్నారు.

## వర్సిటీలో క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 24, ప్రభాతవార్త :** వర్సిటీలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటంతో కూడిన క్యాలెండర్ వైస్ చాన్సలర్ ఆచార్య గంగాధరరావు శుక్రవారం ఆవిష్కరించారు. దినసరి ఉద్యోగుల సంఘం వైస్‌ప్రెసిడెంట్ బురదగుంట రత్తయ్య ఆధ్వర్యంలో రూపొందించిన ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరణ సందర్భాన్ని ఉద్దేశించి విసి మాట్లాడుతూ అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని క్యాలెండర్ తయారు చేయించడం హర్షణీయమన్నారు. అంబేడ్కర్ సూచించిన మార్గంలో పయనించేలా ఉద్యోగులందరూ కలసికట్టుగా అంకితభావంతో పనిచేసి యూనివర్సిటీ అభివృద్ధికి పాటుపడాలనికోరారు. కార్యక్రమంలో రెక్టార్ అచార్య రత్నషీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఆచార్య లింగరాజు, ఆచార్యబ్రహ్మాజీరావు, అంబేడ్కర్ చైర్ విభాగాధిపతి ఆచార్య వై.అశోక్‌కుమార్ , డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు, డిస్టెన్స్ ఎగ్జామ్స్ కోఆర్డినేటర్ ఆచార్య రామచంద్రన్, కామర్స్ విభాగాధిపతి ఆచార్య శివరామ్ ప్రసాద్, ఉద్యోగ సంఘ నాయకులు ఎడ్లూరి రాధాకృష్ణ, వికాసా అధ్యక్షుడు జవ్వాజి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి నేలపాటి నాగేశ్వరరావు, డిప్యూటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, వికాస నాయకులు పి.నాగరాజు, శశి, దినసరి ఉద్యోగ నాయకులు, నేలపాటి రమేష్, నంబూరు థెరిస్సా బాబు, నంబూరు వెంకటేశ్వరరావు, ఎస్ఎస్‌రాజు, డాక్టర్ వి.శ్రీనివాస్, మహిళా ఉద్యోగులు అన్నామని, టిఎన్‌టియుసి నాయకులు కోడూరు కనకరాజు, మేక ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో అసాధారణ వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్

**గుంటూరు కల్చరల్, జనవరి 24, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఒక అసాధారణ వ్యక్తి అని ఆచరణలో ఆయన చూపించిన ధైర్యం సాధించిన విజయాలు 20వ శతాబ్ధపు భారతదేశ ముఖచిత్రంపై ఆయన్ను అపూర వ్యక్తిగా ఆవిష్కరిస్తాయని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు. స్థానిక కొత్తపేట కూడలిలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఆమహానేత జయంతి కార్యక్రమాన్ని అవగాహన సంస్థ సభ్యులు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ జైహింద్ నినాదంతో భారత జాతిని ఏకం చేసిన మహానీయుడు నేతాజీ అని భారత దేశాన్ని బ్రిటిషు పాలననుండి విముక్తి చేయడానికి తనదైన పంథాలో యుక్తితో, శక్తితో తన సంపూర్ణ జీవితాన్ని దేశమాతకు అర్పించిన గొప్పధీరుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. తొలుత నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యులు ఆర్.వెంకటరత్నం, భావన్నారాయణ, ఆర్టీసీ పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ ఎల్.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భారత రత్న కర్పూరీ ఠాకూర్‌కు ఘన నివాళులు

**మంగళగిరి, జనవరి 24, ప్రభాతవార్త :** వెనుకబడిన తరగతుల నాయిబ్రాహ్మణ కులానికి చెందిన అతి సాధారణ కుటుంబంలో పుట్టి, అంచెలంచెలుగా ఎదిగి, రెండుసార్లు బీహార్ ముఖ్యమంత్రిగా పనిచేసి, భారత అత్యున్నత పురస్కారమైన భారతరత్న ను పొందిన, పేదలు, బడుగుల ఆరాధ్యదైవం "కర్పూరి ఠాకూర్"కు ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు ఘన నివాళులర్పించారు. 1924జనవరి 24 కర్పూరి ఠాగూర్ జయంతి వేడుకలు సందర్భంగా స్థానిక మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, పలువురు బిసి నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేశన మాట్లాడుతూ, కర్పూరి ఠాగూర్ బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లా, నేటి కర్పూరి గ్రామంలో 1924 జనవరి 24న గోకుల్ ఠాకూర్ - రామ్ దులారి దేవి దంపతులకు జన్మించారన్నారు. మహాత్మాగాంధీ చే ప్రభావితుడైన ఆయన తొలుత విద్యార్థి నాయకునిగా ఆలిండియా స్టూడెంట్స్ ఫెడరేషన్‌లో చేరి, క్విట్‌ఇండియా వంటి అనేక స్వాతంత్ర్యోధ్యమాల్లో పాల్గొని, 26నెలల పాటు జైలు జీవితం అనుభవించారన్నారు. 1952లో తొలిసారిగా సోషలిస్టు పార్టీ అభ్యర్థిగా తాజ్పూర్ నియోజకవర్గం నుండి విధానసభ సభ్యునిగా ఎన్నికై, ఆపై రాజకీయాల్లో వెనుదిరిగి చూడకుంటా పలుమార్లు ఎమ్మెల్యే, ఎంపి, బీహార్ రాష్ట్ర మంత్రి, ఉప ముఖ్యమంత్రి, రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు.



ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 2024లో అత్యున్నత పురస్కారమైన "భారతరత్న"ను ప్రకటించడం, పేదలు, బడుగులైన అణగారిన వర్గాల ప్రజలందరూ హర్షిస్తున్నారు. "భారతరత్న కర్పూరి ఠాకూర్" ఆశయాల లక్ష్యసాధనకు ప్రజలంతా సమైక్యంగా కృషి చేయాలని శంకరరావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ సెక్రటరీ కోలా అశోక్, నాయిబ్రహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మలాక్పురం కనకారావు, కార్యనిర్వాహక అధ్యక్షులు కొమ్మవరపు భానుప్రసాద్, ప్రధాన కార్యదర్శి అన్నవరపు బ్రహ్మయ్య, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## భారత మొదటి ప్రధానమంత్రికి అవమానం



**తాడేపల్లి, జనవరి 24, ప్రభాతవార్త :** భారత మొదటి ప్రధానమంత్రికి అవమానం జరిగింది. నెహ్రు బొమ్మ సెంటర్లో నెహ్రు లేడు. తలలేని నెహ్రు విగ్రహం, నెహ్రు బొమ్మ సెంటర్లో..ఇది ఎక్కడో కాదు రాజధాని ముఖద్వారం తాడేపల్లిలో..సాక్షాత్తు ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి నివాసం ఉంటున్న ప్రాంతం, నిరంతరం ప్రజలు, అధికారులు, విఐపీలు తిరిగే ప్రాంతం, కానీ ఈ విగ్రహం గురించి ఇంతవరకు ఏ అధికారులు పట్టించుకోలేదు. గత కొంతకాలంగా తలలేని నెహ్రు విగ్రహం కళ్ళెదుటే ఉన్నా అధికారులు ఇంత నిర్లక్ష్యమా..? స్వాతంత్ర సమరయోధుల్లో ముఖ్యపాత్ర పోషించిన పండిట్ జవహర్ లాల్ నెహ్రు గురించి పాఠ్యపుస్తకాల్లో కథలుగా చెప్పుకోవడమేనా..? జయంతులు వర్ధంతులకు మాత్రమే గుర్తుకు వస్తారా నెహ్రూ ..మరెందుకు ఈ నిర్లక్ష్యం...ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరచి స్పందిస్తారా ఇంకా నిద్రమత్తులోనే ఉంటారా...?

## 26న అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, జనవరి 24, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 15సంవత్సరాల నుండి ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం హర్ట్ ఎటాక్, ఇతర గుండెజబ్బుల పై సమగ్ర అవగాహన సభ జరగనుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. సంస్థ కార్యాలయంలో జనవరి 26వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు జరిగే ఆరోగ్యసభకు ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ నూతక్కి విజయలక్ష్మీ ప్రధానవక్తగా పాల్గొంటారన్నారు. ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తిచేస్తుంది.

## బీఎల్‌వోలకు సమీక్షా సమావేశం



**గురజాల, జనవరి 24 ప్రభాతవార్తః** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలో మున్సిపల్ చైర్మన్ శివన్నారాయణ, తహసీల్దార్ నరేష్‌లు బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వో)తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించాల్సిన విధి విధానాలపై వివరించారు. క్యాప్, టీషర్ట్, బ్యాడ్జీ, సర్టిఫికెట్లను బీఎల్‌వోలకు అందించారు.

## గార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో కస్తూరిబా పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం

**నాదెండ్ల, జనవరి24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్లలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో శుక్రవారం స్థానిక జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎజిపి దాసరి చిట్టిబాబు పాల్గొని మాట్లాడుతూ బాలికలను కాపాడుకోవడం సమాజ భాధ్యత అని అన్నారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం, కాపాడుకుందాం అని వివరించారు. బాలికలకు ప్రత్యేక హక్కులు ఉన్నాయని అన్నారు. వాటితో పాటు భాద్యతలు కూడా ఉన్నాయని అన్నారు. ఆడపిల్ల చదువు ఇంటికి మాత్రమేకాదని, సమాజానికే వెలుగు అని తెలిపారు. దీనిలో బాగంగా జనవిజ్ఞాన వేదిక ప్రచురించిన ఎదిగే ఆడపిల్ల- ఏమి తెలుసుకోవాలి అనే పుస్తకాలను బాలికలకు ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో గార్డ్స్ ఉపాధ్యక్షుడు గేరా యాకోబు, కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, సభ్యులు వడ్డాన చంద్రం, జెవివి రాష్ట్ర కార్యదర్శి దార్ల బుజ్జిబాబు, ధూళిపాళ శ్రీనివాసరావు, షేక్ బాజీలతో పాటు పాఠశాల ఇన్‌చార్జి ప్రత్యేక అధికారిణి రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**విజయపురిసౌత్, జనవరి 24 ప్రభాతవార్త:** ముక్కు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న 14 ఏళ్ల బాలికకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.40 వేల చెక్కును మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం అందజేశారు. స్థానిక విజయపురిసౌత్‌కు చెందిన తెలుగుదేశం కార్యకర్త పెంటబోయిన నూకరాజు కుమార్తె స్నేహిత గత కొంతకాలంగా సైనస్ ముక్కు సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.40 వేలు చెక్కును బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా నూకరాజు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.బసివిరెడ్డి, పి.సత్తిబాబు, మత్స్యకారుల సంఘం ఉపాధ్యక్షులు ఎరిపల్లి నరసింహులు, గుండాల శ్రీనివాసరావు, బాలస్వామి, పవన్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ యం కమలాకర్ మృతి



**నాదెండ్ల,జనవరి24,ప్రభాతవార్త:** గణపవరం శివస్వాతి టెక్స్‌టైల్ మిల్లులో స్టోర్స్ మేనేజర్‌గా పనిచేస్తున్న యం కమలాకర్ బుధవారం ద్విచక్రవాహనంపై చిలకలూరిపేట పట్టణంలో వెళుతుండగా ఆరంజ్ షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో కమలాకర్ తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం అతనిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# గాంధీక్లబ్ ఆధ్వర్యంలో 26న పలువురు ప్రముఖులకు సత్కారం

**చిలకలూరిపేట,జనవరి24,ప్రభాతవార్త:** గాంధిక్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఈనెల 26వతేది ఉదయం పట్టణంలోని మహాత్మాగాంధి విగ్రహం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు గాంధిక్లబ్ చైర్మన్ ఘంటసాల బంగారుబాబు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, పల్నాడుజిల్లా బిజెపి అధ్యక్షులు ఏలూరి శశికుమార్, హైకోర్టు న్యాయవాది దగ్గుబాటి వెంకటేశ్వరరావులు పాల్గొంటారని డైరక్టర్లు ఘంటసాల దినేష్ గుప్తా, పసుమర్తి వెంకట సత్యనారాయణ, మురికిపూడి రమేష్, మల్లెల శివనాగేశ్వరరావుల తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులను సత్కరించనున్నట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణతో పాటు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు.

# శివకోటి మృతి బాధాకరం

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



**పొన్నూరు, జనవరి 24,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాచవరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు నిమ్మకూరి ఉమామహేశ్వరరావు తండ్రి అయిన శివకోటి మృతి చాలా బాధాకరమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. శివకోటి మృతి వార్త విన్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ మాచవరం వెళ్ళి శివకోటి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిమ్మకూరి ఉమామహేశ్వరరావుకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే నరే ంద్ర వెంట రైతువిభాగం ప్రధానకార్యదర్శి బొర్రు రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, చలమశెట్టి సీతారామయ్య తదితరులున్నారు.

# 18వ రోజుకు చేరిన న్యాయవాదుల రిలే దీక్షలు



**పొన్నూరు, జనవరి 24,ప్రభాతవార్త:** న్యాయం జరిగే వరకు ఉద్యమిస్తామని బార్ అసోసియేషన్ నాయకులు స్పష్టం చేశారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు శుక్రవారానికి 18వ రోజుకు చేరాయి. న్యాయవాదులు వెంకటప్పయ్య, బాషా దీక్ష చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి న్యాయవాదులకు న్యాయం జరిగేవిధంగా చూడాలని డిమాండ్ చేశారు. న్యాయవాది బేతాళ ప్రకాశరావుపై అక్రమంగా దాడి చేసిన సిఐ, ఎస్సై, వైద్యుడిని తక్షణమే విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగేందుకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు. వీరికి మద్దతుగా న్యాయవాదులు, న్యాయవాది గుమాస్తాల సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రూ.7.02లక్షల విరాళం అందజేత




**పొన్నూరు, జనవరి 24,ప్రభాతవార్త:** పాడిపరిశ్రమాభివృద్ధికి సంగం డెయిరీ, పేద ప్రజలకు అతి తక్కువ ఫీజుతో వైద్య సేవలు అందిస్తున్న ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి మెమోరియల్ ట్రస్ట్‌కు సంగం డెయిరీ పాలకవర్గం సభ్యులు రూ.7,02,000ల చెక్కును నరేంద్రకుమార్ చేతుల మీదుగా ట్రస్ట్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ సంగం డెయిరీ, ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను మెచ్చి పాలక వర్గం సభ్యులు విరాళం అందించడం వారి ఉదారతకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు ట్రస్ట్ సేవలను కొనియాడారు. రానున్న కాలంలో ట్రస్ట్ సేవలు విస్తృతపరచాలని సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ ధూళిపాళ్ళ జ్యోతిర్మయి, డైరెక్టర్ బొర్రు రామారావు, పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# మండల సమాఖ్య అధ్యక్షురాలుగా వెంకటేశ్వరమ్మ ఏకగ్రీవం




**అమృతలూరు, జనవరి 24, ప్రభాతవార్త:** అమృతలూరు మండల సమాఖ్య అధ్యక్షురాలుగా కందుకూరి వెంకటేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు ఏన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో మండలంలో 30 గ్రామ సంఘాలకు గాను 24గ్రామ సంఘాల ప్రతినిధులు హాజరై వెంకటేశ్వరమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సమాఖ్య నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన వెంకటేశ్వరమ్మకు ఏపిఎం ఎస్‌పి రాంబాబు, సిసిలు, కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు.

# రైతు ఉత్పత్తిదారులకు బిఓడి సమావేశం



**అమృతలూరు, జనవరి 24, ప్రభాతవార్త:** మండలంలో స్వయం సహాయక సంఘాలు ఆర్థిక పురోగతి కోసం పనిచేస్తుంటే రైతు ఉత్పత్తి సంఘాలు పండించిన పంటకు గిట్టుబాటు ధర తెచ్చుకోవడం, ప్రొక్యూమెంట్ సెంటర్ ఏర్పాటు చేసుకోవడం జీవనో మెరుగైన జీవనం ఏర్పాటు కోసం కృషి చేయాలని బాపట్ల డిఆర్‌డిఏ జీవనోపాదుల డిపిఎం రవీంద్రబాబు తెలిపారు. స్థానిక మండల సమాఖ్య కార్యాల యంలో రైతు ఉత్పత్తిదారులకు సంబంధించి బిఓడి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఎపిఎం చిన్నయ్య వ్యవసాయం ద్వారా బహుళ ఆర్థిక ప్రయోజనాలు ఎలా పొందాలో తెలిపారు. కార్యక్రమంలో ఎపిఎం ఎస్‌పి.రాంబాబు, సిసిలు బలరాం, అంజనేయులు, నాంచారయ్య, శోభారాణి, అకౌంటెంట్‌లు నరసమ్మ, అనిత పాల్గొన్నారు.

# వివిఐటి అధ్యాపకునికి డాక్టరేట్ ప్రదానం



**పెదకాకాని,జనవరి24,ప్రభాతవార్త:** వివిఐటి కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన తోట శేషు చక్రవర్తి సామాజిక మాధ్యామాల పై చేసిన పరిశోధనలకు గాను అన్నా యూనివర్శిటీచెన్నై నుండి డాక్టరేట్ పట్టా పొందినట్లు కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు.వివిఐటి కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ తోట శేషు చక్రవర్తి వినూత్న కేంద్రీకృత చర్యల ద్వారా సంక్లిష్టనుట్వర్క్‌లో ప్రభావంతమైన నోడ్ లను గుర్తించడం పై చేసిన పరిశోధనా పత్రాలను ప్రొఫెసర్ డా॥ఎస్.లోకేష్ పర్యవేక్షణలో అందించటం ద్వారా ఈ డాక్టరేట్ పొందినట్లుగా తెలిపారు.అనంతరం తోట శేషు చక్రవర్తిని ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్,వైస్ ఛైర్మన్ వాసిరెడ్డి మహదేవ్ ప్రిన్సిపల్ డా.మల్లికార్జునరెడ్డి,కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వి.రామచంద్రన్ అభినందించారు.

# నిత్య స్మరణీయులు స్వర్గీయ ధూళిపాళ్ళ

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, జనవరి 24,ప్రభాతవార్త:** పాడిరైతుల ఆరాధ్యుడు, క్షీరవిప్లవుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ రెవెన్యూశాఖామంత్రి స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి నిత్య స్మరణీయులని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కొనియాడారు. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో



జరిగిన ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి 31వ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడారు. గ్రామంలోని ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి, అన్న నందమూరి తారకరామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ రైతుల అభ్యుదయం కోసం, పాడిరైతుల బాగుకోసం అహర్నిశలు పనిచేసిన నాయకుడు స్వర్గీయ వీరయ్యచౌదరి అని చెప్పారు. సంగం డెయిరీ అభివృద్ధిలో వీరయ్యచౌదరి చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి మేలు చేయాలనే ఉద్దేశంతోనే సంగం డెయిరీని స్థాపించి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రస్తుతం సంగం డెయిరీ ఛైర్మన్‌గా ఉన్న తాను కూడా డెయిరీ అభివృద్ధికి, పాడిరైతుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. వీరయ్య చౌదరి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న తాను ఆయన ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు సుమారు ఐదు దశాబ్దాల నుంచి ధూళిపాళ్ళ కుటుంబంపై ఉంచిన ఆదరాభిమానాలను తాము ఎన్నటికీ మరువలేనన్నారు. ఊపిరి ఉన్నంత వరకు ఈ ప్రాంత ప్రజానీకానికి మేలు చేయడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా ఉన్నానంటే ఈ ప్రాంత ప్రజల అభిమానమేనన్నారు. తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పనిచేస్తుండడం వల్లే ఈ ప్రాంత ప్రజలు కూడా తమ కుటుంబాన్ని ఆదరిస్తున్నారన్నారు. తొలుత స్వర్గీయ వీరయ్యచౌదరి, నందమూరి తారకరామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, పఠాన్ పిరోజ్‌ఖాన్, బొప్పన బాపనయ్య, ఆకుల సాంబశివరావు, షేక్ బాజిసాహెబ్, తోట ప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పలువురికి చెక్కుల పంపిణీ

**పొన్నూరు, జనవరి 24,ప్రభాతవార్త:** పాడి రైతుల ఆరాధ్యుడు, క్షీరవిప్లవుడు, సంగం డెయిరీ మాజీ ఛైర్మన్ స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి 31వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని సంగం డెయిరీ ఆధ్వర్యంలో పలువురికి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. డెయిరీ అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుందన్నారు. సంగం డెయిరీ అభివృద్ధిలో పాల ఉత్పత్తిదారులదే అగ్ర స్థానమన్నారు. పాల ఉత్పత్తిదారుల అభిమానంతోనే సంగం డెయిరీ దేశంలోనే నెంబర్ వన్ డెయిరీగా ఎదుగుతుందన్నారు. ఇదే సమయంలో సంగం డెయిరీ కూడా ఉత్పత్తిదారులకు చేయూనిచ్చేందుకు వివిధ పథకాలను ప్రవేశపెట్టి



అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగా లబ్ధిదారులకు చెక్కులరూపంలో అందించడం జరిగిందన్నారు. పాడి రైతులుగా మరణించిన 8మందికి రూ.4.25లక్షలు, సంగంలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు రూ.2,71,534 అందజేయడం జరిగిందన్నారు.పాడి గేదెలు చనిపోయిన యజమానులకు పశు సంక్షేమ పథకం కింద 12మంది రైతులకు రూ.13,66,534 అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంగం డెయిరీ పాలకవర్గం సభ్యులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎంఏఎం కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**నరసరావుపేట, జనవరి 25 ప్రభాతవార్త :** ఎంఏఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు.కళాశాలలో నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు బెంగుళూరుకు చెందిన ప్రముఖ కంపెనీ ప్రతినిధులు పరీక్షలను నిర్వహించారు. ఛైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్యలు వివరాలను తెలిపారు. వ్రాత పరీక్ష, బృంద చర్చ, పర్సనల్ ఇంటర్వ్యూద్వారా 10మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసారు. వారిలో 8మంది కంప్యూటర్



సైన్స్,2 ఎలక్ట్రానిక్స్ విభాగం నుండి ఉద్యోగాలు సాధించారని తెలిపారు. వారికి వార్షిక వేతనం రూ.2.4లక్షలు ఉంటుందని వారు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాదినేని రామారావు,ఆధ్యాపకులు రవిశంకర్‌లు విద్యార్థులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే సందర్భంగా ఉచిత వైద్యశిబిరం

**నరసరావుపేట, జనవరి 25 ప్రభాతవార్త :** రిపబ్లిక్ డే సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కొండవీడు ఇయన్‌టి హాస్పిటల్స్‌గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఆదివారం తమ వైద్యశాలలో నిర్వహించే ఉచిత వైద్యశిబిరంలో చెవి,ముక్కు, గొంతులకు సంబంధించి అన్ని రకాల వ్యాధి సంబంధిత సమస్యలకు ఉచిత పరీక్షలు, మందులు, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు నిర్వహించటం జరుగుతుందన్నారు. వినికిడి లోపం ఉన్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి చెవిటి మిషన్ పై 30శాతం



రాయితీఅందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా తల తిరగటం సమస్యపై పరీక్షలకు 20శాతం రాయితీ వైద్య శిబిరంలో అందించటం జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో తనతో పాటు డాక్టర్ శ్రీవర్షిణి, డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, డా.సుధీర్ చంద్ర, డాక్టర్ విష్ణురాజ్, డా.నాగేశ్వరరావు వైద్యసేవలందించటం జరుగుతుందన్నారు. ఆదివారం 26న నిర్వహించే వైద్య శిబిరంలో ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. విలేకరుల సమావేశంలో వైద్యశాల మేనేజర్ మహేష్, సీఈవో మస్తాన్‌రెడ్డి, అనిల్, ఫార్మసిస్ట్ స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు చిన్నబొమ్మలతో యూనిఫామ్ ప్రాముఖ్యత ప్రదర్శన

**పెదకాకాని,జనవరి24,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అనుమర్లపూడి గ్రామంలోని గల ఎంపిపిప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయురాలు రాచకొండ నిర్మలకుమారి చిన్నబొమ్మలకి యూనిఫామ్‌దుస్తులను తయారు చేయించి,బొమ్మలకు తొడిగించి యూనిఫామ్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఈసందర్భంగా నిర్మలకుమారి మాట్లాడుతూ వివిధ మతాలకు, కులాలకు ప్రాంతాలకు చెందినవిద్యార్థులలో యూనిఫామ్(డ్రస్‌కోడ్) వలన విద్యార్థులందరూ



సమానమని,చక్కటి పరిశుభ్రత వాతావరణంలో విద్యాను అభ్యసించటం ఎంతో ముఖ్యమని అన్నారు.యూనిఫామ్ దుస్తుల ద్వారా భిన్నత్వంలోఏకత్వం కనిపిస్తుందని అన్నారు.యూనిఫామ్ బొమ్మలప్రదర్శన జనవరి26వతేదిన రిపబ్లిక్ డే,పోలీస్ పెరెడే గ్రౌండ్‌లో జరుగు కార్యక్రమానికి మా పాఠశాల ఎంపికైందని తెలియాజేశారు.

# కూటమి ప్రభుత్వంలో పశు రైతులకు ప్రోత్సాహం

## - కారంపూడి మండలానికి 25 యూనిట్లు మంజూరు

**కారంపూడి, జనవరి 24 ప్రభాతవార్త:** పశుపోషణ, పాడి పరిశ్రమను ప్రోత్సహించి గ్రామీన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. దీనిలో భాగంగా పాడి రైతులు షెడ్లు నిర్మించుకునేందుకు గోకులం పథకాన్ని పునరుద్ధరించింది. కారంపూడి మండలానికి 25 యూనిట్లు మంజూరు చేసింది. ప్రస్తుతం గ్రామాల్లో షెడ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే గ్రామాల్లో 13 షెడ్లు పూర్తికాగా, 12 నిర్మాణ దశలో ఉన్నాయి. ఉపాధి నిధులతో కూటమి ప్రభుత్వం పశుపోషకులకు ప్రోత్సాహం అందించడంతో రైతులు హర్షిస్తున్నారు. వైకాపా ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా అటకెక్కించింది. కూటమి ప్రభుత్వం మళ్లీ గోకులాలకు ఆర్థికసాయాన్ని పునరుద్ధరించడంతో ఎక్కువమంది లబ్ధిపొందనున్నారు. మండల పరిధిలోని వేపకంపల్లి, చింతపల్లి, సన్నెగండ్ల, గాదెవారిపల్లె, కాకానివారి పాలెం గ్రామాల్లో పూర్తయిన షెడ్లను ప్రారంభించారు. మినీ గోకులం షెడ్డు రూ.1.15 లక్షలు కాగా ఉపాధి నిధులు 1,03,500, రైతు వాటాగా రూ.11,500



ఖర్చవుతుంది. నాలుగు పశువులు యూనిట్ విలువ రూ.1.85 లక్షలు కాగా, ఉపాధి నిధులు రూ.1,66,500, రైతు వాటా రూ.18,500తో ఇవి నిర్మించనున్నారు. దీనిపై ఉపాధిహామీ ఏపీఓ కోటిరెడ్డి మాట్లాడుతూ కారంపూడి మండలానికి 25 యూనిట్లు మంజూరైనట్లు చెప్పారు. 12 పూర్తికాగా, 13 నిర్మాణంలో ఉన్నట్లు పేర్కొన్నారు.

# ప్రపంచ పెట్టుబడుల సదస్సు రాష్ట్ర ప్రగతికి నవ్య ఉషస్సు

## -ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జనవరి24,ప్రభాతవార్త:** దావోస్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, టిజి భరత్, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుతో కూడిన రాష్ట్ర అధికారుల బృందం వేసిన ప్రతి అడుగు రాష్ట్ర ప్రగతికి బాటలు వేసిందని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎపి బ్రాండ్‌ను ప్రమోట్ చేసేందుకు అందివచ్చిన సువర్ణావకాశాలను అందిపుచ్చుకోవడం, అవకాశాలుగా మలచటంలో సియం జట్టు విజయవంతమైనది అనటంలో ఎలాంటి సందేహం లేదన్నారు. జ్యూరిస్ విమానాశ్రాయంలో అడుగిడింది మొదలు ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఆలోచనలను, రాష్ట్రంలోని వనరులు, అవకాశాలకు ముడిపెట్టి ఇచ్చిన వివరణ, సదస్సులో పాల్గొన్న ప్రతి కంపెనీ, ప్రతి సిఈఓ ఎపి గురించి ఆలోచించేలా చేసిందనే



విషయం తేటతెల్లమైందని అన్నారు. ఒకవైపు వివిధ వర్గాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి సన్‌రైజ్ స్టేట్ బ్రాండ్‌ను ప్రపంచ స్థాయిలో ప్రమోట్ చేయడంలోచంద్రబాబు, లోకేష్‌లు సక్సెస్ అయ్యారని ప్రత్తిపాటి వివరించారు. 15 ప్రపంచస్థాయి అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారని అన్నారు. రాష్ట్రంలోని ప్రకృతి, మానవవనరులు, అవకాశాలను, ప్రభుత్వం అందించే సహాయసహకారాలను వారికి తెలియచేయడంలో ఈ బృందం సఫలీకృతమైందని అన్నారు. స్వయంగా రాష్ట్రానికి వచ్చి పరిశీలించాకే మీ నిర్ణయాలు చెప్పవచ్చుననే భరోసా వారికి ఈ బృందం కల్పించిందని అన్నారు. ముఖ్యంగా విజన్ 2047 ప్రణాళికలు, రాష్ట్ర భవిష్యత్ చిత్రాన్ని చంద్రబాబు, లోకేష్‌లు ప్రపంచం ముందు ఆవిష్కరించారన్నారు. మంత్రి లోకేష్ రాష్ట్ర వనరులు, అవకాశాలపై ఇచ్చిన ప్రజెంటేషన్‌తో, కొన్ని కంపెనీలు, కొందరు సిఈఓలు సంతోషం వ్యక్తం చేశారన్నారు. డెన్మార్క్‌కు చెందిన ప్రముఖ సముద్ర రవాణా సంస్థ మార్స్క్, ఇంటర్నెట్ థింగ్స్‌లో పేరున్న సిస్కో, అతిపెద్ద కెమికల్ కంపెనీ ఎల్‌జికెమ్,మలేషియా కంపెనీ పెట్రోనాస్, పెప్సికో, డిపి వరల్డ్, హిందూస్థాన్ యూనిలివర్ సంస్థలు సానుకూలంగా స్పందించాయన్నారు. ప్రధానంగా రూ 1.4లక్షల కోట్ల పెట్టుబడితోఆర్సెల్లార్ మిట్టల్ సంస్థ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్ అనకాపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ముందుకు రావడం గొప్ప పరిణామమని అన్నారు. మరి ముఖ్యంగా బిల్‌మిలిందా గెట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్‌గేట్స్‌తో చంద్రబాబునాయుడు సమావేశమై ఆంధ్ర ప్రదేశ్‌ను ప్రజారోగ్యం, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చటానికి సహకారం అందించాలని ఆయనను అభ్యర్థించడం, బిల్‌గేట్స్ సానుకూలత వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. పర్యటనలో ప్రఖ్యాత స్విస్ సంస్థ వ్యవస్థాపకుడు, పర్యావరణ వేత్త హంద్రూహఫ్‌మంతోచంద్రబాబు భేటీ, సన్‌రైజ్ స్టేట్ ప్రగతికి కొత్తబాటలు వేయనున్నదని ప్రత్తిపాటి వివరించారు.

# పశుఆరోగ్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలి



**కారంపూడి, జనవరి 24 ప్రభాతవార్త:** ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలని పేటసన్నెగండ్ల సర్పంచ్ తోడేటి వెంకయ్య అన్నారు. శుక్రవారం పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో పేటసన్నెగండ్లలో ఉచిత పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. పశువైద్యాధికారి డా॥ బి.సాల్మన్‌సింగ్ పశువులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల తెదేపా అధ్యక్షుడు చప్పిడి రాము, ఎంపీటీసీ రమాదేవి-పూర్ణయ్య, మాజీ ఉప ఎంపీపీ చావా వీరాంజనేయులు, తెదేపా నాయకులు నంబూరి సైదయ్య, దొడ్డా వెంకటరమణ, వైద్యసిబ్బంది బి.బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# రెంటచింతలలో రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

**రెంటచింతల, జనవరి 24 ప్రభాతవార్త:** కానుక మాత తిరునాళ్ల సందర్భంగా రెంటచింతలలో రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం



తెలిపారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత 21 ఏళ్లుగా ఈ పోటీలు నిలిచిపోయాయన్నారు. ఫిబ్రవరి 2న కానుమాత దేవాలయం 175వ వార్షికోత్సవం సందర్భంగా ఎడ్ల పోటీలు పునఃప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు రెంటచింతలలోని సెయింట్ జోసెఫ్స్ క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు జరగనున్న నేపథ్యంలో తిరునాళ్లన సందడి నెలకొంది. మొత్తం ఆరు విభాగాల్లో ఎడ్ల పోటీలు జరగనున్నాయి. 28న రెండు పళ్ల జతల విభాగంలో ప్రథమ బహుమతి రూ.30 వేలు, 29న నాలుగు పళ్ల జతల విభాగంలో ప్రథమ బహుమతి రూ.40 వేలు, 40న ఆరుపళ్ల విభాగంలో ప్రథమ బహుమతి రూ.45 వేలు, 31న నిర్వహించే న్యూ కేటగిరీ విభాగంలో ప్రథమ బహుమతి రూ.65 వేలు, ఫిబ్రవరి 1న జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి రూ.80 వేలు, 3వ తేదీన సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి రూ.1,25,000, ద్వితీయ బహుమతి రూ.లక్ష, తృతీయ బహుమతి రూ.80 వేలు నిర్ణయించినట్లు నిర్వాహకులు తెలిపారు. కాగా మొత్తం 6 పళ్ల జతల విభాగాల్లో నిర్వహించే ఎడ్ల బల ప్రదర్శన పోటీలను 54 బహుమతులతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా ఆహ్వానిస్తున్నట్లు కానుకమాత ప్రదన్శన కమిటీ ప్రకటించింది.

# కానుకమాత తిరునాళ్లకు పటిష్ట బందోబస్తు

**రెంటచింతల, జనవరి 24 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రెంటచింతలలోని పురాతన క్రైస్తవ దేవాలయం కానుకమాత ఆలయ 175వ వార్షికోత్సవం సందర్భంగా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ జగదీష్ తెలిపారు. శుక్రవారం ఆయన కానుకమాత దేవాలయం ప్రాంగణం పరిశీలించి భక్తుల సౌకర్యార్థం చేసే ఏర్పాట్లను స్థానిక చర్చి విచారణ గురువు, ఆలయ



పెద్దలను అడిగి తెలుసుకున్నారు. ఈసారి తిరునాళ్లకు భక్తులు అధిక సంఖ్యలో రానున్న దృష్ట్యా భక్తులకు కానుకమాత దర్శనభాగ్యం కల్పించడంలో ఆలయంలో ఎలాంటి తొక్కిసలాట ఘటనలు చోటు చేసుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను డీఎస్పీ వారికి సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా క్రమబద్దీకరణ చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు సూచనలు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ప్రశాంత వాతావరణంలో తిరునాళ్ల జరిగేలా పూర్తిస్థాయిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ పరిశీలనలో డీఎస్పీ వెంట సీఐ శ్రీనివాసరావు, ఎస్సై నాగార్జున, పలువురు ఆలయ పెద్దలు ఉన్నారు.

# ఆడబిడ్డల భద్రతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: గట్ల అరుణకుమారి



**మాచర్ల, జనవరి 24 ప్రభాతవార్త:** ఆడబిడ్డల భద్రతకు, శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెదేపా నాయకులు, 1వ వార్డు కౌన్సిలర్ గట్ల అరుణకుమారి అన్నారు. ప్రపంచ బాలికా దినోత్సవం సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బాలికలు భావితరాలకు సంపద లాంటి వారన్నారు. పురుషులతో ధీటుగా ఆడబిడ్డలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బాలికల విద్య, శ్రేయస్సుకు ప్రభుత్వాలు పెట్టుబడులు పెట్టడం ప్రపంచ భవిష్యత్తుకు పునాదులు వేయడమేనన్నారు. ఆడపిల్లలు కుటుంబానికి సమాజానికి గుండె చప్పుడు లాంటి వారన్నారు. వారి హక్కులు, పరిరక్షణ, అభివృద్ధికి ఎన్నో కొత్త చట్టాలు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. బాలికల రక్షణ, శ్రేయస్సు, హక్కుల కోసం ప్రపంచ బాలికా దినోత్సవం జరపడం హర్షించదగ్గ విషయమన్నారు. సమావేశంలో పలువురు మహిళలు, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మండల పరిషత్ సమావేశం

**పొన్నూరు, జనవరి 24,ప్రభాతవార్త:** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 25వ తేదీ సాయంత్రం మూడు గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు తెలిపారు. ఎంపిపి భవనం పద్మలీల అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఎంపిటీసిలు, సర్పంచులు, అధికారులు అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. మండలస్థాయి అధికారులందరూ పూర్తిస్థాయి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని ఎంపిడిఓ చంద్రశేఖరరావు కోరారు.

# జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలి

## పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు

**నరసరావుపేట, జనవరి 25 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలు ఉన్నత చదువులు



అభ్యసించిజిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జిల్లా మహిళ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం మహిళల అక్షరాశ్యత అంతగా లేదన్నారు. ప్రస్తుతం మహిళ సాధికారిత పెరిగిందన్నారు. ఉన్నత చదువులలోసైతం వారు రాణించటం ఎంతో సంతోషమన్నారు. ప్రతి 1000మంది పురుషులకు 930మంది మహిళలు ఉన్నారని తెలిపారు. విద్యా రంగంలో ప్రథమ ర్యాంకులు సాధించిన విధంగా అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. పురుషులతో సమానంగా మహిళలు మరింత రాణించాలని ప్రభుత్వలు అందుకు తగిన విధంగా ప్రోత్సాహం అందిస్తున్నట్లు కలెక్టర అరుణ్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ శాఖ పి.డి కుముదిని సింగ్, జిల్లా వైద్యశాఖధికారి డాక్టర్ బి.వి రవి, డిసిటిఓ రేవతితో పాటు ఉమెన్ అండ్ ఛైల్ట్ వెల్ఫేర్ శాఖధికారులు పాల్గొన్నారు.

# సియం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం : కొమ్మాలపాటి



**నరసరావుపేట, జనవరి 25 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి చంద్రాబాబునాయుడు దావోస్ పర్యటన పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యిందని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ శుక్రవారం అన్నారు. ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దావోస్ సదస్సు వేదికగా ప్రపంచ దేశాలకు చాటడం జరిగిందన్నారు. జ్యూరిచ్‌లోని హిల్టన్ భారత రాయబారి మృదుల్‌కుమార్‌తో సమావేశం, స్విస్ కంపెనీలు ఓర్లికాన్, స్విస్‌మెన్, ఆంగ్స్‌ఫిష్టర్, స్విస్‌టెక్స్టైల్స్ సంస్థల సీఈఓలతో ఏపీ పెట్టుబడుల అవకాశాలపై సియం చంద్రబాబు చర్చించారని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద సముద్రరవాణా కంపెనీ మార్క్స్ సంస్థ సీఈవోతో సమావేశం మంచి ఫలితాలను ఇచ్చిందన్నారు. తిరుపతి, విశాఖలో గ్లోబల్ కెపాసిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయటం వలన నెట్‌వర్క్ భాగాల తయారికీ సిస్కో సంస్థను సైతం ఆహ్వానించటం జరిగిందన్నారు. విశాఖలో పెట్రో కెమికల్ రంగంలోని యూనిట్ల స్థాపన, తిరుపతిలో సెమీ కండక్టర్ యూనిట్ స్థాపనకు దక్షిణ కొరియా సంస్థ వస్తుందన్నారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ భారీ పరిశ్రమలను తీసుకుని రావటం ద్వారా నిరుద్యోగ యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవాకాశాలను సాధించేందుకు మూడు రోజుల పాటు అనేక దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో సమావేశాలలో పాల్గొన్నారని జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ వివరించారు.

# నూతన బిల్డింగ్ ప్లాన్లపై అభ్యంతరాలుంటే తెలపండి: కమిషనర్ వేణుబాబు



**మాచర్ల, జనవరి 24 ప్రభాతవార్త:** పట్టణంలో సులభతరంగా బిల్డింగ్ ప్లాన్ అనుమతులిచ్చేందుకు ఇప్పటి వరకు ఇబ్బందిగా ఉన్న నిబంధనలను సరళీకృతం చేసినట్లు మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు అన్నారు. టౌన్‌ప్లానింగ్, కంట్రీ ప్లానింగ్ గుంటూరు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ సూచనల మేరకు నూతన బిల్డింగ్ ప్లాన్లను రూపొందించారన్నారు. రోడ్డు వెడల్పు ఎంత ఉందో ఆ మేరకు వెడల్పుతో మొదటి, రెండు అంతస్తులు 10 మీటర్ల ఎత్తు వరకు బిల్డింగ్ ప్లాన్లు అనుమతులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. దీనిపై అభ్యంతరాలు ఉంటే వారం రోజుల్లోగా మున్సిపల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగన విభాగం అధికారులకు తెలియజేయాలని కోరారు.

# బైక్ ఢీకొని నలుగురు విద్యార్థినులకు గాయాలు

**మాచర్ల, జనవరి 24 ప్రభాతవార్త:** పాఠశాల నుంచి విద్యార్థినులను ఇంటికి తీసుకెళ్తున్న ఆటోను



వేగంగా వచ్చిన బైక్ ఢీకొనడంతో నలుగురు విద్యార్థినులకు గాయాలైన సంఘటన మాచర్ల పట్టణంలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళితే... పట్టణంలోని సెయింటాన్స్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులను ఇంటిదగ్గరకు వదిలేందుకు బయల్దేరిన ఆటోను శ్రీశైలం రోడ్డులోని విశ్వబ్రాహ్మణ కాలనీ సమీపంలో ఎదురుగా వచ్చిన బైక్ ఢీకొట్టింది. దీంతో నలుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. మద్యం మత్తులో ఉన్న ద్విచక్రవాహన దారుడికి కూడా గాయాలయ్యాయి. విద్యార్థులకు మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించారు. తమ పిల్లలు ప్రమాదానికి గురయ్యారని తెలుసుకున్న తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# స్టాండింగ్ కమిటి ఎన్నికకు 17నామినేషన్లు

**గుంటూరు తూర్పు, కార్పోరేషన్ జనవరి 24,ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ స్థాయి సంఘం(స్టాండింగ్ కమిటి) ఎన్నికకు 17 నామినేషన్లు అందినట్లు ఎన్నికల అధికారి నగరపాలక అదనపు కమిషనర్, స్టాండింగ్ కమిటి ఎన్నికల అధికారి చల్లా ఓబులేసు శుక్రవారం తెలిపారు.



స్టాండింగ్ కమిటి ఎన్నికకు ఈ నెల 16వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి మూడవ తేదీన ఎన్నిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు 17 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు చెప్పారు. నామినేషన్లను ఈ నెల 27న ఉదయం 11గంటల నుండి స్క్రూట్నీ నిర్వహించి తుది జాబితా ప్రకటిస్తామన్నారు. నామినేషన్లు అందజేసినవారిలో పోతురాజు సమత, కొమ్మినేని కోటేశ్వరరావు, దాసరి లక్ష్మీదుర్గ, తెలుకుల్ల హనుమాయమ్మ, ముప్పవరపు భారతి, నూకవరపు బాలాజి, షేక్ మీరావలి, ఈరంటి వరప్రసాద్, షేక్ రోషన్, యాట్ల రవికుమార్, అచ్చాల వెంకటరెడ్డి, ఆడకా పద్మావతి, రాజులు బూసి, అంజలి మర్రి, పఠాన్ రిహాన, దూపాటి వంశీబాబు, గోపి శ్రీనివాసులు ఉన్నారన్నారు.

# జనసేన తరపున నామినేషన్ వేస్తున్న దృశ్యం

**గుంటూరు తూర్పు, కార్పోరేషన్ జనవరి 24,ప్రభాతవార్త:** గుంటూరు నగరపాలక సంస్థ



స్టాండింగ్ కమిటి ఎన్నికకు జనసేన పార్టీ తరపున దాసరి లక్ష్మీ దుర్గా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు దగ్గరుండి దాసరి లక్ష్మీ దుర్గా చేత నామినేషన్ వేయించారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి చల్లా ఓబులేసుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్‌యాదవ్, అడపా మాణిక్యాలరావు, కార్పోరేటర్ ఇర్రి ధనలక్ష్మి, నిమ్మల రమణ, సంకూరి శ్రీనివాస్, ఐతోట శ్రీను, యర్రంశెట్టి సూరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్ఐసి ఏజెంట్స్ వృత్తి పరిరక్షణ దినోత్సవం

**గుంటూరు విద్య, జనవరి 24,ప్రభాతవార్త :** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏజెంట్స్ వృత్తిపరిరక్షణ దినోత్సవ వేడుకలు అమరావతి రోడ్డులోని ఎల్ఐసి 706 బ్రాంచి నందు ఘనంగా జరిగాయి.ఆలిండియా లియాఫి జనరల్ సెక్రటరి భీమిశెట్టి మార్కండేయులు మాట్లాడుతూ వృత్తినే ఊపిరిగా పనిచేస్తున్న ఏజెంట్లు అందరూ కూడా మరింత ఐక్యమత్యంతో వృత్తిపట్ల అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.పాలసీదారులకు ఏజెంట్లు ఎనలేని సేవలు అందిస్తున్నారని ఎంతైనా ఏజెంట్లు అభినందనీయులని మార్కండేయులు ప్రశంసించారు. ఏజెంట్లు అందరూ ఐకమత్యంతో మెలగాలని కోరారు. 1000కోట్ల ప్రీమియంతో ఎల్ఐసి ప్రపంచస్థాయి లోనే ఘనవిజయం సాధించిందన్నారు.వైస్ ప్రెసిడెంట్ తోకల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏజెంట్లు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు రావాలని ఆకాంక్షించారు.డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పల్లెపాటి భావనారాయణ మాట్లాడుతూ ఏజెంట్ సంక్షేమం గురించి తెలిపారు.బ్రాంచి అధ్యక్షులు పులివర్తి సుబ్బారావు,సెక్రటరీ ఎస్.జగదీష్,ట్రెజరర్ గుర్రపాటి శ్రీనివాసరావులు మాట్లాడుతూ అందరూ ఐకమత్యంతో పనిచేయాలని కోరారు.కార్యక్రమంలో పి.నాగేశ్వరరావు,జయప్రకాష్,జి.శ్రీనివాసరావు,వి.వెంకటేశ్వరరావు,గుంటూరు పరబ్రహ్మరావు,ఎన్.నాంచారయ్య,బ్రాంచ్ మేనేజర్ ఎస్.శ్రీనివాసన్,అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బ్రాంచ్ పరిధిలో ఉత్తమ సేవలందించిన ఏజెంట్ పులివర్తి సుబ్బారావు,దంపతులను బ్రాంచ్ మేనేజర్ చేతుల మీదుగా సత్కరించారు.

# మెగా జాబ్ మేళా

**బాపట్ల,జనవరి09,ప్రభాతవార్త:** బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే, వేగేశన ఫౌండేషన్ ఛైర్మన్ వేగేశన నరేంద్రవర్మ రాజుఆధ్వర్యవములో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సౌజన్యంతో ఈనెల 31 వ తేది న బాపట్ల నియోజకవర్గ నిరుద్యోగ యువతి,యువకులకు మెగా జాబ్ మేళా నిర్వహణ జరుగుతుంది.ఈ జాబ్ మేళా లో 50కి పైగా కంపెనీలు,1000కిపైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఉద్యోగ అవకాశాలకు 10వ తరగతి నుంచి పిజి వరకు విద్యార్హతలకుఅవకాశం ఉందన్నారు. జాబ్ మేళాకు వచ్చేటువంటి నిరుద్యోగులు ఆధార్ కార్డు,పాస్‌పోర్ట్ సైజు ఫోటో విద్యార్హత సర్టిఫికేట్‌లతో హాజరు కావాలి. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# హైవే పనుల్లో నాణ్యత పాటించాలి: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, జనవరి 24 ప్రభాతవార్త:** హైవే నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా పనులు చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల పట్టణ శివారులోని



ఆటోనగర్ ప్రాంతంలో జరుగుతున్న హైవే పనులను ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని గుత్తేదారులకు సూచించారు. మాచర్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తేవాలని పోలీసులకు సూచించారు. రహదారి డివైడర్ల మధ్య విద్యుద్దీపాల ఏర్పాటులో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని పోలీసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఐ శేషురెడ్డి, పట్టణ సీఐ ప్రభాకర్, రూరల్ సీఐ నఫీజ్‌బాష, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యతా సర్వీసులను వేగవంతం చేయాలి

## -నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు తూర్పు, కార్పోరేషన్ జనవరి 24,ప్రభాతవార్త:** ప్రభుత్వ ప్రాధాన్యతా సర్వీసులన్నింటికి వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు



ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో జరిగిన నోడల అధికారులు, కార్యదర్శులు ఇతర అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యదర్శులు నిర్వహిస్తున్న వివిధ సర్వేలు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఏవిధంగా అధిగమించాలో వివరించారు. కార్యదర్శుల వారీగా మిస్సింగ్ సిటిజెన్స్, పిఎసిఎస్, హౌసింగ్ జియో ట్యాగ్, ఎన్‌పిసిఐ నాన్ రెసిడెంట్ ఇన్ ఏపి.,యంయస్‌యంఈ సర్వేల పురోగతిపై వివరాలడిగి తెలుసుకొన్నారు. సర్వేల వేగవంతంపై కార్యదర్శులు, నోడల్ ఆఫీసర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇక మీదుట సర్వేలను, సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. కార్యదర్శులు అర్జీదారులకు, ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం సిటిజన్ డేటాబేస్‌ను సిద్ధం చేయడానికి, సూక్ష్మ మధ్యతరగతి వ్యాపార సంస్థలకు రాష్ట్ర, కేంద్ర సంక్షేమ పథకాల అమలుకు సర్వేలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సర్వేకు నగర ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, కార్యదర్శి పి.శ్రీనివాసరావు జడ్పీ డిప్యూటీ సీఈఓ డిసి జియస్ డబ్ల్యూఓ మోహనరెడ్డి, ఆర్ఓ రెహమాన్, నోడల్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**గుంటూరు విద్య, జనవరి 24,ప్రభాతవార్త :** ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఫిబ్రవరి 7వ తేదిన హైదరాబాద్‌లో తలపెట్టిన వేయి గొంతులు లక్ష డప్పులు కాన్యక్రమానికి



ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి పెద్దఎత్తున కార్యకర్తలు నాయకులుతరలి కార్యక్రమాని న్ని విజయవంతం చేయాలని స్వరా ్ణంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ పిలుపునిచ్చారు.పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యకర్తల,నాయకుల సమావేశంలో యేసుబాబు మాదిగ మాట్లాడారు.వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలి రావాలని ప్రతి కార్యకర్త నాయకుడు వారివారి స్థాయిల్లో ప్రజలను సంఘటితం చేయాలని పేర్కొన్నారు.26జిల్లాల ఇన్‌చార్జీలు,కమిటీ నాయకులు ప్రజలనుచైతన్యం పరిచే విధంగా కృషిచేయాలన్నారు.కార ్యకర్తలందరూ వారి పరిధిలో ఈ అంశం గురించి మిగిలిన 58కులాల వారికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.బ్యానర్‌తో సంబంధం లేకుండా ఎమ్మారి ్పఎస్ అన్న నినాధంతో ముందుకు రావాలని అన్నారు.ఇక్కడ వరకు వచ్చిన మన పోరాటం మన రిజర్వేషన్ ఫలాలు పొందే వరకు మన గొంతు వినిపిస్తూ మందుకు సాగాలన్నారు.అదేవిధంగా ఫిబ్రవరి 7న జరగబోయే కార్యక్రమం జయప్రదం చేయాలని ప్రభుత్వానికి మన గొంతు వినిపించాలని ఏసుబాబు మాదిగ పిలుపునిచ్చారు.

# జాతీయ రహదారుల్లో బగళాముఖి ఆలయ సూచిక బోర్డులు ఏర్పాటు



**పిట్టలవానిపాలెం,జనవరి24,ప్రభాతవార్త:** మండల పరిదిలోని చందోలు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ బగళాముఖి అమ్మవారి దేవస్థానానికి వచ్చేటువంటి భక్తుల సౌకర్యం కోసం దేవాలయానికి వేళ్లే మార్గము సూచించే సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ నిర్వహాణ అధికారి జి.నరసింహామూర్తి తెలిపారు.మండల పరిదిలోని రహదారి లో బగళాముఖి అమ్మవారి దేవాలయ సూచిక బోర్డులను శుక్రవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా ఆలయ నిర్వహాణాధికారి నరసింహామూర్తి మాట్లాడుతూ ప్రాంతీయ సంయుక్త కలెక్టర్ తిరుపతి ఇటివల ఆలయాన్నిసందర్శించిన సందర్భంగా అదేశాలు ఇచ్చారన్నారు. ఇచ్చిన అదేశాల మేరకు చందోలు గ్రామానికి ఇరు పక్కల కుంచాలవారిపాలెం వైపు ,రెడ్డిపాలెం టోల్గేట్ దాటిన తర్వాత పర్మనెంట్ గా సైన్ బోర్డులను ఏర్పాటు చేసామన్నారు. ఈ సందర్బంగా హైవేలో అమ్మవారి ముఖద్వారపు ఆర్చి నిర్మాణం తలపెట్టాలని కుంచాలవారిపాలెం గ్రామస్తులుడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కుంచాలవారిపాలెం సర్పంచ్ కుంచాల స్వామిరెడ్డి,పూజారి కుంచాల నరసారెడ్డి ,డాక్టర్ త్రిపురం రవిచంద్రరెడ్డి,వక్కలగడ్డ ప్రసాద్,పిట్టు శంకర్‌రెడ్డి,అనేక మందిభక్తులు ,మహిళలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు వలన అనేక అనర్ధాలు

## -ప్రముఖ మహిళా డాక్టర్ కాటా ప్రమీల

**కొల్లిపర,జనవరి 24 ప్రభాతవార్త:** బాలికలు మానసిక వత్తిడిని ఎదుర్కొంటేనే ఉన్నత స్థానాలకు అధిరోహిస్తారని ప్రముఖ మహిళా డాక్టర్ కాటా ప్రమీల అన్నారు.



శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ప్రధానోపాధ్యాయుడు చిట్రా వెంకట్రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రమీల మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో బాల్య వివాహాలు వలన అనేక అనర్ధాలకు గురి కావల్సి వస్తుందన్నారు.ప్రముఖ డాక్టర్ డాక్టర్ భీమవరపు సాంబిరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలన్నారు.కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఈదా సాంబిరెడ్డి,రాయపాటి శివసాగేశ్వరరావు,ఉపాధ్యాయులు ప్రశాంతరావు,వెంకట భూపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశువైద్య శిభిరాలతో రైతులకు మేలు

## -మండల పశువైద్యాధికారి సాయిసతీష్‌రాజు



కొల్లిపర,జనవరి 24 ప్రభాతవార్త: పశుసంవర్ధకశాఖ సేవలను పశుపోషకులకు మరింత చేరువ చేయటానికి పశు ఆరోగ్య శిభిరాలను నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి సాయిసతీష్‌రాజు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని మున్నంగి,చక్రాయపాలెం గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిభిరాన్ని రైతులతో కలసి పశువైద్యాధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు.ఈ సందర్భంగా సాయి సతీష్‌రాజు మాట్లాడుతూ ఉచిత పశువైద్య శిభిరాలు ఏర్పాటు వలన రైతులకు మేలు జరుగుతుందన్నారు.అనంతరం పశువైద్యాధికారులు పశువులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేసారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమూరు దీనమ్మ,చందు బాబూరావు,పశువైద్యాధికారులు జయశ్రీ,సుజాత,నవ్య,రైతులు తది

# పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో నేనున్నాను : కె.ఎస్.లక్ష్మణరావు

**తెనాలి, జనవరి 24 (ప్రభాతవార్త) :** కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని మరోసారి పట్టభద్రులు గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తమ వాణి వినిపించారు. స్థానిక ఎన్జీవో కళ్యాణ మండపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి యుటిఎఫ్ జిల్లా నాయకులు గయ సిద్ధోల అధ్యక్షత వహించిన సమావేశంలో పిడిఎఫ్ అభ్యర్ధి కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ మరోసారి పట్టభద్రుల అభ్యర్థిగా పోటీలో ఉన్నానని, తనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు, రాష్ట్ర సహాధ్యక్షురాలు కుసుమకుమారి, ఎన్.భావన్నారాయణ, కె.బాబుప్రసాద్, యుటిఎఫ్ నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీలలో

## ఎన్.ఎస్.ఎస్.ఎమ్.స్కూల్‌కు కళారంగ బంగారు పతకాలు

**తెనాలి, జనవరి 24 (ప్రభాతవార్త) :** జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీలలో ఎన్ఎస్ఎస్ఎమ్ స్కూల్ విద్యార్థులు బంగారు పతకాలను సాధించడం అభినందనీయమని మున్సిపల్ సహాయ కమీషనర్ లక్ష్మీపతి విజేతలను ప్రశంశించారు.



స్థానిక ఐతానగర్‌లోని ఎన్ఎస్ఎస్ఎమ్ హైస్కూల్ విద్యార్థులు నేషనల్ లెవెల్ టాలెంట్ సెర్చ్ చిత్రలేఖనం పోటీలలో తమ ప్రతిభను కనబరిచి, కళారంగ బంగారు పతకాలను సాధించిన మన్యం బదరీనాథ్, పిల్లి ఐశ్వర్య, పఠాన్ సనా కౌసర్‌ల అభినందన కార్యక్రమం స్కూల్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించగా, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీపతి ముఖ్య అతిధిగా పాల్గొని విజేతలను ప్రశంశించి బంగారు పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎమ్ సునీత, చిత్రలేఖన ఉపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

# తెనాలిలో కోటప్పకొండ మినీ మూవీ షూటింగ్

## -దర్శకులు నరేషదోనే, మణివరన్

**తెనాలి, జనవరి 24 (ప్రభాతవార్త) :** కోటప్పకొండ స్థల పురాణం ఆధారంగా వోటీటీకి, మినీ మూవీని రూపొందిస్తున్న నేపథ్యంలో తెనాలిలో శుక్రవారం ప్రముఖ జానపద నటుడు నరసింహారాజు శివుడిగా నాటించిన సన్నివేశాలను దర్శకులు నరేష్ దోనే, మణివరన్‌లు



చిత్రీకరించారు. ఈ మేరకు మినీ మూవీ వివరాలను స్థానిక మా ఏపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో సినీ దర్శకుడు దిలీప్‌రాజా వివరించారు. పేదవాడయిన తన భక్తుడు సాలంకయ్య ఇంటిలో శివయ్య ప్రత్యక్షమైన సన్నివేశాన్ని చిత్రీకరించినట్లు తెలిపారు. దర్శకత్వ విభాగంలో సహాయ దర్శకులుగా తన వద్ద శిక్షణలో ఉన్న నరేష్ దోనే, మణివరన్‌లను టాలీవుడ్‌కు దర్శకులుగా ఈ మినీ మూవీ ద్వారా పరిచయం చేసినట్లు దిలీప్‌రాజా తెలిపారు. మహాశివరాత్రి రోజున కోటప్పకొండకు లక్షలాదిగా భక్తులు తరలిరావడానికి గల కారణాలను విశ్లేషిస్తూ, వాస్తవ స్థలం పురాణాన్ని అందమయిన దృశ్యరూపంగా చిత్రీకరిస్తున్నట్లుగా ఆయన చెప్పారు. ఇందులో జానపద చిత్రాల నటుడు నరసింహారాజుతో పాటుగా బస్టాప్ కోటేశ్వరరావు, స్వామి, ఎర్రబాబు, సునీత, సత్యదేవ్‌స్వామి ప్రముఖ పాత్రల్లో నటిస్తున్నారు. మేకప్ గండికోట జనార్ధన్, కెమెరా మైనేని హరి శ్రీనివాస్, కాస్ట్యూమ్స్ పట్నాల పార్వతి, కాగా కథ, మాటలు స్క్రీన్‌ప్లే దర్శకత్వం నరేష్‌దోనే, మణివరన్ ఇదిలా ఉండగా శివరాత్రి పండుగ వేళ కొటప్ప కొండపై ఒటిటి మూవి ప్రత్యేక ఆకర్షణ కానుందని తెలిపారు.

# రౌడీయిజం రోడ్డెక్కితే శిక్షించడానికి చట్టం సిద్ధంగా ఉంది

## -టూటౌన్ సిఐ శ్రీరాములు నాయక్

**తెనాలి, జనవరి 24 (ప్రభాతవార్త) :** పట్టణంలో చోటుచేసుకుంటున్న అసాంఘీక కార్యకలాపాల రౌడీయిజం చేసే కేసులలో ఐతానగర్ ప్రాంత





రౌడీషీటర్ల పేర్లు తరచూ వినిపిస్తున్నాయని, ఉద్దేశ్య పూర్వకంగా దాడులు చేస్తే ఉపేక్షించబోమని, అటువంటి వారు చట్టానికి అతీతులు కారని శిక్షలు కఠినంగా ఉంటాయని టూటౌన్ సిఐ కె.శ్రీరాములు నాయక్ హెచ్చరించారు. సమోసాల చిరు వ్యాపారి శ్రీరామ్‌రాజ్‌పై జరిగిన భౌతిక దాడి కేసులో నిందితుడు ఐతానగర్ రౌడీషీటర్ నూతలపాటి అరుణ్‌కుమార్‌ను టూటౌన్ సిఐ శ్రీరాములు నాయక్ అరెస్టు చేసిన నేపథ్యంలో శుక్రవారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు నాయక్ మాట్లాడుతూ సమోసాల వ్యాపారి శ్రీరామ్‌రాజ్‌కు, రౌడీషీటర్ అరుణ్‌కుమార్‌కు మధ్య పరిచయం ఉందని, అరుణ్‌కుమార్ రౌడీషీటర్ కావడంతో శ్రీరామ్‌రాజ్‌ను తన అవసరాలకు ఉపయోగించుకుంటున్న క్రమంలో గురువారం కూడా గాంధీచౌక్‌లో వదలాలని డిమాండ్ చేశారు. మొదటి సారి గాంధీచౌక్‌లో డ్రాప్ చేసిన శ్రీరామ్‌రాజ్ రెండవ సారి డ్రాప్ చేయడానికి తనకున్న పనివత్తిడి కారణంగా నిరాకరించాడు. దీంతో తన మాట వినలేదన్న కారణంగా అరుణ్‌కుమార్ తన రౌడీయిజం ప్రదర్శించి శ్రీరామ్‌రాజ్‌పై భౌతిక దాడి చేశాడు. టూటౌన్‌లో కేసు నమోదు చేసిన క్రమంలో అరుణ్‌కుమార్ కోసం నాలుగు టీములుగా ఏర్పడి గాలింపు చేపట్టామన్నారు. శుక్రవారం ఉదయం ఆర్టీసి బస్టాండ్‌లో అరుణ్‌కుమార్‌ను అరెస్టు చేసినట్లు సిఐ శ్రీరాములు నాయక్ మీడియాకు వివరించారు. ముద్దాయిని కోర్టుకు హాజరు పర్చనున్నట్లు తెలిపారు. తరచూ పట్టణంలో వెలుగ చూసే రౌడీయిజం సంఘటనలకు ఐతానగర్ పేరు ఎక్కువగా వినపడుతుందని రౌడీషీటర్లు తమ ఉనిఖిని చాటుకునేందుకు చేస్తున్న ఆగడాలను ఉపేక్షించబోమన్నారు. ఈ మీడియా సమావేశంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ గోవర్ధన స్వామి సన్నిధానంలో సువాశినుల కుంకుమార్చన పూజలు



**తెనాలి, జనవరి 24 (ప్రభాతవార్త) :** తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా హిందూ ధర్మప్రచార పరిషత్ గుంటూరు జిల్లా శాఖ నిర్వహణలో నిర్వహించిన సామూహిక కుంకుమార్చన పూజలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. స్థానిక రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ గోవర్ధన స్వామి ఆలయంలో శుక్రవారం హిందూధర్మ ప్రచార పరిషత్ పర్యవేక్షణలో విశ్వహిందూ పరిషత్ మహిళా శక్తి, హరినామ సంకీర్తనా బృందం సంయుక్త నిర్వహణలో ఏర్పాటు చేసిన సామూహిక కుంకుమార్చన పూజలలో వందలాది మంది సువాశినీలు పాల్గొని భక్తి మీర కుంకుమ పూజలు నిర్వహించారు. అర్చక స్వాములు, తమిరిశ రఘు, మాధవ్, కేశవ్‌లు వేద మంత్రాలతో పూజా విధులు నిర్వహించారు. పుష్యమాసం, అనూరాధ నక్షత్రం ప్రాధాన్యతా క్రమంలో సామూహిక కుంకుమ పూజల దా ్వరా విశేష ఫలితాలు లభిస్తాయని అర్చక స్వాములు తెలిపారు. హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా గోవర్ధన స్వామి ఆలయంలో విశేష ఆధ్యాత్మిక సేవలకు ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మల్లేశ్వరి, అమ్మణ్ణి, లక్ష్మీకుమారి, పెరవలి వంశీ, తన్నీరు శివశంకర్, అందే బాలచంద్రమౌళి, పి.రామాంజనేయులు, ఏ.మారుతిప్రసాద్, తదితర భక్తులు పాల్గొన్నారు.

# నరసరావుపేట టూటౌన్ ఎస్ఐగా లేఖ ప్రియాంక



నరసరావుపేట, జనవరి 25 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణ టూటౌన్ ఎస్ఐగా లేఖ ప్రియాంక శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహిళా పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై టూటౌన్‌కు రావటం జరిగిందన్నారు. కాగా గతంలో తాను రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహించానని తెలిపారు. తమ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతాలకు సంబంధించి తీసుకునేచర్యలకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారం కోరుతున్నామని పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన పట్టణంలో లా అండ్ అర్డర్ అమలకు తన వంతు కృషి చేస్తామని ఎస్ఐ లేఖ ప్రియాంక తెలిపారు.

# డాక్టర్ ఎన్‌వి సుందరాచారికి గోల్డు మెడల్ ప్రధానం

**తెనాలి, జనవరి 24 (ప్రభాతవార్త) :** గుంటూరు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.సుందరాచారికి డాక్టర్ వడ్లమూడి సీతారావమ్మ మెమోరియల్ గోల్డు మెడల్ ప్రధానోత్సవ కార్యక్రమం శుక్రవారం ఐఎమ్ఎ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన



సమావేశంలో డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి, ఐఎమ్ఎ అధ్యక్షులు డాక్టర్ అనీల్‌కుమార్ చేతుల మీదుగా డాక్టర్ సుందరాచారికి అవార్డును గోల్డు మెడల్‌ను ప్రధానం చేశారు. స్పెక్ట్రమ్ ఆఫ్ మూమెంట్ డిజార్డర్స్ అనే టాపిక్ మీద సుందరాచారి సుదీర్ఘపన్యాసం చేసి వైద్యులకు పూర్తి అవగాహన కల్పించారు. సాధారణంగా నరాల బలహీనతతో వచ్చే సమసస్యలు చేతులు కదలిక తల తిరగడం వంటి వ్యాధులను ఎలా కనిపెట్టవచ్చో దానికి సరైన సమయంలో ఎలాంటి ట్రీట్మెంట్ చేయవచ్చునో ఉదహరించారు. డాక్టర్ జి.మధు ప్రభాకర్‌బాబు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పావని ప్రియాంక, జాయింట్ సెక్రటరీ డాక్టర్ చందు ఉదయ్, కోశాధికారి డాక్టర్ శ్యాంప్రసాద్, సీనియర్ వైద్యులు పి.దక్షిణామూర్తి, చందు సాంబశివుడు, డా.సోమశేఖర్, డా.భానుప్రసాద్, డా.సాంబశివరావు, డా.విశ్వామోహన్‌రావు, డా.శేషగిరిరావు, డా.విజయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

25-1Pg5.qxd:25-1Pg5.qxd 01/01/01 9:21 AM Page 1



## వక్ఫ్ జెపిసి సమావేశంలో నిరసన
# పదిమంది విపక్ష ఎంపిల సస్పెన్షన్



**న్యూఢిల్లీ, జనవరి 24:** వక్ఫ్‌బిల్లుపై ఏర్పాటుచేసిన పార్లమెంటరీ ప్యానెల్‌లో పది మంది విపక్ష ఎంపిలు సస్పెన్షన్‌కు గురయ్యారు. వీరిలో మజ్లిస్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ కూడా ఉన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు అనేక సవరణలు సూచిస్తోందని, వక్ఫ్‌బోర్డుల పనితీరును కూడా మార్చివేస్తోందని, ముస్లిమేతర వ్యక్తులు, కనీసం ఇద్దరు మహిళాసభ్యులను నియమించాలన్న అంశంపై మైనార్టీ ఎంపిలు తీవ్రంగా వ్యతిరేకించారు. టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ, మజ్లిస్ నేత అసదుద్దీన్ ఒవైసి, డిఎంకె ఎ రాజాలను జెపిసి కమిటీనుంచి ఒకరోజు సస్పెండ్‌చేస్తున్నట్లు కమిటీ ఛైర్మన్ ఆదేశించారు. 1955 నాటి వక్ఫ్ చట్టంలోని 44 సెక్షన్లకు అనేక మార్పులను ప్రతిపాదించడాన్ని వీరు వ్యతిరేకించడంతో సస్పెండ్‌చేసారు. జెపిసి శుక్రవారం విచారణ సమయంలో ప్యానెల్ సభ్యులమధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. విపక్ష ఎంపిలు సమావేశం ప్రొసీడింగ్స్‌పై తీవ్రనిరసన వ్యక్తం చేస్తూ నినాదాలుచేసారు. తమకు ఈ బిల్లు అధ్యయనం చేసేందుకు తగినంత సమయం ఇవ్వలేదని వాదించారు. జమ్ముకాశ్మీర్ మతపెద్ద మీర్వాయిజ్ ఉమర్‌ఫరూక్ తన వాదనలు వినిపిస్తున్న సమయంలోనే జెపిసి ముందు ఈనిరసనలు జరిగాయి. అధికారంలో ఉన్న బిజెపి సభ్యుల వైఖరి పట్ల విపక్ష ఎంపిలు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ వారిపై ఆరోపణలుచేసారు. హడావిడిగా ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి కారణం వచ్చేనెలలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు ఉండటమేనని విపక్ష ఎంపిలు వాదించారు. కొద్దిసేపు వాయిదాపడిన తర్వాత కూడా మళ్లీ అదేపరిస్థితి కొనసాగింది. మీర్వాయిజ్ ఆధ్వర్యం లోని ప్రతినిది . బృందంమళ్లీ ప్యానెల్‌ముందుకు వచ్చింది. అయినా కూడా నిరసనలు ఆగలేదు. టిఎంసి బెనర్జీతోపాటు కాంగ్రెస్‌కు చెందిన నసీర్ హుస్సేన్ కమిటీముందు తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. కమిటీ విచారణమొత్తం ఒక ఫార్సు అని అన్నారు. బిజెపికి చెందిన నిషికాంత్‌దూబే అభ్యంతరం చెపుతూ పార్లమెంటరీ సాంప్రదాయాలకు వ్యతిరేకంగా వారి వైఖరి ఉన్నదని మెజార్టీ వాణిని తొక్కిపెట్టేప్రయత్నంచేస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్‌బిల్లుకు సవరణలకకు తాను మద్దతివ్వలేనని మతపరమైన అంశాల్లోప్రభుత్వ జోక్యం పెరుగుతున్నదని అన్నారు. మా సలహాలు సిఫారసులు పరిగణనలోనికి తీసుకుంటారనే ఆశిస్తున్నామని, ముస్లిం ప్రజానీకాన్ని అణిచివేసే ప్రయత్నాలుచేయరని, మైనార్టీలకు అధికారం లేకుండాచేస్తారని భావించడం లేదన్నారు. కమిటీలో ముస్లిమేతర సభ్యులుండాలని, కనీసం ఇద్దరు మహిళలు ఉండాలన్న సెక్షన్‌ను వ్యతిరేకిస్తున్నారు. ఇక కేంద్ర వక్ఫ్ మండలిలో అయితే ముగ్గురు ఎంపిలు, ఒక కేంద్ర మంత్రి ఉండాలని, ఇద్దరు మాజీ న్యాయ మూర్తులు, జాతీయస్థాయిలో ప్రతిష్టకలిగిన నలుగురు వ్యక్తులను, సీనియర్ ప్రభుత్వ అధికారులను నియమించాలని వారు కూడా ఇస్లామిక్ విశ్వాసం ఉన్నవారుగా ఉండకూడదని నిర్దేశించారు. అలాగే వక్ఫ్‌మండలి భూమి తమదేనని చెప్పకూడదని నిర్దేశిస్తోంది. ముస్లింలనుంచి విరాళాలను కూడా కట్టడిచేయాలని మరో సవరణ స్పష్టంచేస్తోంది. కాంగ్రెస్‌కు చెందిన కేసి వేణుగోపాల్‌మాట్లాడుతూ ఈ బిల్లు మతవిశ్వాసాలపై దాడిచేస్తున్నదని ఆరోపించారు. ఒవైసీ, డిఎంకె కణిమొజిలు మాట్లాడుతూ రాజ్యాంగంలోని 15వ అధికరణం, 30వ అధికరణం నేరుగా ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. ఈ కమిటీ వాస్తవానికి నవంబరు 29కల్లా నివేదిక అందించాలని నిర్దేశించినా దడువును పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసే చివరిరోజువరకూ పొడిగించారు. ఈ పొడిగింపును అటు అధికార బిజెపి ఎంపిలు, ఇటు విపక్ష ఎంపిలు కూడా కోరారు.

### అమెరికాలో 500 మందికిపైగా
## అక్రమ వలస దారుల అరెస్టు



**వాషింగ్టన్, జనవరి 24:** అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వచ్చీ రాగానే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపారు. దేశంలోకి అక్రమంగా ప్రవేశించడంతోపాటు దొంగతనాలకు, హింసకు పాల్పడే వారిని నిర్బంధించే బిల్లుకు ఇప్పటికే అమెరికా ప్రతినిధుల సభ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. తాగాజా ట్రంప్ ఆదేశాల మేరకు అమెరికా వ్యాప్తంగా 500 మందికిపైగా అక్రమ వలసదారులను పోలీసులు అరెస్టు చేశారు. వందల మందిని దేశం నుంచి పంపించేశారు. ఈ వివరాలను శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ వెల్లడించారు.

'ట్రంప్ యంత్రాంగం ఇప్పటివరకూ 538 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసింది. వీరంతా ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా, లైంగిక నేరాల వంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారే. ఇక, అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. సైనిక విమానాల్లో వందల మంది అక్రమ వలసదారులను దేశం నుంచి బయటకు పంపించేశాం. ఎన్నికల్లో ట్రంప్ ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నారు' అని కరోలిన్ వివరించారు.

జనవరి 20న ట్రంప్ అధ్యక్షుడి ప్రమాణస్వీకారం చేయగానే.. అమెరికా ప్రజల రక్షణకు సంబంధించిన పలు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. 'గత నాలుగేళ్లలో అమెరికాలో అక్రమ వలసదారులు పోటెత్తారు. లక్షల మంది సరైన పత్రాలు లేకుండానే మన సరిహద్దులు దాటి దేశంలోకి వచ్చారు. ఆ తర్వాత ఇక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ దేశ భద్రత, ప్రజల రక్షణకు ముప్పుగా మారుతున్నారు. అందుకే అక్రమ వలసదారుల కట్టడికి చర్యలు తీసుకుంటున్నాం' అని ట్రంప్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మరోవైపు, ట్రంప్ ఆదేశాలతో దక్షిణ సరిహద్దు రక్షణకు 1,500 మంది తమ సిబ్బందిని పంపుతున్నామని పెంటగాన్ ఇటీవల వెల్లడించింది. ఇదిలా ఉండగా అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తున్న నేపథ్యంలో మెక్సికో తన సరహిద్దు రాష్ట్రాల్లో శరణార్థుల శిబిరాలు ఏర్పాటు చేస్తోంది. టెక్సాస్‌లోని ఎల్‌పాసో సరిహద్దుకు ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో పెద్ద ఎత్తున శిబిరాలను నిర్మిస్తోంది.

# సంతల్లో అద్దెకు మహిళలు!
## మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్‌లలో దురాచారం



**న్యూఢిల్లీ, జనవరి 24:** సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే అంశం. ఆధునికత పెరుగుతున్న రోజుల్లో నాగరిక సమాజంలో కూడా ఇలాంటి దురాచారాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయంటే అది పాలకుల తప్పిదమే. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదుగుతున్న భారత్‌లో కూడా అందులోనూ ప్రధాని మోడీ స్వరాష్ట్రంలో కూడా ఇలాంటి దురాచారాలు చోటుచేసుకోవడం శోచనీయం. మధ్యప్రదేశ్, రాజస్థాన్ ,గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లలో మహిళలను అద్దెకిచ్చే సాంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోంది. మధ్యప్రదేశ్‌లోని శివపురిలో ధడీచాప్రత పేరుతో ప్రత్యేకించి ఒక సంతను కూడా నిర్వహిస్తున్నారు. ఇక్కడ మహిళలను అద్దెకు తీసుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి కూడా పురుషులు వస్తుంటారు. 15వేల నుంచి మొదలైన అద్దె లక్షల వరకూ ఎగబాకుతున్నది. ఈ వ్యవస్థను సాంప్రదాయం అనాలా లేక దురాచారం అనాలో కూడా తెలియని విధంగా పురాతన మూర్ఖత్వ విధానాలను కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా ఈ ఒప్పందాన్ని ఎప్పుడైనా సరే అద్దెకు వెళ్లిన మహిళ రద్దు చేసుకునేలా బాండ్‌పత్రాలు కూడా సిద్ధం చేస్తారు. ఈ సంతల్లో కన్యలకయితే మరింత ఎక్కువధర పలుకుతుంది. ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించే హక్కు ఆ మహిళలకు ఉంటుంది. అద్దెకు వెళ్లిన ఇంట్లో తనకు ఇబ్బందులు ఎదురయినా అసౌకర్యంగా ఉన్నా మరే ఇతర కారణం అయినా సరే ఆమె తన ఒప్పందాన్ని రదు చేసుకోవచ్చు. ఒప్పందంలో ఈ విషయం స్పష్టంగా పొందుపరుస్తారు. పెళ్లికి తగిన యువతి దొరకని వారు ఇంట్లోని వయో వృద్ధుల సంరక్షణకోసం కూడా మహిళలను ఇలా అద్దెకు తీసుకుంటారు. ఇలాంటి ఆచారమే రాజస్థాన్; గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లలోని కొన్ని సామాజాకి వర్గాల్లో ఉంది.

రాజస్థాన్‌లో ఈ సాంప్రదా యాన్ని నటప్రత అని పిలుస్తారు. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ ఎవ్వరూ ఫిర్యాదులుచేయరు. చేసినా వారికి ఏదోరకంగా పరిహారం రూపంలో ముట్టజెప్ప డమో లేక బెదిరించో నయాన్నోభయాన్నో గ్రామపెద్దలు ఉపసంహరించుకునేలా ఆతడిని ఒప్పిస్తారు. మహిళల కాంట్రాక్టుకాలం పూర్తం ఐతే రెన్యువల్ చేసుకోవచ్చు. ఎక్కువ అద్దెను కూడా చెల్లించవచ్చు. ఒకవేళ ఉపసంహరించు కోవాలంటే మహిళ ప్రత్యేక అఫిడవిట్ ఇవ్వాలి. మరొకరు ఎక్కువ సొమ్ములిస్తామంటే ఆ మహిళా మొదటి కాంట్రాక్టును రద్దుకూడా చేసుకోవచ్చు. పోలీసులకు ఈ దురాచారం అంతా తెలిసినా కూడా న్యాయపరంగా చట్టపరంగా చర్యలు తీసుకోలేకపోతున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన యువతులే ఈ దురాచారానికి బానిసలవుతున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికలు కూడా ఈ దురాచారంలో కూరుకుపోతున్నారు. జార్ఖండ్, బీహార్, పశ్చిమబెంగాల్‌లనుంచి కూడా అక్రమ రవాణాతో వీరిని తెచ్చుకుంటున్నారు. గుజరాత్‌లో అయితే భరూచ్ జిల్లాలోని నేత్రంగ్ తాలూకాలో రెండేళ్లక్రితం ఇలాంటి సంఘటనే వెలుగులోకి వచ్చింది. మెహసానాలోని ఒక పటేల్‌కు నెలసరి ఎనిమిదివేల వంతున భార్యను అద్దెకు పంపించిన ఉదంతం వెలుగులోకి వచ్చింది.

ఇదేక్రమంలో మెహ సానా, పటాన్, రాజ్‌కోట్, గాంధీనగర్ ఇతర జిల్లాల్లో కూడా ఈ అద్దె వ్యవహారంలోబ్రోకర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు. నేత్రంగ్, వాలియా, దేదిపాద, సక్‌బారా, రాజపిపాలా, జఘాదియా ప్రాంతాల్లోని వాసావా తెగకు చెందిన గిరిజన కుటుంబాలు ఎక్కువ వస్తున్నారు. ఈ బ్రోకర్లను అక్కడ చేతియాలుగా పిలుస్తారు. వారంతా బసకాంత, మెహసానా, అహ్మదాబాద్ జిల్లాల నుంచి వచ్చి పటేళ్లకు వీరి యువతులను అద్దెకిచ్చే ఒప్పందాలు తయారుచేస్తారు. ఠాకూర్, పటేళ్ల కుటుంబాలు ఈ యువతులను అద్దెకు తీసుకెళుతుంటాయి. బ్రోకర్లు పటేళ్లనుంచి రూ.65నుంచి 70వేలు ఛార్జి చేస్తే వాసావా కుటుంబాలకు 15వేలనుంచి 20వేలు చెల్లిస్తారు. గిరిజన ప్రాంతాల్లో అయితే రూ.500 నుంచి రూ.60వేలవరకూ ఇస్తారు. ఈ వ్యాపారంలో బ్రోకర్లే నెలకు రూ.1.5 లక్షల నుంచి రూ.2లక్షలు సంపాదిస్తున్నారని అంచనా. ఎవ్వరూ ఫిర్యాదులుచేసేందుకు ముందు కురావడంలేదని అందువల్లనే తామేమీ చేయ లేకపోతున్నామని అంకలేశ్వర్‌కు సంబంధించిన పోలీసులు చెపుతున్నారు. ఉత్తరగుజరాత్, సౌరాష్ట్రల్లోని మారుమూల ప్రాంతాల్లో ఇప్పటికీ ఈ దురాచారం కొనసాగుతున్నట్లు మానవహక్కుల సంఘాలు ఘోషిస్తున్నాయి. రాజస్థాన్‌లోని పలుజిల్లాల్లో అమలులో ఉన్న ఈ నటప్రతపై జాతీయ మానవహక్కులసంఘం తీవ్రంగా పరిగణించింది. అరికట్టే చర్యలు చేపట్టాలని కేంద్ర మహిళాశిశు సంరక్షణ శాఖతోపాటు ఆనాలుగు రాష్ట్రాలను కోరింది.

రాజస్థాన్‌లోని ప్రతాప్‌గఢ్‌జిల్లాకు చెందిన ఒక వ్యక్తినుంచి ఫిర్యాదులు అందాయి. తన కుమార్తెను కిడ్నాప్ చేసారని ఫిర్యాదు చేయడంతో కేసు చేపట్టిన పోలీసులు అనేక విషయాలు వెలుగుచూసాయి. వీటిని తీవ్రంగా పరిగణించిన జాతీయ మానవ హక్కులసంఘం ఈ దురాచారం మహిళలను కించపరిచేదిగా ఉందని వెంటనే రద్దుచేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేసింది.

## ఉ.కొరియా అధ్యక్షుడు చాలా స్మార్ట్.. ఆయనతో భేటీ అవుతా: ట్రంప్



**వాషింగ్టన్, జనవరి 24:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్‌తో త్వరలో భేటీ అవుతానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. గతంలో కూడా వీరిద్దరూ సమావేశమైన విషయం విదితమే. ఇరు దేశాల చర్చలపై తాజాగా ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ స్పందిస్తూ.. 'తప్పకుండా అతడికి నేనంటే ఇష్టం' అని వ్యాఖ్యానించారు. కిమ్ చాలా స్మార్ట్ అని కొనియాడారు. దక్షిణ కొరియా, అమెరికా నుంచి ముప్పు పొంచి ఉందని ఉత్తర కొరియా ఇటీవల ఆరోపించిన నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తమపై దాడికి పాల్పడితే ఎదుర్కోవడానికి అణ్వాయుధాలు సమకూర్చుకుంటున్నట్లు ప్యాంగ్‌యాంగ్ కొన్నాళ్ల క్రితం హెచ్చరించింది. గతంలో ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో కిమ్ విషయంలో పట్టువిడుపులతో వ్యవహరించారు. కొన్ని సందర్భాల్లో కఠినంగా ఉన్నా మరికొన్నిసార్లు చూసీ చూడనట్లు పోయారు. 2019లో వియత్నాంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. కానీ, అణ్వాయుధాలు వదిలేసే విషయంలో ఉత్తరకొరియా వెనక్కి తగ్గకపోవడంతో ఆ చర్చలు విఫలం అయ్యాయి. బైడెన్ అధికారంలోకి వచ్చాక ఇరు దేశాల మధ్య దూరం పెరిగింది. తాజాగా అగ్రరాజ్యం విషయంలో కిమ్ వైఖరి మరింత కఠినంగా మారింది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక కూడా ఎటువంటి వ్యక్తిగత దౌత్యాలు నడపకూడదని ఆయన నిర్ణయించారు.

ఉభయ కొరియాల మధ్య కొన్నాళ్లుగా ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. గతేడాది వరుసగా ప్యాంగ్‌యాంగ్ క్షిపణి పరీక్షలు చేయడం, చెత్త బెలూన్లు పంపడం వంటి కవ్వింపు చర్యలతో సియోల్‌తో సంబంధాలు పూర్తిగా దిగజారాయి. కొన్నాళ్ల క్రితం నాటి యుఎస్ విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ దక్షిణ కొరియాలో పర్యటించారు. అదే సమయంలో తూర్పు సముద్రంలోకి కిమ్ సేన బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది.

## అమెరికన్లు సైతం మూల్యం చెల్లించుకోవాల్సిందే
### ట్రంప్ టారిఫ్ బెదరింపులపై కెనడా ప్రధాని ట్రూడో



**ఒట్టావో, జనవరి 24:** తమ దేశ ఉత్పత్తులపై అదనపు సుంకాలు విధిస్తే అమెరికాలోని వినియోగదారులే అధిక మొత్తం చెల్లించాల్సి ఉంటుందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో హెచ్చరించారు. ఫిబ్రవరి 1 నుంచి కెనడా, మెక్సికో నుంచి వచ్చే దిగుమతులపై 25 శాతం టారిఫ్ విధించనున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రూడో మరోసారి దీనిపై స్పందించారు. 'జనవరి 20, ఫిబ్రవరి 1, ప్రేమికుల రోజు బహుమతిగా లేదా ఏప్రిల్ 1 ఇలా ట్రంప్ తన నిర్ణయంపై ఎప్పుడు ముందుకెళ్లినా తగినట్లు స్పందించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఆయన నిర్ణయం అమలు చేస్తే అమెరికా వినియోగదారులే మూల్యాం చెల్లించాల్సి ఉంటుంది. ఈ చర్యలను మేము కోరుకోవడం లేదు ట్రంపే కావాలనుకుంటున్నారు. ఆర్థిక వృద్ధిని పెంచుతానంటూ ఆయన పేర్కొన్న నేపథ్యంలో మాతో వాణిజ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలి. కానీ, ఆయన అందుకు విరుద్ధంగా వెళ్తున్నారు' అని ట్రూడో పేర్కొన్నారు. అమెరికాలోని 36 రాష్ట్రాలకు కెనడా అత్యధికంగా ఎగుమతులు చేస్తోంది. నిత్యం 3.6 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు సరిహద్దులు దాటుతున్నాయి. అగ్రరాజ్యంలో ఒకరోజు వినియోగించే చమురులో దాదాపు నాలుగోవంతు కెనడా నుంచే వస్తోంది. ఇక అగ్రరాజ్యం నుంచి స్టీలు, గాజు ఉత్పత్తులతో పాటు ఫ్లోరిడా ఆరెంజ్ జ్యూస్ కెనడా దిగుమతి చేసుకుంటోంది.

## ఖలేదా జియాకు పనిచేసాడనే నాకుమారుడిని ఈకేసులో ఇరికించారు
### సైఫ్ కేసులో నిందితుడి తండ్రి ఆరోపణలు



**కోల్‌కత్తా, జనవరి 24:** బాలివుడ్ నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై కత్తిదాడిచేసిన నిందితుడు షరిఫుల్ ఇస్లామ్ షెహజాద్ బంగ్లాదేశీయుడన్నది రుజువయిన సంగతి తెలిసిందే. ఈకేసులో మరో ట్విస్ట్‌కూడా నెలకొంది. బంగ్లాదేశ్ నేషనల్‌పార్టీ కార్యకర్త అని ఆతడి తండ్రి వమ్మద్ రుహెల్ అమిన్ శుక్రవారం వెల్లడించాడు. ఒక ఆంగ్ల టివి ఆతడితో ఫోన్‌లో సంభాషించగా ఆమిన్ మాట్లాడుతూ తన కుమారుడిని అక్రమంగా కేసులో ఇరికించారన్నారు. షెహజాద్ మేఘాలయ సరిహద్దుల మీదుగా డాకీ నది దాటి బంగాల్‌లో కొంతకాలం బసచేసాడని తేలింది. ఆతర్వాత ఉద్యోగంకోసం ముంబయికి మకాం మార్చాడు. ఆనాటి అవామి లీగ్ ప్రధాని షేక్ హసీనా వేధింపులనుంచి తట్టుకోలేకనే తనకుమారుడు షెహజాద్ భారత్‌కు పారిపోయాడని, బిఎన్‌పి తరపున మాజీ ప్రధాని ఖలిదాజియాకోసం పనిచేసారని అందుకే కక్షకట్టి వేధించారన్నాడు. ఇంక తనను బంగ్లాలో ఉండనివ్వరనే ఇండియాకు గత ఏడాది వెళ్లిపోయాడని, 16 ఏళ్ల పాటు బంగ్లాలో కొనసాగిన హసీనా ప్రభుత్వంలో తనపై అనేక అక్రమకేసులు బనాయించారని, మొబైల్‌చోరీ కేసు కూడా నమోదయిందని, రాజకీయ వాతావరణం పూర్తిగా చెడిపోవడంతో తనకుమారుడు దేశం వీడి వెళ్లిపోయాడన్నారు. నిందితుడి నుంచి బంగ్లాదేశీ పత్రాలుకూడా స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. తనకుమారుడిని ఎంతో హింసించారని, ఎలాంటి నేరాలు లేకపోయినా ఇద్దరుమారులు కూడా బిఎన్‌పికి పనిచేసారన్నకక్షతోనే ఇలాచేసారని ఆరోపించారు. నాకుకూడా ఒక పదవి ఉందని తనపైనా ఎన్నో కేసులు పెట్టారని ఆరోపించాడు. థాణెలో పోలీసులు అరెస్టుచేసినట్లు చెపుతున్న వ్యక్తి తన కుమారుడు కాదని, సిసిటివిలో చూపిస్తున్న వ్యక్తి తన కుమారుడు కానేకాదన్నారు. ఆతని వయసు 30 ఏళ్లని ముందునుంచే తన కుమారుడికి పెద్దముఖం అని చెపుతూ సిసిటివిలో చూపించిన వ్యక్తి రెండువైపులా జుట్టు ఎంతో బారుగా పెంచుకున్నాడని అన్నారు. ఆతని జుట్టు కళ్లవరకూ వస్తుం దని అలాంటి జుట్టు తన కుమారుడికి లేదని అన్నారు. తన కుమారుడు జుట్టును ఎప్పుడూ పొడుగ్గా ఉంచుకోడని తనకుమారుడిని కావాలనే ఈ కసులో ఇరికించారని అన్నాడు. షెహజాది బంగ్లాదేశీ పౌరసత్వం కూడా ఇపుడు మహా రాష్ట్రలోని అధికార విపక్షాలమధ్య వాడివేడి వాగ్వాదాలను పెంచింది. మహారాష్ట్ర ఓడరేవుల మంత్రి నితిష్‌రాణె మాట్లాడుతూ ఖాన్‌పై దాడినిజం కాదని, ఇదొక చెత్త సంఘటన అని అన్నారు. ఇదిలా ఉంటే పోలీస్ కస్టడీని పొడిగించారు. ఈనెల 29వరకూ పోలీస్ కస్టడీని పొడిగిస్తున్నట్లు మేజిస్ట్రేట్‌వెల్లడించారు. కీలక మైన ఆధారాలకోసం నిందితుడు విడిచిపెట్టిన దుస్తులకోసం కూడా ఆతడి కస్టడీ అవసరమిన భావిస్తున్నారు. షెహజాద్ తండ్రిలాగే ఆతడి న్యాయవాదికూడా అదే తరహాలో మాట్లాడుతూ తన క్లయింట్ అమాయకుడని వాదిస్తున్నారు. ఆతడిని ఈకేసులో బలిపశువును చేస్తున్నార న్నారు. అయితేపోలీసులు మాత్రం తానే ఈ పని చేసినట్లు షెహజాద్ అంగీకరించాడని చెపుతున్నారు. తన క్లయింట్‌తో బలవంతంగా నేరాంగీకారం చేయించారని న్యాయవాది ఆరోపించారు.

### అబార్షన్లకు వ్యతిరేకంగా ఆందోళన చేసిన 23 మందికి
### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ క్షమాభిక్ష!

**వాషింగ్టన్, జనవరి 24:** అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. అబార్షన్లకు వ్యతిరేకంగా ఆందోళనలు చేసిన 23 మందికి ఆయన క్షమాభిక్ష ప్రసాదించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారని వైట్‌హౌస్ పేర్కొంది. 2020లో వాషింగ్టన్‌లోని ఓ ప్రసూతి ఆసుపత్రి వద్ద అబార్షన్లకు వ్యతిరేకంగా పలువురు చేపట్టిన నిరసనలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. దీంతో అక్కడి సిబ్బందితో పాటు రోగులు భయభ్రాంతులకు గురయ్యారు. వీటికి నాయకత్వం వహించిన లారెన్ హ్యాండీతో సహా 23 మందిపై కేసు నమోదు చేశారు. ఆ తర్వాత దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. లారెన్ హ్యాండీ ఇంట్లో అయిదు పిండాలను అధికారులు కనుగొన్నారు. ఈ నేపథ్యంలోనే ఆమెకు అయిదేళ్ల జైలు శిక్ష పడింది. తాజాగా వారందరికీ ట్రంప్ క్షమాభిక్ష ప్రసాదించారు. నిరసనకారులపై విచారణ జరగకూడదు. వారికి క్షమాభిక్ష ప్రసాదించే ఉత్తర్వులపై సంతకం చేయడం గౌరవప్రదమైంది అని ట్రంప్ పేర్కొన్నారు. మార్చ్ ఫర్ లైఫ్ అంటూ అబార్షన్లకు వ్యతిరేకంగా నిర్వహించనున్న నిరసనలకు ముందు ఈ క్షమాపణ ఉత్తర్వులు వెలువడటం గమనార్హం.





## అధికారంలోకి వస్తే పూర్వాంచల్‌కి ప్రత్యేక మంత్రిత్వశాఖ
### ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్వాంచల్ ఓటర్లకు గాలం

**న్యూఢిల్లీ,జ నవరి 24:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పూర్వాంచల్ కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖ, ప్రత్యేక బడ్జెట్ కూడా ఏర్పాటుచేస్తామని ప్రకటించింది. ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీలోని ప్రపంచ స్థాయి మౌలికవనరులు అన్నింటిని వ్యర్థాలుగా మార్చివేసిందని కాంగ్రెస్‌నేతలు ఆరోపించారు. ఆప్ ప్రభుత్వం ఒక్క ఆరోగ్యరంగంలోనే 382 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని పేర్కొన్నారు. ఢిల్లీ కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ బీహార్‌యూనిట్ అధ్యక్షుడు కేంద్రమాజీ మంత్రి అఖిలేష్‌ప్రసాద్ సింగ్ మాట్లాడుతూ ఢిల్లీ అంతర్జాతీయ స్థాయి నగరంగా మారాల్సి ఉందని, పూర్వాచంలీలకు ఈ అభివృద్ధిలో కీలకపాత్ర ఉందని అన్నారు. అందుకోసమే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రత్యేకించి బడ్జెట్, ప్రత్యేకపూర్వాంచలి మంత్రిత్వశాఖను ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా వారికి ఆరోగ్యం, విద్యారంగాల్లో కూడా కీలకంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. తూర్పు ఉత్తరప్రదేశ్, బీహార్, జర్కాండ్ రాష్ట్రాలనుంచి వచ్చి ఢిల్లీలో నివసిస్తున్నవారిని పూర్వాంచలి ప్రజలని పిలుస్తారు. ఎన్నికల్లో వీరి ఓట్లు అత్యంత కీలకం కానున్నాయి. అనేక నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపు ఓటములు వీరి ఓట్లే నిర్ణయిస్తాయన్నారు. ఇపుడు కాంగ్రెస్, బిజెపి, ఆప్ పార్టీలు ప్రస్తుత ఎన్నికల్లో వారిని హామీలతో ఊరిస్తున్నాయి.

కాంగ్రెస్ నేత సుప్ర పియా శ్రీనాతే మాట్లాడుతూ పూర్వాంచలిలు దేశంలోని నలుమూలలకు వెళ్లారని, వారు వెళ్లిన చోటల్లా అభివృద్ధిచేసారని అన్నారు. అయితే వారి హక్కులపరంగా మాత్రం వారికి న్యాయం జరగలేదని కాంగ్రెస్ వారికి న్యాయంచేస్తుందని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి ఐదున పోలింగ్, ఎనిమిదవ తేదీ ఓట్లలెక్కింప జరుగుతుంది.

## టిడిఎస్ వల్ల ప్రాథమిక హక్కులకు భంగం
### హైకోర్టుకు అప్పీలు చేయాలన్న సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, జనవరి 24:** ఆదాయపు పన్ను చట్టం కింద పన్ను వసూలుకు అనుసరిస్తున్న టిడిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఓ వ్యక్తి సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనివల్ల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. అయితే ఈ పిటిషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించింది. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలంటూ పిటిషనర్‌కు సూచించింది. ప్రతిచోట అనుసరిస్తున్న టిడిఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఆయన తరఫున మరో లాయర్ అశ్వినీ దూబే ఈ వ్యాజ్యాన్ని వేశారు.

టిడిఎస్ విధానం సమానత్వపు హక్కుతో పాటు అనేక ప్రాథమిక హక్కుల్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. ఎలాగైనా దీన్ని రద్దు చేయాలని కోరారు. దీనిపై వాదనలు విన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌ల సారథ్యంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. లోపభూయిష్టంగా ఉన్న ఈ వ్యాజ్యాన్ని తాము విచారణకు స్వీకరించలేమని పేర్కొంది. టిడిఎస్ విధానం అన్ని దేశాల్లోనూ అమలవుతోందని గుర్తు చేసింది. కావాలంటే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు ధర్మాసనం సూచించింది.



## వ్యాపారంలో అక్రమాలకు పాల్పడ్డ భారతీయవ్యాపారికి అమెరికాలో జైలుశిక్ష

**వాషింగ్టన్, జనవరి 24:** అమెరికాలో అక్రమంగా బంగారం వ్యాపారం చేస్తూ ఓ భారతీయుడు అడ్డంగా బుక్కయ్యాడు. ముంబయికి చెందిన మోనిష్‌కుమార్ దోషిషాకు 30 నెలల జైలుశిక్ష విధిస్తూ యూఎస్ కోర్టు తీర్పునిచ్చింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం ముంబయికి చెందిన మోనిష్‌కుమార్ న్యూయార్క్‌లో బంగారం వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలో రూ.200 కోట్ల మేరకు అక్రమాలకు పాల్పడ్డాడు. కస్టమ్స్ డ్యూటీని ఎగవేస్తూ 13.5 మిలియన్ డాలర్ల విలువైన నగలను దిగుమతి చేసుకున్నాడు. ఆ దేశం విధించే 5.5 శాతం సుంకాన్ని తప్పించుకునేందుకు లేబుళ్ల మార్చినట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించారు. అలాగే వ్యాపారంలో భాగంగా 10.3 మిలియన్‌డాలర్ల అక్రమ లావాదేవీలు నిర్వహించాడని అతడిపై అభియోగాలు నమోదయ్యాయి. కోర్టు పత్రాల ప్రకారం 2019 నుంచి 2022 మధ్యకాలంలో తుర్కియే, భారత్ నుంచి అమెరికాకు సుంకాలు చెల్లించకుండా స్వర్ణాన్ని దిగుమతి చేసుకున్నాడు. షా కుట్రలో దక్షిణకొరియాకు చెందని భాగస్వాములు కూడా పాలు పంచుకున్నారు. ఈ అభియోగాలు నిరూపితం కావడంతో కోర్టు అతడికి 30 నెలల జైలుశిక్ష విధించింది.

25-1Pg6exHMNWJQE.qxd:25-1Pg6exHMNWJQE.qxd 01/01/01 10:09 AM Page 1



# బెజవాడలో నలుగురు మైనర్ బాలికల మిస్సింగ్

## - గంటల వ్యవధిలో కేసులను ఛేదించిన సింగ్‌నగర్ పోలీసులు

**విజయవాడ క్రైం,జనవరి 24,ప్రభాతవార్త** సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని న్యూ ఆర్ఆర్‌పేట ప్రాంతానికి చెందిన నలుగురు బాలికలు మిస్సింగ్ అవ్వడం నగరంలో సంచలనానికి కారణమైంది. వివరాల ప్రకారం న్యూ ఆర్ఆర్‌పేటకు చెందిన ఫిర్యాది ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ తన కుటుంబంతో కలిసి జీవిస్తున్నాడు. అతని కుమార్తె అయిన మైనరు బాలిక (16) న్యూ ఆర్ఆర్ పేట లోని ఒక స్కూలులో చదువుతోంది. ప్రతి రోజు లాగానే బుధవారం స్కూలు వెళ్ళింది. సాయంత్రం అయిన రాకపోవడంతో స్కూలు వద్దకు వెళ్ళి అడుగగా మరో ఇద్దరు మైనరు బాలికలతో కలిసి వెళ్ళినట్లు తెలిసింది. దాంతో వారి కుటుంబ సభ్యులను విచారించగా అందరూ కలిసి పివిపికి వెళ్ళారని తెలుసుకొని రాత్రి పది దాటిని ముగ్గురూ మైనరు బాలికలు ఇంటికి రాకపోవడంతో రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సదరు మైనరు బాలికలు కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వెంటనే సిఐ తన సిబ్బందితో కలిసి వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని విచారించారు. పై అధికారులకు సమాచారం ఇచ్చారు. దాంతో వెంటనే స్పందించిన సిపి రాజశేఖరబాబు ఘటనపై తీవ్రంగా స్పందించారు. ఆయనిచ్చిన సూచనలతో డిసిపి జి.రామకృష్ణ సూచనలతో నార్త్ ఏసిపి స్రవంతిరాయ్ గారి పర్యవేక్షణలో అజిత్‌సింగ్‌నగర్ సిఐ బిహెచ్ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు ఎస్,శ్రీనివాసరావు,జి. మహాలక్ష్ముడు వారి సిబ్బందితో కలిసి మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి సుమారు 1.15 సమయంలో న్యూ ఆర్ఆర్ పేట ప్రాంతానికి చెందిన మరో 9 సంవత్సరాల వయస్సు గల బాలిక కూడ మిస్సయినట్లు ఫిర్యాదు అందింది. దానిపై కూడ కేసు నమోదు చేసిన సిఐ వెంకటేశ్వర్లు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును కొనసాగించారు. దర్యాప్తులో భాగంగా సంఘటన జరిగిన ప్రదేశాలను పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసిన సిసి కెమేరాలు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా చేసుకొని అనుమానితుల కదలికలపై నిఘా ఏర్పాటు చేసుకొని అనుమానితుల కదలికలపై నిఘా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో రాబడిన పక్కా సమాచారం మేరకు తెనాలి వెళ్ళి అక్కడ ముగ్గురు మైనరు బాలికలను పట్టుకొని సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పగించారు. సదరు మైనరు బాలికలు వెళ్ళడానికి గల కారణలపై విచారణ జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అదే విధంగా న్యూ ఆర్ఆర్ పేటకు చెందిన 9 సంవత్సరాల బాలిక ఒక స్కూలులో మూడవ తరగతి చదువుతోంది. బాలిక సరిగా స్కూలుకు వెళ్ళడం లేదని తండ్రి మందలించడంతో మనస్థాపం చెంది ఇంటి నుండి వెళ్ళిపోయినట్లు విచారణలో తేలింది. సదరు బాలికను న్యూ ఆర్ఆర్ పేట లోని ఆపార్ట్‌మెంట్‌లలో గుర్తించి సదరు మైనరు బాలికను సురక్షితంగా వారి తల్లిదండ్రులకు సిఐ అప్పగించారు.కేవలం ఫిర్యాదు అందిన కొద్ది గంటల వ్యవధిలో రెండు మిస్సింగ్ కేసులలోని నలుగురు మైనరు బలికను పట్టుకొని సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ముఖ్యంగా పరిసర ప్రాంతాల్లోని ఏర్పాటు చేసిన సిసి కెమేరాలు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆధారంగా చేసుకొని దర్యాప్తు చేయడం వలన ఈ కేసును కేవలం ఫిర్యాదులు అందిన కొద్ది గంటల వ్యవధిలో ఛేధించామని సిఐ తెలిపారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ తదితరులు

# లింగ వివక్ష రహిత సమాజ స్థాపనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

## - జాతీయ బాలికా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ.జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** బాలికా సాధికారతకు ప్రతిఒక్కరూ చేయిచేయి కలపాల్సిన అవసరముందని, మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నతంగా ఎదిగేందుకు తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా చైల్డ్ రైట్స్ అడ్వోకసీ ఫౌండేషన్ (సీఆర్ఏఎఫ్).. మహిళా, శిశు సంక్షేమ శాఖ భాగస్వామ్యంతో కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. వివిధ శాఖల అధికారులు, సంస్థల ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. బాలికలు బంగారంవారి బాల్యం కాపాడటం మనందరి బాధ్యత శీర్షికతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. బాలికను రక్షిద్దాం.. బాలికను చదివిద్దాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కలిసికట్టుగా లింగ వివక్ష రహిత సమ సమాజ స్థాపనకు కృషిచేయాల్సిన అవసరముందన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించడం ద్వారా వారు అన్ని రంగాల్లోనూ ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశముంటుందన్నారు. వారి సామర్థ్యాలను గుర్తించి, ప్రోత్సహించాలని, సమాన అవకాశాలు పొందడం వారి హక్కు అని స్పష్టం చేశారు. ఏదో ఒక రోజుకే పరిమితం కాకుండా రోజువారీ జీవితంలో ప్రతి అడుగులోనూ వారికి చేయూతనందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని చెబుతూ జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బాలల హక్కుల రాష్ట్ర కమిషన్ సభ్యులు డా. జె.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రకాశవంతమైన జీవితానికి బాలికా సాధికారత ఇతివృత్తంతో ఈ ఏడాది జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా బాలికా సాధికారతకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు. బాలల హక్కుల రక్షణ, పరిరక్షణకు కమిషన్ కృషిచేస్తోందన్నారు. బాలికలు సాధించిన విజయాలు, సాధించిన ప్రగతి, భవిష్యత్తు లక్ష్యాల సాధనకు తోడ్పాటు తదితరాలపై ఎప్పటికప్పుడు చర్చించి, ప్రత్యేక కార్యాచరణతో ముందడుగు వేయాల్సిన అవసరముందన్నారు. బాల్య వివాహాలు, వేధింపులు వంటివాటికి అడ్డుకట్ట వేయడంలో ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ నోడల్ అధికారి సాయిగీత, సీఆర్ఏఎఫ్ డైరెక్టర్ డా. పి.ఫ్రాన్సిస్ తంబి, శిశు సంక్షేమ కమిటీ సభ్యులు భార్గవ్ కుమార్, డీసీపీవో ఎం.రాజేశ్వరరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఇందుమతి, విద్యాశాఖ ప్రతినిధి జీవీ రమణ, సీడీపీవో మంగమ్మ, సీడీపీవోలు, డీసీపీయూ సిబ్బంది, సీఆర్ఏఎఫ్ సిబ్బంది, పోలీస్, విద్య, వైద్యం తదితర శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 49,218 మందికి రూ. 326 కోట్ల సబ్సిడీతో రుణాలు

## - రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థికసంస్థ చైర్మన్ మోలానా షేక్ ముస్తాక్



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ మోలానా షేక్ ముస్తాక్ అహ్మద్

**విజయవాడ.జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** మైనార్టీలకు రూ. 326 కోట్ల సబ్సిడీ రుణాలను నాలుగు స్లాబ్స్ లలో 49,218 మంది లబ్ధిదారులకు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ చైర్మన్ మోలానా షేక్ ముస్తాక్ అహ్మద్ అన్నారురాష్ట్రంలోని ముస్లిం, మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అందించిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలిపారు.స్థానిక మహాత్మాగాంధీ రహదారిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ మోలానా షేక్ ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ. మొదటి స్లాబ్ గా 1 లక్ష వరకు, రెండో స్లాబ్ లో 1 నుంచి 3 లక్షలు, మూడో స్లాబ్ లో 3 నుంచి 5 లక్షల, నాలుగో స్లాబ్ క్రింద 8 లక్షల వరకు రుణాలు అందిస్తామన్నారు. ఈ రుణాలను లబ్ధిదారులు చెల్లించాల్సిన 10 శాతం షేర్ కూడా వారు చెల్లించకుండా అందిస్తున్నా మన్నా రు. గత ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ఎటువంటి పథకాలు అందించలేదన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముస్లిం, మైనార్టీలకు సబ్సిడీ పథకాలు అందిస్తున్నా మన్నారు. గతంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయిపోయాయన్నారు. అదేవిధంగా జిల్లాల్లో కూడా ఏవిధమైన యాక్టివిటీస్ నిర్వహించ లేదన్నారు. యువగళంలో మంత్రి నారా లేకేష్ ముస్లిం, మైనార్టీల సమస్యలు నోట్ చేసుకున్నారన్నారు. దానిఫలితంగానే నేడు వేల మందికి సబ్సిడీ పథకాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. మొదటి నుంచి ముస్లిం, మైనార్టీలకు అండగా ఉంటున్న నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. గత ప్రభుత్వంలో మైనార్టీల కళా శాలలు, ఐటీఐ కళాశాలలు మూతవే శారన్నారు. అదేవిధంగా కడపలో 25 కోట్లతో హజ్ హౌజ్ నిర్మిస్తే దానిని కూడా వృధా చేశారన్నారు. కర్నూలులో అబ్దుల్ హక్ యూనివర్శిటీ పనులు 40 శాతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు చేస్తే దానిని కూడా కుంటుపడేలా చేసారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లింలలో పేదరికం ఎక్కువగా ఉందని దాన్ని తొలగించేందుకు అవిరళ కృషి చేస్తున్నారన్నారు. అందుకే పూర్ టూ రిచ్ కాన్సెప్ట్ ద్వారా అనేక సంక్షేమ పథకాలు ముస్లిమ్స్ కు అందించి వారిని ధనవంతులుగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి క్షణం ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. మా ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి కేరాఫ్ గా రాష్ట్రాన్ని మార్చుతామన్నారు. పాత్రికేయుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ వీసీ మరియు ఎండీ కే. యాకూబ్ భాషా, జనరల్ మేనేజర్ షణ్ముఖరావు పాల్గొన్నారు.

# జనసంద్రంగా మారిన వెంకటాపురం

## - పరిటాల ఘాట్ వద్ద కుటుంబ సభ్యుల ఘన నివాళులు

## - కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపి, ఇతర ముఖ్య నాయకులు



సభలో మాట్లాడుతున్న పరిటాల సునీత, చిత్రంలో మంత్రి సబిత, ఇతర టిడిపి నేతలు

**అనంతపురం, జనవరి 24 ప్రభాతవార్త బ్యూరో** మాజీ మంత్రి, టిడిపి నాయకుడు పరిటాల రవి 20వ వర్ధంతి వేలాది మంది అభిమానుల మధ్య శుక్రవారం జరిగింది. రవి స్వగ్రామం వెంకటాపురం జనసంద్రంగా మారింది. వివిధ జిల్లాలతోపాటు పక్కనున్న కర్ణాటక నుంచి కూడా పెద్ద ఎత్తున అభిమానులు తరలి ర ఆవడంతో ముందుగా వెంకటాపురం ప్రాంతం వేలాది మంది జనంతో కిటకిటలాడింది. మొదట పరిటాల కుటుంబ సభ్యులు ఘాట్ వద్దకు వచ్చి ఘనంగా నివాళులు అర్పించారు. రవి సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రవి కుమారుడు పరిటాల శ్రీరామ్‌తోపాటు ఇతర కుటుంబ సభ్యులు ఘాట్ వద్ద పూజలు చేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారికోసం అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారం భించారు. రవిని కీర్తిస్తూ జానపద సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించారు. రవి వర్ధంతి సందర్భంగా మంత్రి సవిత, ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్, ఎంఎస్.రాజు, పల్లె సింధూర రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు హనుమంతరాయ చౌదరి, ఈరన్న, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, జిల్లాలోని పార్టీ ముఖ్య నాయకులు, సీపిఐ నాయకులు, కర్ణాటక ప్రాంతం నుంచి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, తెలంగాణ ప్రాంతం నుంచి అభిమానులు, అధికారులు, అనధికారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భారీ స్థాయిలో వచ్చిన అభిమానులతో వెంకటాపురం జనసంద్రంగా మారింది. వాహనాలు పెద్ద ఎత్తున తరలిరావడం, మంత్రులు, ఎమ్మెల్యేల రాక నేపథ్యంలో పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. రవిఘాట్ వద్ద నివాళులు అర్పించిన సమయంలో ఆయన సతీమణి, ఎమ్మెల్యే ప రిటాల సునీత ఉద్వేగానికి గురయ్యారు. అక్కడే కాసేపు కూర్చుని కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జనవరి మాసం వచ్చిందంటే మా గుండెల్లో ఏదో తెలియని వెలితి కనిపిస్తుందన్నారు. వేలాది మంది తరలివచ్చి ఆయనకు నివాళులు అర్పిస్తుంటే, ప్రజల గుండెల్లో ఎంత బలం ఉన్నారో మాకు అర్థం అవుతోందన్నారు. ఈ నేల ఉన్నంత వరకు పరిటాల రవిని ఎవరు మరువరన్నారు. పరిటాల రవి మరణించి 20 ఏళ్లైనా ఇప్పటి వరకు ప్రజల గుండెల్లో ఆయనపై ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. ఆయన భార్యగా ఉండటం నాకు దక్కిన ఒక గొప్పవరం అన్నారు. ఆయన మరణం తర్వాత నేను ఎదుర్కొన్న కష్టాలు,

పగవాడికి కూడా రాకూడదన్నారు. ఆయనకు ఒక ఫ్యాక్షనిస్టుగా ముద్రవేసే ప్రయత్నం చేశారని, కానీ ఆయన ఫ్యాన్ నుంచి ఎన్నో గ్రామాలకు విముక్తి కలిగించి, ఆ ప్రాంతాలను అభివృద్ధి చేసిన వ్యక్తి అన్నారు. రవి 20వ వర్ధంతి సందర్భంగా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. త్వరలో ఉచిత వివాహాలు, మెగా రక్తదాన శిభిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

# విద్యుత్ దీపకాంతులతో వెలుగొందుతున్నఅసెంబ్లీ



**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి::** ఈనెల 26వతేది ఆదివారం 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర అసెంబ్లీ మరియు సచివాలయ భవనాలను విద్యుత్ దీపాలతో అత్యంత సర్వాంగ సుందరంగా అలంకరించడంతో ఆభవనాలన్నీ విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నాయి.ముఖ్యంగా సచివాలయం ప్రధాన ప్రవేశ మార్గానికి సమీపంలో గల సచివాయ ఐదవ భవనాన్ని మువ్వన్నెల జాతీయ జెండా నమూనా రంగులతో కూడిన విద్యుత్ దీపాలతో అలంకరించడంతో ఆభవనం అత్యంత ఆకర్షణీయంగా జాతీయత ఉట్టిపడేలా చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. రాష్ట్ర అసెంబ్లీ భవనంతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం ఉన్న సచివాలయం మొదటి భవనంతో పాటు మిగతా నాలుగు భవనాలన్నిటినీ వివిధ రకాల విద్యుత్ దీపాలతో అలంకరించడంతో ఈభవనాలన్నీమిరిమిట్లు గొలిపే రీతిలో వెలుగులు విరజిమ్ముతున్నాయి. అంతే గాక గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇంకా రెండు రోజుల సమయం ఉండగానే రాష్ట్ర సచివాలయం,అసెంబ్లీ ప్రాంగణాల్లో గణతంత్ర శోభ నెలకొంది.

# రాష్ట్రంలో సాగులోకి వచ్చిన గాక్ పండ్లు, మార్కెట్‌లో అందుబాటులోకి..



**విజయవాడ. జనవరి24,ప్రభాత వార్తప్రతి నిధి:** పలు పోషక విలువలున్న గాక్ పండ్లు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోకి సాగులోకి వచ్చాయి,మార్కెట్లో అందు బాటులోకి ఉన్నాయి.కేరళ రాష్ట్రంలో పర్యాటకులను ఆకర్షించి.విరివిగా అందుబాటులో ఉండే ఈ పండ్లు ఏపీ మార్కెట్లోకి వస్తున్నాయి. ఈ గాక్ పండ్లు కంటికి ఇంపుగా ఉంటూ చూపరుల్ని ఆకట్టుకుంటున్నాయి. ఇవి పూర్తిస్థాయిలో మార్కెట్లోకి వస్తే డ్రాగన్ ఫ్రూట్స్ తరహాలో ఆదరణ పొందే అవకాశముందని వీటిని సాగులోకి తెచ్చిన రైతు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కేరళలో పండ్లను అతిథి ఫలాలు,దేవుని వరాలుగా వర్ణిస్తుంటారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రామిరెడ్డిపల్లికి చెందిన ఓ రైతు ప్రత్యేక ఆసక్తితో గాక్ పండ్లను సాగుచేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. కొత్తగా ఈ పండ్లు సాగులోకి రావడంపై చుట్టుపక్కల గ్రామాల్లోనూ ఆసక్తి ఏర్పడింది.ఎర్రగా, పసుపుగా ఉండే ఈ గాక్ పండ్లు ఎక్కువగా థాయ్ లాండ్, వియత్నాం, చైనా, శ్రీలంక, ఆస్ట్రేలియా, క్వీన్స్ లాండ్ లో సాగులో ఉన్నాయి. మనదేశంలో కేరళలో రెండేళ్ల నుంచి పండిస్తున్నారు. రాష్ట్రంలో పోలవరంలో ఓ రైతు ఈ పండ్లను సాగు చేస్తుండగా యూట్యూబ్‌లో వాటిని చూసి ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రామిరెడ్డిపల్లికి చెందిన రైతు బొద్దులూరి శ్రీనివాసరావు కుమారుడు శేషుబాబు మొక్కలు కొనుగోలు చేశారు. తొలుత విత్తనాలు వేసినప్పటికీ అవి మొలకెత్తలేదు. తర్వాత 200కు పైగా అంటుమొక్కలు తెచ్చి నాటగా వాటిలో కొన్ని మొలకెత్తి కాపు దశకు వచ్చాయి. 20 సెంట్లలో గాక్ పండ్లను సాగు చేస్తున్నారు. ప్రతి 4 ఆడ మొక్కలకు ఒక మగ మొక్కను 6 అడుగుల దూరంలో నాటారు. ప్రస్తుతం వీటికి కాయలు కాస్తున్నాయి. పిందె దశ నుంచి పండు వరకు ఇది 4 రంగుల్లోకి మారుతుంది. ఈ గాక్ పండుని హెవెన్ ఫ్రూట్ అని కూడా అంటారు. రైతు శ్రీనివాసరావు 8 మాసాల కిందట మొక్కలు నాటగా ప్రస్తుతం పండ్లు విక్రయానికి వచ్చాయి. సాగుకు 30 వేల వరకు ఖర్చు చేశారు. వీటి ధర కిలో రూ.500 నుంచి రూ.1000 వరకు పలకవచ్చని రైతు శ్రీనివాసరావు తెలిపారు. ప్రస్తుతం స్థానికంగానే వీటిని మార్కెటింగ్ చేస్తున్నారు. హైదరాబాద్ కు చెందిన కొందరు వైద్యులు ఈ పండ్లను తీసుకెళ్లినట్లు రైతు చెబుతున్నారు. వివిధ పోషకాలు, విటమిన్లు : ఈ పండ్ల సాగు కొత్త తరహాలో ఉండటంతో కుటుంబ సభ్యులూ సాగు ప్రక్రియలో పాల్గొంటున్నారు. పువ్వుల్ని సంపర్కం చేయడం ద్వారా అధిక దిగబడులు వస్తాయని చెబుతున్నారు. గాక్ పండ్లు అరకిలో నుంచి కిలో వరకు బరువు పెరుగుతున్నాయి. వీటిలో పోషకాలతోపాటు తి, ది విటమిన్లు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా లభిస్తాయని వివరించారు. వీటిని జ్యూస్ చేసుకునీ తాగవచ్చని చెబుతున్నారు.

# దావోస్ ప్రతిపాదనలు ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి కేంద్రీకరిద్దాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** దావోస్ చర్చలతో త్వరలో రాష్ట్రానికి దిగ్గజ సంస్థల సీఈఓలు, ప్రతినిధులు పెట్టుబడుల చర్చలు కార్యరూపం దాల్చేలా ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని అధికారులకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. దావోస్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన ముఖ్యమంత్రి శుక్రవారం రాత్రి అందుబాటులో ఉన్న అధికారులతో సమావేశమయ్యారు. చంద్రబాబు నాయుడు ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆయా సంస్థలతో జరిగిన చర్చలు, ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడంపై దృష్టి పెట్టినట్లు వారికి వివరించారు.గన్నవరం విమానాశ్రయం నుంచి ఉండవల్లి నివాసానికి చేరుకన్న చంద్రబాబుకు మంత్రులు,అధికారులు,టీడీపీ ,జనసేన, బీజెపి నేతలు స్వాగతం పలికారు.అనంతరం సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఎంఓ అధికారులతో దావోస్ పర్యటనపై చర్చించారు. మూడు రోజుల పాటు ఆయా కంపెనీల సీఈఓలు, చైర్మన్‌లు, ప్రతినిధులతో వివిధ రంగాల్లో పెట్టుబడులపై జరిపిన చర్చలను అధికారులకు వివరించారు. మౌలిక సదుపాయాలు, మారిటైం హబ్, ఏఐ యూనివర్సిటీ, జీసీసీ, డేటా సెంటర్, ఫుడ్ ప్రాసెసింగ్, కోర్ ఇంజనీరింగ్, తయారీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, ఈ కామర్స్, ఇన్నోవేషన్, ఎడ్యుకేషన్ రంగాల్లో ఆయా సంస్థల ప్రతినిధులతో జరిపిన చర్చలను అధికారులకు తెలిపి, రానున్న ఆరు నెలల కాలంలో వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో జరిగిన చర్చల కొనసాగింపుగా పలు దేశాల ప్రతినిధులు, పలు సంస్థల సీఈఓలు, ఆయా దేశాల మంత్రుల బృందాలు త్వరలో రాష్ట్రంలో పర్యటించనున్నాయని, అందుకు ఆయా శాఖలు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. దిగ్గజ కంపెనీల సీఈఓలతో జరిగిన



అధికారులతో సీఎం చంద్రబాబు సమావేశం

చర్చలపై సంతృప్తిని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా ప్రతిపాదనలు కార్యరూపం దాల్చి, పెట్టుబడులు పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్ధేశం చేశారు. కంపెనీలతో నిరంతరం సమీక్షలు, సంప్రదింపులు జరపడం ద్వారా పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా చూడాలని, వీటిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీఎస్ విజయానంద్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

# హెచ్‌ఐవి నియంత్రణలో మరో ముందడుగు - ఆరునెలలపాటు ఆర్టి చికిత్స అందుకున్న వారికి నెలకు రు.4 వేల పెన్షన్

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది ప్రజలను పట్టి పీడిస్తున్న హెచ్‌ఐవి నియంత్రణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సొసైటీ మరో ముందడుగు వేసింది. హెచ్‌ఐవి వైరస్ ద్వారా వ్యాపించే ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ, వైద్య పరీక్షా సౌకర్యాలను మారుమూల ప్రాంత ప్రజల ముంగిటికి తీసుకెళ్లేందుకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణా సంస్థ సహకారంతో ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్, టెస్టింగ్ సంచార వాహనాల్ని ఏర్పాటు చేసింది. కేంద్ర ప్రభుత్వ న్యాకో(వితిదివీ) సహకారంతో కొనుగోలుచేసిన 10 కొత్త సంచార ఐసిటిసి వాహనాలను శుక్రవారం విజయవాడ సిద్దార్థ వైద్య కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే వివిధ స్థాయిల్లోని వైద్యకేంద్రాలలో అందుబాటులో వున్న16 ఐసిటిసిల ద్వారా హెచ్‌ఐవి వ్యాప్తి నిరోధానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మారుమూల ప్రాంతాల్లో నివశించే వారికి కూడా ఈ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు

**వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**



ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్,టెస్టింగ్ సంచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రభుత్వం మొబైల్ ఐసిటిసిలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. పూర్తి కేంద్ర ప్రభుత్వ సహకారంతో అందుబాటులోకొచ్చిన ఈ వాహనాల్లో వ్యాధి నిర్ధారణ కోసం మూడు వేర్వేరు కిట్లతో హెచ్‌ఐవి పరీక్షలను నిర్వహిస్తారన్నారు. సాధారణ వైద్యసేవలు అందుకునేందుకు వీలులేని మారుమూల ప్రాంతాల ప్రజలతో పాటు, హెచ్‌ఐవి వైరస్ సోకే ప్రమాద స్థితిలో వున్న వారికి, జైళ్లలోని ఖైదీలు, ఇతర వర్గాల వారికి ఈ మొబైల్ ఐసిటిసిల ద్వారా ఎయిడ్స్ గురించి కౌన్సెలింగ్ తో పాటు పరీక్షలు చేస్తారన్నారు. ఈ మొబైల్ కేంద్రాలలో డిఫరెన్షియల్ హెచ్‌ఐవి స్క్రీనింగ్/పరీక్ష, కౌన్సెలింగ్, ఇండెక్స్ పరీక్ష, సామాజిక, లైంగిక నెట్‌వర్క్ మ్యాపింగ్, పరీక్ష, స్క్రీనింగ్ సైట్‌లలో గుర్తించబడిన పెండింగ్ హెచ్‌ఐవి రియాక్టివ్ కేసుల హెచ్‌ఐవి నిర్ధారణతో పాటు హెచ్‌ఐవి, ఎస్టిఐ చికిత్స సేవలు, ఎఆర్టి ప్రకారం ఎఆర్టి మాత్రల పంపిణీ వంటి సేవలందిస్తారన్నారు. ఈ మొబైల్ ఐసిటిసిలలో కౌన్సెలర్, ల్యాబ్ టెక్నీషియన్, డ్రైవర్, అటెండెంట్లు సేవలందిస్తారన్నారు. వీటి నిర్వహణకయ్యే వార్షిక వ్యయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందన్నారు. న్యాకో గ్లోబల్ ఫండ్ ఫర్ ఎయిడ్స్, టిబి మరియు మలేరియా (బిసీతిగిలీ) కింద ఎపిశాక్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (తిశిలీళీ।దిది) ద్వారా ఒక్కో వాహనం రూ.30.6 లక్షలు వంతున మొత్తం 10 వాహనాలను కొనుగోలు చేసిందన్నారు.

# ఇంటర్ విద్యాశాఖలో దుమారం.. జివో నెం.283

## - సీనియర్ ప్రిన్సిపాల్స్‌కు అన్యాయం

**తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త :** ప్రస్తుతం ఇంటర్ విద్యాశాఖలో జీవోనెం.283 అత్యంత వివాదాస్పదంగా మారుతోంది.ఈ జీవోలో స్పష్టత కొరవడటం వలన గత 17 సంవత్సరాలుగా ఆ శాఖలో పనిచేస్తున్న సీనియర్ ప్రిన్సిపాల్స్ తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఈ వివాదస్పదమైన జీవోని ఎవరికి వారు తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ఇంటర్ విద్యా శాఖలో సర్వీసు తక్కువగా ఉన్న ప్రిన్సిపాల్స్ పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ జీవోని అడ్డం పెట్టుకుని కోర్టులను కూడా తప్పుదోవ పట్టించి అడ్డగోలుగా డీవీఈవో ప్రమోషన్స్ కొట్టేయాలని తక్కువ సర్వీసు ఉన్న ప్రిన్సిపాల్స్ కొట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అస్పష్టమైన జీవో వల్ల సీనియర్స్ ప్రిన్సిపాల్స్‌కు తీవ్ర అన్యాయం జరుగుతోందని సీనియర్ ప్రిన్సిపాల్స్ నుంచి ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. ఇంతనీ ఈ జీవో ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే ఇంటర్ విద్యా శాఖలో ఒకప్పుడు డీవై డీవీఈవోలు పనిచేసే వారు వారికి కూడా డీవీఈవోలుగా పదోన్నతి అవకాశం కల్పించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ జీవో 283నీ 2008లో అప్పటి సమైక్య ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు రావడం జరిగింది. అయితే ఇప్పుడు ఎక్కడా అటు తెలంగాణాలో గానీ ఇటు ఆంధ్రాలో గానీ డీవై డీవీఈవో కేడర్‌లో ఎవరూ పనిచేయడం లేదు. కాబట్టి ప్రస్తుతం ఇంటర్ విద్యాశాఖలో ఈ జీవో పెద్ద దుమారాన్ని రేపుతోంది. అసలు ఏపీలో ప్రస్తుతం ఇంటర్ విద్యాశాఖలో ఈ జీవో అమలు చేయవలసిన అవసరం లేదు. అయితే ఈ జీవోలో ఉన్న లొసుగులను అవకాశంగా తీసుకుని ఇంటర్ విద్యాశాఖలో ప్రస్తుతం తక్కువ సర్వీసు ఉన్న ప్రిన్సిపాల్స్ కోర్టుకి వెళ్ళి జీవోని అమలు చేయాలని ఇంటర్ విద్యా కమీషనర్లుపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. అయితే గత 16 సంవత్సరాల నుంచి గత కమీషనర్లు ఎవరూ ఈ వివాదాస్పదమైన జీవోని అటు తెలంగాణాలో గానీ ఆంధ్రాలోగానీ అమలు చేయలేదు. కానీ ప్రస్తుత కమీషనర్ కృతిక శుక్ల కోర్టు ఆదేశాల మేరకు అమలు చేసి తీరాలని తక్కువ సర్వీసు ఉన్న ప్రిన్సిపాల్స్ పట్టుబడుతుండడంతో 18 సంవత్సరాల సర్వీసు ఉన్న సీనియర్ ప్రిన్సిపాల్స్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ ఈ జీవో సారాంశం ఏమిటంటే మూడు సంవత్సరాల సర్వీసు ఉన్న ప్రిన్సిపాల్స్‌కు, మూడు సంవత్సరాలు సర్వీసు ఉన్న డీవై డీవీఈవోలకు కలిపి కామన్ సీనియారిటీ చేసేటప్పుడు వారి ఇనిషియల్ గెజిటెడ్ కేడర్ సర్వీస్‌నీ కౌంట్‌లో తీసుకోవాలని, ఎవరి యూనిట్ సీనియారిటీ దెబ్బతినకుండా చూడాలని సారంశం. ఇక్కడే అధికారులు తప్పుగా జీవోని అర్థం చేసుకోవడం జరుగుతుందన్నారు.

25-1P g7exHMNWJQE.qxd:25-1P g7exHMNWJQE.qxd 01/01/01 10:07 AM Page 1



# తెలంగాణకు అవసరమైన ఇళ్లను మంజూరు చేయండి



శుక్రవారం కేంద్ర పట్టణాభివృద్ధి, హౌసింగ్ శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు స్వాగతం పలుకుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### జనాభాకు అనుగుణంగా రాష్ట్రానికి ప్రాధాన్యత అవసరం

### కేంద్ర పట్టణాభివృద్ధి, హౌసింగ్ శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు రెవెన్యూ, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:** తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా గడచిన పది సంవత్సరాలలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలని రెవెన్యూ, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఒకరోజు రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో మంత్రి పొంగులేటి ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఇద్దరు మంత్రులు కలిసి కరీంనగర్ వెళ్లారు. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వచ్చిన తర్వాత జరిగిన సమావేశంలో కూడా మంత్రి పొంగులేటి హౌసింగ్ శాఖకు సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. గత ప్రభుత్వం గృహనిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. హౌసింగ్ విభాగాన్ని నిర్వీర్యం చేసింది. ఉద్యోగులను ఇతర శాఖలలో సర్దుబాటు చేసిందని తెలిపారు. ఈ పరిస్థితులలో ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఇందుకోసం గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించి, అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. సర్వే ప్రకారం రాష్ట్రంలో అర్హత పొందిన ఇల్లు లేని వ్యక్తులు సుమారు 44 లక్షల వరకు ఉన్నారని వెల్లడించారు. లబ్దిదారుల అర్హత, జియో ట్యాగింగ్, వారి ప్రస్తుత నివాసం వంటి విషయాలను డాక్యుమెంటేషన్ కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందించాం. దీనితో ఇంటింటి సర్వే నిర్వహించాం. 360 డిగ్రీ టూల్‌తో డెస్క్ వెరిఫికేషన్ జరిగింది. తుది జాబితాల రూపకల్పన కోసం గ్రామ సభలు నిర్వహించాం.

తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో వేగవంతమైన పట్టణీకరణ జరుగుతుంది. 26 జిల్లాలలోని 6867 గ్రామాలను ఇటీవల యూడిఏ కిందికి తీసుకు రావడం జరిగింది. వీటిని కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌లో చేర్చాలి అని చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పేజ్-1 ప్రకారం దేశ వ్యాప్తంగా రెండు కోట్ల ఇండ్లు మంజూరు కాగా తెలంగాణకు 1.58 లక్షల ఇండ్లు మాత్రమే మంజూరయ్యాయి. ఇది మొత్తం మంజూరులో 0.79 శాతం. భారత దేశ పట్టణ జనాభాలో తెలంగాణ 8 శాతం కలిగి ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం మరో 24 లక్షల ఇండ్లను పొందడానికి అర్హత కలిగి ఉంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం (2.0) కింద కనీసం 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలి అని మంత్రి పొంగు లేటి కోరారు.

## చర్చనీయాంశంగా మారిన సిఎం, మేయర్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:** అవిశ్వాసం వార్తలు వస్తున్న నేపథ్యంలో మేయర్ గద్వాల విజయలక్ష్మీ వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవడం ఆసక్తికరంగా మారింది. సింగపూర్,దావోస్ పర్యటనలు విజయవంతంగా ముగించుకుని భారీ పెట్టుబడులతో శుక్రవారం సిఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఆయన జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్న కొద్దిసేపటికే మేయర్ తన తండ్రి కే.కేశవరావు(ప్రభుత్వ సలహాదారు)ని వెంట తీసుకుని సిఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. రాష్ట్రానికి రికార్డు స్థాయిలో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులు తీసుకురావడంపై హర్షం వ్యక్తం చేసిన మేయర్... సిఎంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు తదితరులు కూడా సిఎంను కలిసి అభినందించారు. కాగా, ఇటీవలే జిహెచ్ఎంసీ మేయర్,డిప్యూటీ మేయర్‌లపై అవిశ్వాసం అని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సిఎం విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే మేయర్ వెళ్లి కలవడం రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. మర్యాదపూర్వక భేటీ అని చెబుతున్నా పదవి గండం భయంతోనే మేయర్ సిఎంను కలిసినట్లు తెలుస్తోంది.

## మిగిలిన స్పౌజ్ బదలీలు తక్షణమే చేపట్టాలి

### విద్యా శాఖ కార్యదర్శికి పిఆర్‌టియు-టిజి విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాఠశాల విద్యాశాఖలో మిగిలిపోయిన స్పౌజ్ బదిలీలను వెంటనే చేపట్టాలి పీఆర్‌టీయూ తెలంగాణ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా శుక్రవారం సచివాలయంలో విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణాను కలిసి విజ్ఞప్తి చేశారు. నూతనంగా విద్యాశాఖ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న యోగితారాణాను కలిసి ఇటీవల చేపట్టిన స్పౌజ్ బదిలీలకు ధన్యవాదాలు తెలిపారు. అయితే ఏ కారణం లేకుండా మిగతా స్పౌజ్‌ల బదిలీలు ఆపడం భావ్యం కాదన్నారు. ఉమ్మడి జిల్లాలలో ఖాళీలు ఉన్నప్పటికీ వారి బదిలీలు పరిగణలోకి తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. కాబట్టి తప్పకుండా ఉమ్మడి జిల్లాల్లో ఎక్కడైతే ఖాళీలు ఉన్నాయో ఆ ఖాళీలలో మిగిలిపోయిన స్పౌజ్ బదిలీలు వెంటనే చేపట్టాలని కోరారు. స్పందించిన విద్యా శాఖ కార్యదర్శి .. సాధారణంగా కాకుండా బాధితులుగా ఉన్న వారి పేర్లతో తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా న్యాయం చేసి.. వారికి కూడా బదిలీ చేయడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారని పీఆర్‌టీయూ తెలంగాణ నాయకులు తెలిపారు.

## బిఆర్ఎస్ కడుపుమంట తీర్చడానికి 'ఇనో' పంపుతున్నాం

### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణకు వస్తున్న పెట్టుబడుల కారణంగా బిఆర్ఎస్ నాయకులు కడుపులు మండుతుండటంతో కడుపుమంట తీర్చడానికి 'ఇనో' పంపుతున్నామని ఎమ్మెల్సీ బలమురి వెంకట్‌తెలిపారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ గేమ్ ఛేంజర్ లాగా రైజింగ్ తెలంగాణ బృందం రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వచ్చారని కితాబు ఇచ్చారు.మేము అభివృద్ధి చేస్తుంటే బి ఆర్ ఎస్ వాళ్ళు తట్టుకోలేక పోతున్నారు అని ఆయన అన్నారు. బి ఆర్ ఎస్ వాళ్ళ కడుపు మంట తగ్గడం కోసం వారికి ఇనో ప్యాకెట్ లు పంపిస్తున్నాము అని చెప్పారు.. బి ఆర్ ఎస్ వాళ్ళు జీర్ణించుకునే తత్వం పెరగడం కోసం ఒక క్యాంపెయిన్ స్టార్ట్ చేస్తున్నాము తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ కడుపు మంట తగ్గడం కోసం ఇనో ప్యాకెట్ లను వాళ్లకు కొరియర్ చేస్తున్న చెప్పారు.కాంగ్రెస్ కార్య కర్తలారా మీ వద్ద ఉన్న బిఆర్ఎస్ నాయకులకు ఇనో ప్యాకెట్‌లు పంపండి అని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధి తట్టుకోలేకపోతున్న వారికి 'ఇనో'తో జీర్ణించుకుంటారు.అభివృద్ధి అడ్డుకోవాలని చూస్తే గుడ్డలు ఊడదీసి కొడతామని హెచ్చరించారు.

## సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ టూర్ బోగస్: మన్నె క్రిశాంక్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:** సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ టూర్‌ను బోగస్ టూర్‌గా మార్చారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ మండిపడ్డారు. గతంలో మాదిరిగానే సీఎం రేవంత్ దావోస్ పర్యటన అబద్ధాలతో గడిచిందని పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మన్నె క్రిశాంక్ మీడియాతో మాట్లాడారు. దావోస్ పెట్టుబడులపై రేవంత్‌రెడ్డి ప్రతి పక్షంలో ఉన్నపుడు ఓ మాట, అధికారంలో ఉన్నపుడు ఓ మాట మాట్లాడుతున్నారని మన్నె క్రిశాంక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడుల ద్వారా కంపెనీలకే లాభం తప్ప ప్రజలకు ఒరిగేదేమి లేదు అని రేవంత్ రెడ్డి గతంలో ఉన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉత్తమ్ కూడా దావోస్ పెట్టుబడులతో ఉపయోగం లేదన్నారు. ఇప్పుడు మాత్రం పెట్టుబడులపై సీఎం రేవంత్ ఊదర గొడుతున్నారు. దావోస్‌లో గత సంవత్సరంలో వచ్చిన పెట్టుబడులు రూ. 40 వేల కోట్లు అని ప్రభుత్వం ప్రకటించింది.అందులో ఇప్పటివరకు వచ్చినవి ఏమీలేవు. అదానీ, జేఎస్‌డబ్ల్యూ, ఉబర్, గోడి ఇండియా లాంటి సంస్థలు పెట్టుబడులకు సంబంధించి కుదుర్చుకున్న ఒప్పందాలు ఏవీవాస్తవ రూపం దాల్చలేదు. భట్టివిక్రమార్క కూడా దావోస్ పెట్టుబడులు కేవలం ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ మాత్రమే అన్నారు అని మన్నె క్రిశాంక్ గుర్తు చేశారు.



ప్రజావాణికి భారీగా తరలి వచ్చిన దరఖాస్తుదారులు

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 8,603

**హైదరాబాద్ (బేగంపేట), జనవరి 24, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తుదారులు పోటెత్తారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో 8,603 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎక్కువ శాతం 8,100 దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసమే వచ్చాయి. వీటిలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 252 దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 110 దరఖాస్తులు, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 51 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి సంబంధించి 5 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 85 దరఖాస్తులు అందినట్లు అధికా రులు తెలియజేసారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం 8,100 దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్య కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## నేటి నుంచి సంగారెడ్డిలో సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలు

### సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ

### 26 నుంచి 28 వరకు ప్రతినిధుల సభ

### మహాసభల్లో నూతన కార్యదర్శిని ఎన్నుకోనున్న నాయకత్వం

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ మహాసభలు నేటి(శనివారం) నుంచి సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయి. మొదటి రోజు సంగారెడ్డి పట్టణంలో భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. 26 నుంచి 28 వరకు ప్రతినిధుల సభ కొనసాగనుంది. ఈ మహాసభల్లో సీపీఎం నూతన రాష్ట్ర కార్యదర్శిని ఎన్నుకోనున్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో నేటి నుంచి 28 వరకు జరగనున్నాయి. అందులో భాగంగా మొదటి రోజు 25న మధ్యాహ్నం 2 గంటలకు ప్రదర్శన, 3 గంటలకు బహిరంగ సభ జరగనున్నాయి. ముఖ్య అతిథులుగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కరత్, బీవీ రాఘవులు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొంటారు. సీపీఎం జాతీయ మహాసభలు ఏప్రిల్‌లో జరగనున్న నేపథ్యంలో ఆలోపుగా జిల్లా, రాష్ట్ర మహాసభలను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల మహాసభలు పూర్తయ్యాయి. నేటి నుంచి 28 వరకు నాలుగు రోజులపాటు రాష్ట్ర మహాసభలను నిర్వహించాలని పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. మూడు రోజుల (26, 27, 28) పాటు పార్టీ ప్రతినిధులతో సభలు కొనసాగనున్నాయి. చివరి రోజైన 28న పార్టీ నూతన రాష్ట్ర కమిటీ, కార్యదర్శివర్గం, రాష్ట్ర కార్యదర్శిని ఎన్నుకుంటారు. పార్టీ మహాసభకు హాజరైన ప్రతినిధులు రాష్ట్ర కమిటీ సభ్యులను ఎంపిక చేస్తే.. రాష్ట్ర కమిటీకి ఎన్నికైన సభ్యులు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులను ఎన్నుకుంటారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాష్ట్ర కార్యదర్శిని ఎన్నుకుంటారు.

# వికారాబాద్‌కు ఇక మహర్దశ

### రూ.వెయ్యి కోట్లతో అనంతగిరి అభివృద్ధి

### హైదరాబాద్-మన్నెగూడతో పాటు.. వికారాబాద్, తాండూరు, జహీరాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డు

### నియోజకవర్గంలో 7 ఆర్ఓ బ్రిడ్జిల నిర్మాణానికి కృషి

### మీడియా సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పాలనలో వికారాబాద్ అభివృద్ధిలో దూసుకు పోనుందని, వికారాబాద్ నియోజకవర్గానికి మహర్దశ పట్టనుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని రోజుల క్రితం బీహార్ రాష్ట్రం పాట్నాలో జరిగిన ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్సులో పాల్గొన్నానని, రాష్ట్ర అభివృద్ధిపై చర్చించిన అంశాలను, అక్కడి అనుభూతులను, నియో జకవర్గ ప్రజలతో పంచుకునేందుకే ఈ సమావేశం నిర్వ హించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో వికారాబాద్ ఎవరూ ఊహించని అభివృద్ధి జరుగనుందని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనతో లక్షల కోట్ల పెట్టుబడులు విదేశీ కం పెనీలు పెట్టేందుకు ముందుకు రావడం సంతో షకరమన్నారు. తెలంగాణ ఊటీగా పేరొందిన వికా రాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిని అభివృద్ధి చేసేందుకు రూ. వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టేందుకు కంపెనీలు వచ్చాయన్నారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని, మన్నె గూడ నుంచి వికారాబాద్ మీదుగా, తాండూరు, జహీరాబాద్ వరకు రూ.4,200 కోట్లతో రోడ్డు విస్తరణ పనులకు ప్రతిపాదనలు తయారు చేసి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి వివరించినట్లు తెలిపారు. వికారాబాద్ పట్టణంతో పాటు, నియోజకవర్గంలో 7 ఆర్ఓ బ్రిడ్జీ నిర్మాణాలకు కేంద్రం అనుమతితో చేపట్టనున్నట్లు తెలిపారు. స్పీకర్ స్థాయిలో ఉన్నందున రాజకీయంగా ఎక్కువగా మాట్లాడ రాదని, గత ఎన్నికల్లో ఓడిన మెతుకు ఆనంద్, స్థాయిని మరిచి సిఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సరికాదని స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌కు చురకలు అంటించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్

## ఛత్తీస్‌గఢ్‌లో తక్షణమే కగార్‌ను నిలిపివేయాలి

### ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు జడ్జిచే విచారణ జరపాలి

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 24, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న కగార్‌ను వెంటనే నిలిపివేయాలని, యేడాదిగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని పలు పౌర హక్కుల సంఘాలు డిమాండ్ చేశాయి. దేశ సహజ వనరులను కార్పొరేట్లకు అప్పగించడానికి ఎంఒయులను కుదుర్చుకొని కొనసాగిస్తున్న హత్యా కాండలను వెంటనే నిలిపివేయాలని, ఎంఒయులను రద్దు చేయాలని నాయ కులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రొఫెసర్ జి.హరగోపాల్, తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు, పియుసిఎల్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలకిషన్‌రావు, జయవింధ్యాల మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఆదివాసీ ఉద్యమకారులను పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి ఎన్‌కౌంటర్లుగా ప్రకటిస్తున్నారని, అందువల్లనే 300లకుపైగా ఎన్‌కౌంటర్ హత్యలన్నింటిని ప్రభుత్వ హత్యలుగానే పరిగణించాలని చెప్పారు.

## కిడ్నీ రాకెట్ కేసు సిఐడికి అప్పగింత

### వణికిపోయేలా చర్యలు: మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం పేపుతున్న కిడ్నీ రాకెట్ కేసు విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. కేసులో ఎంతటి వారున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధపడింది. ఇకపై ఎవరూ ఇటువంటి చర్యలకు పాల్పకుండా ఉండేలాగా చర్యలు తీసుకోవడానికి కసరత్తు ప్రారంభించింది. అందులో భాగంగా కిడ్నీ రాకెట్ కేసును సీఐడీకి అప్పగించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ అంశాన్ని ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తోందని... పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కిడ్నీ రాకెట్‌లో ఉన్న ప్రతి ఒక్కరినీ పట్టుకోవాలన్న మంత్రి సీరియస్‌గా అధికారులను ఆదేశించారు. దోషులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా చర్యలు ఉంటాయని..మరొకరు ఇలాంటి పని చేయాలంటే వణికిపోయేలా చర్యలుంటాయని మంత్రి స్పష్టం చేశారు. అయితే హైదరాబాద్‌లో సంచలనం రేపుతున్న అలకనంద ఆసుపత్రి అక్రమ కిడ్నీ రాకెట్ కేసులో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. అలకనంద ఆస్పత్రి ఛైర్మన్‌తోపాటు, మరో వ్యక్తిని అరెస్టు చేసి జడ్జి ఎదుట హాజరుపరిచారు. మొత్తం 8 మంది పోలీసులు అదుపులో ఉన్నారు. ఈ రాకెట్ వెనకున్న వారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో ముమ్మరంగా గాలిస్తున్నారు.కిడ్నీ రాకెట్ కేసులో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతడి ద్వారా కొందరి పేర్లు, ఫోన్ నెంబర్లు సేకరించారు. దీని ఆధారంగా దర్యాప్తు ప్రారంభించి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. అలకనంద ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడీ శస్త్ర చికిత్సలు ఆరు నెలలుగా జరిగుతున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. అలకానంద ఆస్పత్రిని అధికారులు సీజ్ చేశారు. తమిళనాడు, కర్ణాటకకు చెందిన ఇద్దరు దాతలు, ఇద్దరు గ్రహీతలు గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి నుంచి మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు.

# సాటిలేని మేటికవితలు శివారెడ్డి మనసు పూచిన పూలు

### ప్రభుత్వ ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి



మనసు పూచిన పూలును ఆవిష్కరిస్తున్న చిన్నారెడ్డి, రమణాచారి, శివారెడ్డి, రాము, వరప్రసాదరెడ్డి, చెన్నయ్య తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 24, ప్రభాతవార్త :** అద్భుతం .. సాటిలేని మేటి కవితలు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి రచించిన మనసు పూచిన పూలు కవితలు అని ప్రభుత్వ ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు డా. జి.చిన్నారెడ్డి అన్నారు. నాగ్రామం ఊరుకాదు నా ఊపిరి అని పుట్టిన ఆనాటి ఊరు బొడ్రాయి, అందులో వారి ఇల్లు నేడు దాని స్థితిని గురించి చాలా గొప్పగా రాసారని, వారి ఊరి గురించిన జ్ఞాపకాల కవితతోపాటు 48 కవితలు చాలా చక్కని అద్భుతమైనవని కొనియాడుతూ ఈ కవితలు ప్రతీఒక్కరూ తరచితరచి చదవాల్సిందేనని స్పష్టం చేశారు. తెలం గాణలో మరిన్ని మంచి కార్యక్రమాలు, తెలుగు భాషాభివృద్ధికి చేయాలని వరప్రసాద రెడ్డిని కోరుతూ 80ఏళ్ల శివారెడ్డి నిండునూరేళ్ల ఆయు ఆరోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి తాను రచించిన కవితా సంపుటిని పద్మ భూషణ్ డా. కె.ఐ.వర ప్రసాదరెడ్డి, వసంత దంపతులకు అంకిత మివ్వడం ఆయన మనసులో పూచిన పూలు అని అధ్యక్షోపన్యాసంలో డా. కె.వి.రమణాచారి చమత్కరించారు. రసమయి సంస్థ ఆధ్వర్యంలో బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో శుక్రవారం రాత్రి ఆచార్య ఎల్లూరి శివారెడ్డి రచించిన మనసు పూచిన పూలు కవితా సంపుటిని ఆవిష్కరించి శాంతా వసంతా ట్రస్ట్ అధ్యక్షుడు పద్మభూషణ్ డా. కె.ఈశ్వర వరప్రసాదరెడ్డి, వసంత దంపతులకు తొలిప్రతిని అందించి ఘనంగా సత్కరించి అంకితోత్సవం కావించి రచయితను, కృతి స్వీకర్తలను ఎంతగానో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## డీఎంఇగా డాక్టర్ నరేంద్రకుమార్ నియామకం

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి రెగ్యులర్ వైద్య విద్య డైరక్టర్(డీఎంఈ)గా డాక్టర్ ఏ నరేంద్ర కుమార్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌గా కొనసాగుతూనే అదనపు డీఎంఈగా కొనసాగుతున్నారు. పదోన్నతుల్లో భాగంగా ఆయనను డీఎంఈగా నియమించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన జూన్ 2, 2014 నుంచి ఇప్పటి వరకు కూడా ఇన్‌ఛార్జ్ డీఎంఈలు కొనసాగగా.. మొదటిసారి రెగ్యులర్ డీఎంఈగా డాక్టర్ నరేంద్ర కుమార్‌ను నియమిస్తూ వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డీఎంఈ(అకడమిక్)గా డాక్టర్ కె శివరామ్ ప్రసాద్‌ను నియమిస్తూ ఉత్తర్వులిచ్చారు. ప్రస్తుతం జగిత్యాల మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా, అకాడమిక్ ఇంచార్జ్ డైరెక్టర్‌గా శివప్రసాద్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోపాటు తలెంగాణలో సుమారు 31 ఏళ్లపాటు వైద్యరంగంలో డాక్టర్ నరేంద్ర కుమార్ విశేష సేవలందిస్తున్నారు. పలు అరుదైన శస్త్రచికిత్సలు చేసి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. 2001లో ఉస్మానియా వైద్య కళాశాల ప్రొఫెసర్‌గా, పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఉస్మానియా మెడికల్ కాలేజ్, గాంధీ మెడికల్ కాలేజ్, ఏపీ ఛాతీ ఆసుపత్రి, కాకతీయ మెడికల్ కాలేజ్‌లో చిన్నపిల్లల సర్జన్‌గానూ, ప్రొఫెసర్‌గా సేవలందించారు. 2021 డిసెంబర్‌లో డీఎంఈ అదనపు డైరక్టర్‌గా పదోన్నతి పొందారు. పదోన్నతి అనంతరం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమితులయ్యారు. తరువాత 2024 మార్చి 14న ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టారు.

# ఇంకా కొలిక్కిరాని రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి భార్య అదృశ్యం కేసు

### ఆధారాల సేకరణ జటిలం కావడంతో కొనసాగుతున్న సస్పెన్స్.. కొత్త టెక్నాలజీతో పోలీసు దర్యాప్తు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జనవరి 24, ప్రభాతవార్త:** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనంగా మారిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి గురుమూర్తి భార్య వెంకట మాధవి అనుమానాస్పద అదృశ్యం కేసు శుక్రవారం నాటికి కూడా ఓ కొలిక్కి రాలేదు. మాధవి కనిపించకుండా పోయిన విషయమై పోలీసులకు ఫిర్యాదు అంది వారం రోజులకు పైగా అవుతున్నప్పటికీ ఆమె ఆచూకీ గానీ ఆనవాలు గానీ తెలియడం లేదు. విచారణ నిమిత్తం పోలీసుల అదుపులో ఉన్నట్లుగా తెలుస్తున్న భర్త గురుమూర్తి తన భార్యను హత్య చేసి మృతదేహాన్ని నామరూపాల్లే చేశాడనేది అంతా నమ్ముతున్నప్పటికీ ఎలాంటి సాక్ష్యం లేకపోవడంతో కేసు మిస్టరీ ఇంకా వీడడం లేదు. మాధవి ఉదంతంపై సోషల్ మీడియాలో ప్రసార మాధ్యమాల్లో రకరకాలుగా వస్తున్నప్పటికీ పోలీసులు నోరు మెదపడం లేదు. మాధవి అదృశ్యం కేసుకు సంబంధించి విచారణ చేస్తున్నామని అంటున్నారే తప్ప మరే విషయాన్ని వెల్లడించడం లేదు. ప్రకాశం జిల్లాకు చెందిన గురుమూర్తి భార్య మాధవి, ఇద్దరు పిల్లలతో హైదరాబాద్ నగర భార్య, ఇద్దరు పిల్లలతో హైదరాబాద్ నగర శివార్లలోని జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వర కాలనీలో నివసిస్తున్న ప్రకాశం జిల్లాకు చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి దారుణానికి పాల్పడినట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతున్నా అతనిపై ఇంత వరకు ఎలాంటి కేసు నమోదు కాలేదన్నట్లు తెలుస్తున్నది. భార్య మాధవిని హత్య చేసి అతి కిరాతకంగా మృతదేహాన్ని ముక్కలు చేసి మాంసాన్ని, ఎముకలను వేరు చేసి ఉడక బెట్టి దంచి కాల్చి పొడి చేసి దానితో పాటు కొన్ని ఎముకలను బకెట్‌లో జిల్లెలగూడ చందన చెరువులో వేసినట్లుగా ప్రచారం జరిగినా ఈ కేసు మిస్టరీ మాత్రం వీడడం లేదు. పోలీసుల అదుపులో ఉన్న అనుమానితుడు గురుమూర్తి విచారణలో హత్య చేసిన విషయాన్ని, మృతదేహాన్ని ఆనవాలు లేకుండా చేసిన విధానాన్ని వెల్లడించడం వల్లే ఆ విషయాలు బయట పొక్కాయని తెలుస్తోంది. అయితే ఎలాంటి ఆధారాలు గానీ సాక్ష్యాలు గానీ సేకరణ సాధ్యం కాకపోవడంతో పోలీసులకు మాధవి అదృశ్యం/హత్య? కేసును ఓ కొలిక్కి తేలేకపోతున్నట్లు అర్థం అవుతున్నది. అటు గురుమూర్తి, మాధవిలు నివాసం ఉంటున్న ఇంట్లో గానీ ఇటు పొడి చేసిన మృతదేహం ఆనవాళ్లు, ఇతర ఎముకలను వేసినట్లుగా తెలుస్తున్న జిల్లెలగూడ చందన చెరువులో గానీ సోదాలు, గాలించినా దొరకకపోవడంతో పోలీసులకు ఏమీ పాలుపోవడం లేదని తెలుస్తోంది.



మాధవి చివరి సారిగా సిసి పుటేజీలో కనిపించింది తన ఇంట్లోకి వెళ్తున్న భవనం వద్దే

**ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కేసు దర్యాప్తు**

కాగా మాధవి అదృశ్యం కేసు మిస్టరీని ఛేదించడానికి పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆశ్రయిస్తున్న ట్లు తెలిసింది. శాస్త్రీయ విచారణ ద్వారా సాక్ష్యాలను, ఆధారాలను సేకరించడం వీలు కాకపోవడంతో పోలీసులు ఆ కోణం నుండి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. సిసి కెమెరాల పుటేజీలతో అనుమానితుడు గురుమూర్తి కదలికలను అదే విధంగా మాధవి తన ఇంట్లోకి చివరి సారిగా వెళ్ళి తిరిగి బయటకు రాని విషయమే తెలిసిందే తప్ప మరేది వెల్లడి కాలేదు. బకెట్‌తో గురుమూర్తి జిల్లెలగూడ చెరువు వద్దకు వచ్చిన దానిపై కూడా పోలీసులు విచారణ చేశారు. అయితే వీటి వల్ల అంతగా ప్రయోజనం లేకపోవడం కావాల్సిన అసలు సాక్ష్యం మాధవి ఆనవాళ్ళ కోసం నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దర్యాప్తు చేస్తున్నట్లు అర్థమవుతున్నది. ఈ నేపథ్యంలో టెక్నికల్ బృందాలు రంగంలో దిగి బ్లూ రేస్ సాంకేతికత ద్వారా దర్యాప్తు సాగిస్తున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని రాచకొండ పోలీస్ కమీషనర్ కూడా ప్రకటించారని తెలిసింది.

**కుటుంబ కలహాల వల్లే!?**

మొత్తం మీద కలకలం రేపిన ఈ సంఘటనకు కుటుంబ కలహాలే కారణమని పోలీసులతో సహా అందరూ ఓ నిర్ధారణకు మాత్రం వచ్చారు. గురుమూర్తికి మాధవికి మధ్య స్వగ్రామానికి వెళ్లే విషయంలో, అక్కడ గతంలో జరిగిన ఘటనలపై స్పర్థలు రావడంతో గొడవలు జరిగినట్లు తెలుస్తున్నది. మాధవి విషయంలో అక్రమ సంబంధాలు అని జరిగిన ప్రచారాన్ని పోలీసులతో పాటు ఆమె బంధువులు, ఆమె గురించి తెలిసిన వారంతా తప్పుపడుతున్నట్లు తెలిసింది.

# రంజీలో స్టార్ క్రికెటర్లు ఫెయిల్



## సింగిల్ డిజిట్‌కే రోహిత్, గిల్, జైస్వాల్ ఔట్

### 10 పరుగులు చేయలేక చేతులెత్తేసిన ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, అయ్యర్ వీళ్లంతా టీమిండియాలో స్టార్ ప్లేయర్లు. భారత జట్టులో అందరూ బ్యాటింగ్‌లో సూపర్ స్టార్లే. పేరుకే స్టార్ ప్లేయర్లు కానీ రంజీ ట్రోఫీలో నిరూపించుకోవడంలో మాత్రం ఈ దిగ్గజాలంతా ఘోరంగా విఫలమయ్యారు. ఈ నెల 23 నుంచి ప్రారంభమై రంజీ ట్రోఫీ తొలి ఇన్నింగ్స్‌లో ఈ స్టార్‌లు కేవలం 10 పరుగుల మార్క్‌ను దాటలేక పెవిలియన్ బాట పట్టారు. ముంబై తరపున రంజీ ట్రోఫీ మ్యాచ్ ఆడేందుకు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ వచ్చారు. రిషబ్ పంత్ ఢిల్లీ జట్టులో సభ్యుడు. కాగా, శుభ్‌మన్ గిల్ పంజాబ్ జట్టుతో రంజీ మ్యాచ్ ఆడుతున్నారు. టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన పేలవ ఫామ్ తో మరోసారి నిరాశపరిచాడు. 10 ఏళ్ల తర్వాత రంజీ ట్రోఫీలో ముంబయి తరపున ఆడుతున్న రోహిత్ కేవలం మూడు పరుగులే చేసి పెవిలియన్‌కు చేరాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన రోహిత్ ఆరంభం నుంచే జమ్ముకశ్మీర్ బౌలర్లను ఎదుర్కొవడానికి ఇబ్బంది పడ్డాడు. దీంతో 19 బంతులు ఎదుర్కొని 3 పరుగులకే ఔట్ అయ్యాడు. గతేడాది రెడ్ బాల్ క్రికెట్‌లో రోహిత్ దారుణంగా విఫలమయ్యాడు. గత 15 టెస్టు ఇన్నింగ్స్‌ల్లో 10.93 సగటుతో 164 పరుగులు మాత్రమే చేశాడు. బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌ల్లో పేలవ ఫామ్ కనబరిచాడు. దీంతో తిరిగి ఫామ్‌ను అందుకునేందుకు దేశవాళీ క్రికెట్ వైపు మొగ్గు చూపాడు. దాదాపు 10 ఏళ్ల (3,365 రోజులు) తర్వాత ఈ రంజీ మ్యాచ్‌లో రోహిత్ ఆడుతున్నాడు. ఓపెనర్‌గా బ్యాటింగ్ దిగిన రోహిత్ శర్మ 19 బాల్స్ ఎదుర్కొని కేవలం 3పరుగులు మాత్రమే చేసి ఔట్ అయ్యాడు. ఇక పంజాబ్ తరపున రంజీ ఆడేందుకు వచ్చిన శుభ్‌మన్ గిల్ ఈ జట్టుకు కెప్టెన్‌గాకూడా వ్యవహరించాడు. కర్ణాటకపై జట్టుకు శుభారంభం అందించాల్సి న బాధ్యత అతనిపై ఉంది. కానీ, అలా చేయడంలో విఫలమయ్యాడు. 10 పరుగులు కూడా రాలేదు. 8 బంతులు ఎదుర్కొన్న అతను 4 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇక రిషబ్ పంత్ పరిస్థితి గిల్ కంటే దారుణంగా ఉంది. ఢిల్లీ తరపున వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా ఆడిన పంత్ సౌరాష్ట్రపై ఘోరంగా విఫలమయ్యాడు. మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో అతను 10 బంతులు ఎదుర్కొన్నాడు. కానీ ఇందులో 10 పరుగులు చేయలేకపోయాడు. ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ పంత్ 1 పరుగు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరుకున్నాడు. కాగా ఓపెనర్‌గా వచ్చిన యశస్వీ జైస్వాల్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఆసీస్‌తో జరిగిన సిరీస్‌లో 5 మ్యాచ్‌ల్లో 43 సగటుతో 391 పరుగులు స్కోర్ చేశాడు. అందులో ఒక సెంచరీ, 2 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే జమ్ముకశ్మీర్ పైనా జైస్వాల్‌కు మంచి రికార్డులు ఉన్నాయి. కానీ, కానీ, అతను కూడా 10 పరుగుల మార్క్‌ను దాటలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో జైస్వాల్ 8 బంతుల్లో 5 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. టీమిండియా మరో స్టార్ ఆటగాడు శ్రేయాస్ అయ్యర్ కూడా ముంబై నుంచి ఆడుతున్నాడు. అయితే, తొలి ఇన్నింగ్స్‌లో అతను ప్రత్యేక ప్రదర్శన ఏమీ చేయలేదు. 10 పరుగుల పరిమితిని దాటినందున శ్రేయాస్ మిగతా వారి కంటే భిన్నంగా ఉన్నాడు. 11 పరుగుల వద్ద శ్రేయాస్ అయ్యర్ ఔటయ్యాడు.



## మహిళల టోర్నీలో సహజ సంచలనం

### ప్రపంచ 134వ ర్యాంకర్‌పై విజయం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటిఎఫ్) డబ్ల్యూ 100 మహిళల టోర్నమెంట్లో భారత్ రెండో ర్యాంకర్, హైదరాబాద్ అమ్మాయి యామలపల్లి సహజ సంచలనం సృష్టించింది. మహిళల టోర్నమెంట్ సింగిల్స్‌లో రెండో రౌండ్‌లో ప్రపంచ 315వ ర్యాంకర్ సహజ 6-1, 3-6, 6-1తో ప్రపంచ 134వ ర్యాంకర్, నాలుగో సీడ్, రష్యాకు చెందిన మరియా తిమోఫీవాను బోల్తా కొట్టించి క్వార్టర్ ఫైనల్లోకి ప్రవే ప్రశించింది. రెండు గంటల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ తన ప్రత్యర్థి సర్వీస్‌ను ఆరు సార్లు బ్రేక్ చేసి, తన సర్వీస్‌ను నాలుగు సార్లు కోల్పోయింది. క్వార్టర్ ఫైనల్లో ఎనిమిదో సీడ్ చెక్ రిపబ్లిక్ సారా బెజ్లెక్‌తో సహజ తలపడుతుంది. మరోవైపు భారత నంబర్వన్ అంకిత రైనా పోరాటం ముగిసింది. రెండో రౌండ్‌లో అంకిత 1-6, 3-6తో జర్మనీకి చెందిన తాత్యానా మరియా చేతిలో ఓడిపోయింది.

## ఫైనల్స్‌కు సబలెంకా, కీస్

### ఆస్ట్రేలియన్ మహిళల సింగిల్స్ టైటిల్ పోరుకు అర్హత



**న్యూఢిల్లీ:** హ్యాట్రిక్ ఘనత సాధించేందుకు సబలెంకా, కెరీర్లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్ సొంతం చేసుకునేందుకు మాడిసన్ కీస్ ఒక్క విజయం దూరంలో నిలిచారు. టెన్నిస్ సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీలో బెలారస్ స్టార్ సబలెంకా వరుసగా మూడో ఏడాది ఫైనల్లోకి దూసుకెళ్లగా, అమెరికా ప్లేయర్ మాడిసన్ కీస్ తొలిసారి టైటిల్ పోరుకు అర్హత పొందింది. మెల్‌బోర్న్‌లో జరిగిన మహిళల సింగిల్స్ సెమీ ఫైనల్స్‌లో టాప్ సీడ్ సబలెంకా 6-4, 6-2తో 11వ సీడ్, స్పెయిన్‌కు చెందిన పౌలా బదోసా పైనెగ్గగా, 19వ సీడ్ మాడిసన్ కీస్ 5-7, 6-1, 7-6 (10/8)తో రెండో సీడ్, ఐదు సార్లు గ్రాండ్‌స్లామ్ చాంపియన్, పోలాండ్‌కు చెందిన ఇగా స్వియాటెక్ ను బోల్తా కొట్టించింది. ఇక ఈ నెల 25న ఫైనల్లో సబలెంకా, కీస్ అమీతుమీ తేల్చుకుంటారు. కాగా 2023, 2024లలో ఆస్ట్రేలియన్ ఓపెన్ చాంపియన్‌గా నిలిచిన సబలెంకాకు సెమీఫైనల్లో తన ప్రత్యర్థి బదోసా నుంచి పెద్దగా ప్రతిఘటన ఎదురుకాలేదు. 86 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సబలెంకా 32 విన్నర్స్ కొట్టి, బదోసా సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్ చేసింది. మరోవైపు బదోసా నాలుగు ఏస్‌లు సంధించి, నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. 15 అనవసర తప్పిదాలు చేసిన ఈ స్పెయిన్ ప్లేయర్ కేవలం ఒకసారి మాత్రమే సబలెంకా సర్వీస్‌ను బ్రేక్ చేసింది. స్వియాటెక్‌తో గంటల 35 నిముషాల పాటు జరిగిన మ్యాచ్‌లో కీస్ నిర్ణాయక మూడో సెట్‌లోని 12వ గేమ్‌లో మ్యాచ్ పాయింట్ కాపాడుకుంది. 6-5తో ఆధిక్యంలో నిలిచిన స్వియాటెక్ తన సర్వీస్‌లో 40-30తో విజయం అంచుల్లో నిలిచింది. అయితే స్వియాటెక్ వరుసగా మూడు తప్పిదాలు చేసి తన సర్వీస్‌ను కోల్పోయింది. దాంతో స్కోరు 6-6తో సమమైంది. ఫలితంగా విజేతను నిర్ణయించేందుకు ట్రైబ్రేక్ అనివార్యమైంది. తొలుత 10 పాయింట్లు సాధించిన వారికి విజయం ఖరారయ్యే ఆఖరి సెట్ ట్రైబ్రేక్‌లో రెండు సార్లు స్వియాటెక్ 5-3తో, 7-5తో ఆధిక్యంలోకి వెళ్లింది. కానీ కీస్ పట్టుదల కోల్పోకుండా పోరాడి చివరకు 10-8తో ట్రైబ్రేక్‌లో నెగ్గి సెట్‌తో పాటు, మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. 2017లో యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఫైనల్ చేరి రన్నరప్‌గా నిలిచిన కీస్, రెండో గ్రాండ్‌స్లామ్ అవకాశంలోనైనా విజేతగా నిలుస్తుందో లేదో వేచి చూడాలి.



## ఇండొనేసియా మాస్టర్స్‌లో.. ముగిసిన భారత్ పోరు

### లక్ష్యసేన్, సాత్విక్, చిరాగ్ ఓటమి

**న్యూఢిల్లీ:** గత కొంతకాలంగా అంతర్జాతీయ వేదికలపై నిరాశపరుస్తున్న భారత షట్లర్లు మరోసారి తమ వైఫల్య ప్రదర్శనను కొనసాగించారు. ఇండోనేషియా మాస్టర్స్‌లో లక్ష్యసేన్‌తో పాటు సాత్విక్‌చిరాగ్ జోడీ ప్రిక్వార్టర్స్‌లోనే ఓడటంతో ఈ టోర్నీలో భారత పోరాటం ముగిసింది. పురుషుల డబుల్స్‌లో భారత ద్వయం 20-22, 21-23తో కెడ్రెన్‌డెకపొల్ చేతిలో ఓడింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో క్వార్టర్స్ చేరిన తనీషాధ్రువ్ జంట 21-18, 15-21, 19-21తో పాంగ్ రొన్ హోసు యిన్ చెంగ్ చేతిలో చిత్తైంది. సింగిల్స్‌లో లక్ష్యసేన్ 16-21, 21-12, 21-13తో జపాన్‌కు చెందిన నిషిమొటో చేతిలో పరాభవం పాలయ్యాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషాపొన్నప్ప 21-13, 22-24, 18-21తో మలేషియాకు చెందిన పీ కీ గొమె జింగ్ ద్వయానికి తలవంచింది.

## భారత్ నంబర్ వన్‌గా గుకేశ్



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) క్లాసికల్ ఫార్మాట్ లైవ్ ర్యాంకింగ్స్‌లో భారత గ్రాండ్ మాస్టర్, ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. తాజాగా లైవ్ ర్యాంకింగ్స్‌లో గుకేశ్ 2784 రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకొని భారత నంబర్ వన్‌గా అవతరించాడు. కొన్నాళ్లుగా నాలుగో ర్యాంక్‌లో నిలిచి, భారత నంబర్ వన్‌గా ఉన్న తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేశి అర్జున్ 2779.5 రేటింగ్ పాయింట్లతో ఐదో స్థానానికి పడిపోయాడు. ప్రస్తుతం నెదర్లాండ్స్‌లో జరుగుతున్న టాటా స్టీల్ మాస్టర్స్ టోర్నీలో గుకేశ్, అర్జున్, ప్రజ్ఞానంద పోటీపడుతున్నారు. ఐదో రౌండ్ తర్వాత ప్రజ్ఞానంద నాలుగు పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో కొనసాగుతుండగా, 3.5 పాయింట్లతో గుకేశ్ రెండోస్థానంలో ఉన్నాడు. 14 మంది గ్రాండ్ మాస్టర్ల మధ్య 13 రౌండ్ల పాటు జరుగుతున్న ఈ టోర్నీలో అర్జున్ ఒక పాయింట్‌తో 13వ స్థానంలో ఉన్నాడు.

**వాణిజ్యం**

## జామ్ నగర్‌లో అతిపెద్ద డేటా సెంటర్

**న్యూఢిల్లీ, జనవరి 24:** రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను భారత్‌లో నిర్మించాలని చూస్తున్నారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో దీన్ని ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీని కోసం ఎన్విడియా నుంచి అధునాతన ఎఐ చిప్‌లను కొనుగోలు చేయనుంది. ఈ డేటా సెంటర్ మూడు గిగావాట్స్ సామర్థ్యంతో ఏర్పాటు కావచ్చని అంచనాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా టెక్ దిగ్గజ సంస్థలైన మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్, ఎఐ సేవల కోసం డేటా సెంటర్ సామర్థ్యాలను విస్తరించాలని చూస్తున్నాయి. దీని కోసం భారీగా ఖర్చు చేస్తున్నాయి. తాజాగా ఓపెన్ ఎఐ, సాఫ్ట్‌బ్యాంకు, ఒరాకిల్ సంయుక్తంగా ఓ భారీ కృత్రిమి మేధ ప్రాజెక్టుకు సిద్ధమైన సంగతి విదితమే. స్టార్‌గేట్ ప్రాజెక్ట్ కోసం 500 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టే ప్రణాళికలను కూడా ప్రకటించాయి. ఈ పరిమాణాల నేపథ్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని అంబానీ చూస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీని నిర్మాణ పనులు అనుకున్నట్లే ముందుకు సాగితే, ప్రస్తుతం ఈ విభాగంలో భారత్ సామర్థ్యాలు పెరుగుతాయి. దేశంలో మొత్తం సామర్థ్యం గిగావాట్ కంటే తక్కువే ఉంది. కొత్త ప్రాజెక్ట్‌తో ఇది మూడింతలు పెరగ వచ్చు. ఇది దేశానికి ప్రధాన మైలురాయి గా మారుతుంది. భారత్‌లో కృత్రిమ మేధ కంప్యూటింగ్ మౌలిక వసతులతో పాటు ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్విడియా గతేడాది అక్టోబర్‌లో చర్చలు జరిపాయి. ఇందుకోసం భారీ స్థాయిలో పెట్టుబడులు పెడతామని స్పష్టం చేశాయి. భారత్‌లో ప్రతిఒక్కరికీ ఎఐని అందుబాటులోకి తీసుకు రావడమే తన లక్ష్యమని అంబానీ నాడు తెలిపారు. ఇప్పటికే రిలయన్స్ చమురు శుద్ధి, పెట్రోకెమికల్ కార్యకలాపాలకు వేదికగా ఉన్న జామ్‌నగర్ తాజాగా పునరుత్పాదక ఇంధనం, ఎఐ రంగంలో కీలక పాత్ర పోషించ నుంది.



## 90 గంటలు పనికి టిసిఎస్ సిఇఒ మద్దతు

**ముంబై, జనవరి 24:** సాధారణంగా చాలా విదేశాల్లో రోజుకు 9 గంటలు, వారానికి 5 రోజులు పని పద్ధతిని పాటిస్తున్నారు. ఇక మన దేశంలో రోజూ 8 గంటలు, వారానికి 6 రోజుల వర్క్ కల్చర్ ఉంది. మన దేశంలోని పలు ఐటి సంస్థలు విదేశీ కంపెనీల అధినేతలే ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం యువతలో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తుంది. భారతీయ యువత వారానికి 70 గంటలు పని చేయాలని, అప్పుడు దేశం అభివృద్ధి చెందుతుందని ఇన్ఫోసిస్ సహా వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కీలక వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. ఈ వ్యాఖ్యలు కాస్తా దేశవ్యాప్తంగా పెద్ద ప్రకంపనలే సృష్టించాయి. అయితే ఈ వివాదం ముగిసిపోక ముందే, దేశంలోని మరో దిగ్గజ సంస్థ ఎల్‌అండ్‌టి

వర్క్ విధానాన్ని పాటిస్తున్న విషయం విదితమే. అయితే ఇటీవల దేశంలోని యువత పని గంటలపై విస్తృతంగా చర్చ నడుస్తుంది. వారానికి 70 గంటలు పనిచేయాలని ఓ పెద్దాయన అంటే, వారానికి 90 గంటలు పని చేయాలని ఇంకొకరు అంటున్నారు. అయితే దేశంలోని దిగ్గజ

చైర్మన్ సుబ్రహ్మణ్యన్ వారానికి 70 కాదు 90 గంటలు పనిచేయాలని, ఆదివారాలు కూడా పనిచేయాలంటూ చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్నే రేపాయి. అంతేకాకుండా ఇంట్లో కూర్చుని భార్యను ఎంత సేపు చూస్తారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనిపై వివిధ వర్గాల నుంచి విమర్శలు రాగా, మరో వైపు కొందరు ఇండస్ట్రీ లీడర్లు సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు. తాజాగా టిసిఎస్ సిఇఒ క్రితివాసన్ కూడా ఈ అంశంపై సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలను సమర్థిస్తూ తన అభిప్రాయాన్ని తెలియ చేశాడు. పని నీతిపై సుబ్రహ్మణ్యన్ వంటి అనుభవజ్ఞుల వ్యాఖ్యల 'స్పిరిట్'ని అర్థం చేసుకోవాలని అన్నారు. సుదీర్ఘ పని గంటల సూచనలను సందర్భోచితంగా తీసుకోవద్దని, ఇక్కడ ఎన్ని గంటలు పనిచేస్తున్నామనే విషయం తక్కువ ప్రాముఖ్యతను కలిగి ఉన్న అంశంగా ఆయన పేర్కొన్నారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో సూచీలు రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. చివర్లో అమ్మకాలు కొనసాగడంతో సూచీలు ఈ వారాన్ని నష్టాలో ముగించాయి. దీంతో రెండు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. చివరికి సెన్సెక్స్ 329.92 పాయింట్లు నష్టపోయి 76,190.46పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 113.15 పాయింట్లు నష్టపోయి 23,092.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.22పైసలు లాభపడి రూ.86.22 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, జొమాటో, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హిందుస్థాన్‌యూనిలీవర్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్ వంటి షేర్లు పుంజుకున్నాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 78.60 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2780.70 డాలర్ల వద్ద కొనసాగింది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14